Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :03 | సంచిక : 274 | పేజీలు 8 | వెల : 5 | మార్చి 09 ఆదివారం 2025

ఉత్తేజిత దినపత్రిక
ఎడిటర్ : చంద్ర శేఖర్ యం
అక్షరాన్నే ఆయుధంగా మలుచుకున్న పత్రిక

16th ANNIVERSARY

వార్షికోత్సవ ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...

16వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా !.. ఉత్తేజిత దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.

జన వాక్కులే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.

పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనులు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....

మీ... ఉత్తేజిత దినపత్రిక ఎడిటర్

తారీఫ్

| | బ్లాక్ & వైట్ పేజి |
|---|---|
| బ్యాక్ కవర్ పేజి మల్టీకలర్ : 50,000/- | బ్యాక్ పేజి : 20,000/- |
| ఇన్నర్ మల్టీకలర్ పేజి : 20,000/- | ఇన్నర్ పేజి : 20,000/- |
| ఫ్రంట్ మల్టీకలర్ పేజి : 70,000/- | ఫ్రంట్ పేజి : 30,000/- |

గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉత్తేజిత తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.

ప్రకటనదారులకు విజ్ఞప్తి...



సినీ, నిజజీవితంలో వారి పాత్ర మరువలేను
మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన చిరు

## చట్టసభలో ప్రతిపక్ష హోదాకు నిబంధనలు

పార్లమెంటరీ నిబంధలనే అసెంబ్లీలు పాటిస్తాయి

ప్రపంచ భాషలతో ఉద్యోగ,ఉపాధి అవకాశాలు

మనమిత్రతో ప్రజలకు సౌకర్యాలు చేరువ చేశాం

ఇండియాటుడే కాన్‌క్లేవ్‌లో మంత్రి నారా లోకేశ్



2లో..



2లో..

## సూపర్ సిక్స్ పేరుతో మహిళలకు మోసం

దిశ యాప్‌ను కాపీ కొట్టి మహిళాశక్తి పెట్టారు

రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోయింది

మహిళా దినోత్సవం జరుపుకోవడం సిగ్గుచేటు

పార్టీ కార్యాలయంలో మహిళా దినోత్సవంలో రోజా



2లో..

## పోసానికి వరుస షాక్‌లు

20 వరకు రిమాండ్ విధించిన విజయవాడ కోర్టు

# ఆడవాళ్ల జోలికి వస్తే...అదే చివరి చూపు



ఒంగోలు: మహిళలు ఆర్థికశక్తిగా ఎదగాలన్నదే తమ లక్ష్యమని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. వారుఆదాయం ఆర్జించాలనే ఉద్దేశంతో డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేశామని సీఎం చంద్రబాబు అన్నారు. ఎన్నో సవాళ్లను ఎదుర్కొని డ్వాక్రా సంఘాలు నిలబడ్డాయని తెలిపారు. మహిళా దినోత్సవం సందర్భంగా ప్రకాశం జిల్లా మార్కాపురంలో మహిళలతో ఆయన ముఖాముఖి నిర్వహించి మాట్లాడారు. మహిళలు పారిశ్రామికంగా ఎదిగేలా ప్రోత్సహిస్తున్నామన్నారు. వారు వ్యాపారంలో రాణించేలా 24 సంస్థలతో ఒప్పందం చేసుకున్నట్లు చెప్పారు. మేజర్ పంచాయతీల్లోనూ అరకు కాఫీ సెంటర్లు ఏర్పాటు చేయాలన్నారు. ప్రపంచాన్ని మెప్పించే శక్తి మహిళలకు ఉంది. అరకు కాఫీకి పాతికేళ్ల క్రితమే బ్రాండ్ ఇమేజ్ తీసుకొచ్చాను. ప్రతి గ్రామంలో వీటి ఔట్‌లెట్స్ ఏర్పాటు కావాలి. అరకు కాఫీ మరో స్టార్ బక్స్ కావాలన్న ఆకాంక్షను వెల్లడించారు.. హైదరాబాద్‌లో మహిళా పారిశ్రామికవేత్తల కోసం గతంలో 35 ఎకరాలు కేటాయించాను. మహిళలు చేసిన ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పించే బాధ్యత నాది‘ అని చంద్రబాబు తెలిపారు. ఈ సందర్భంగా స్వయం సహాయక బృందాలు ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. బృందాల్లోని మహిళలు తయారు చేసిన ఉత్పత్తుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అరటి వ్యర్థాలతో తయారు చేసిన టోపీని చంద్రబాబు ధరించారు. పోలీసు శాఖ రూపొందించిన ’శక్తి యాప్’ను ప్రారంభించారు. చేనేత రథాన్ని ప్రారంభించడంతో పాటు మహిళా ర్యాపిడో డ్రైవర్లను అభినందించారు. గుర్రపుడెక్క, అరటి, కొబ్బరి వ్యర్థాలతో పీచు తయారీ ద్వారా ఆదాయం లభిస్తుందని సీఎం చంద్రబాబు తెలిపారు. దీనిపై దృష్టి పెట్టాలని సూచించారు.

## అఖిలపక్షానికి రెండు పార్టీల డుమ్మా

రెండు పార్టీలది ఒకటే వైఖరి అని తేలిపోయింది

కావాలనే హాజరు కాలేందంటున్న కాంగ్రెస్

రెండు పార్టీల తీరును ఎండగట్టేందుకు మరో అవకాశం

2లో..

## సీట్లు తగ్గుతాయన్నది దుష్ప్రచారం

ఇదులో ప్రాంతీయ పార్టీల కుట్ర ఉంది

నిజామాబాద్ ఎంపి ధర్మపురి అర్వింద్

2లో..



## రీజినల్ రింగ్‌రోడ్డుకు త్వరలోనే ముందడుగు



నితిన గడ్కరీతో ఇప్పటికే దీనిపై చర్చించాం

రాష్ట్రంలో 10 జాతీయ రహదారులను పూర్తి చేశాం

ఆరాంఘర నుంచి శంషాబాద్ వరకు సిగ్నల్ ఫ్రీ రోడ్డు

త్వరలోనే కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ప్రారంభిస్తారు

మీడియా సమావేశంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి

2లో..



2లో..

## మహిళా రిజర్వేషన్ చట్టాన్ని వెంటనే అమలు చేయాలి

మహిళా దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్సీ కవిత



2లో..

## గుజరాత్ కాంగ్రెస్‌పై బిజెపి ప్రభావం

సగం మంది కాంగ్రెస్ వారు బిజెపితో ములాఖత్

రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు

## గుజరాత్ కాంగ్రెస్‌పై బిజెపి ప్రభావం

**గాంధీనగర్:** గుజరాత్ లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు చేశారు. సగం మంది కాంగ్రెస్ నేతలు బీజేపీతో చేతులు కలిపారంటూ సొంత పార్టీ నేతలపై విరుచుకుపడ్డారు రాహుల్ గాంధీ. కాంగ్రెస్ నేతలు బీజేపీకి బీ టీంగా పని చేస్తున్నారని ÷ర్ అయ్యారు రాహుల్ గాంధీ. బీజేపీకి బీ టీంగా పనిచేస్తున్న వాళ్ళను బయటకు పంపుతామని.. కాంగ్రెస్ లో నేతలకు కొదవలేదని అన్నారు రాహుల్. కాంగ్రెస్ నేతలు పెద్దపులి లాంటివారని.. కానీ ఎవరో వాళ్ళను గొలుసులతోబంధించారని అన్నారు. తెలంగాణాలో కాంగ్రెస్ కు 22శాతం ఓట్లు పెరిగాయని.. గుజరాత్ లో విపక్షానికి 40శాతం ఓటు బ్యాంక్ ఉందని అన్నారు. గుజరాత్ లో 30ఏళ్లుగా అధికారానికి దూరం అవ్వటానికి కార్యకర్తల దగ్గర నుంచి నాయకుల వరకు అందరి వైఫల్యమే కారణమని అన్నారు రాహుల్ గాంధీ. గుజరాత్ లో కాంగ్రెస్ అంచనాలు అందుకోలేకపోతోందని.. కాంగ్రెస్ పార్టీ సభ్యుడిగా భయంతో కానీ, సిగ్గుతో కానీ ఈ మాటలు అనడంలేదని రాహుల్ గాంధీ అన్నారు .

## పోసానికి వరుస షాక్‌లు

విజయవాడ: సినీ నటుడు పోసాని కృష్ణ మురళికి మరో షాక్ తగిలినట్టు అయ్యింది.. పోసానికి ఈ నెల 20వ తేదీ వరకు విజయవాడలోని సీఎంఎం కోర్టు రిమాండ్ విధించింది.శనివారం సీఎంఎం కోర్టులో పోసానిని పోలీసులు హాజరు పరిచారు.. అయితే, తనపై అక్రమంగా కేసులు పెట్టారని న్యాయాధికారికి చెప్పారు పోసాని.. ఒకే విధమైన కేసులతో అన్ని ప్రాంతాలు తిప్పుతున్నారన్న ఆవేదన వ్యక్తం చేశారు.. నేను అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్నాను అని న్యామూర్తి ఎదుట గోడు వెల్లబోసుకున్నారు.. నాకు గుండె జబ్బు, పక్షవాతం వంటి రుగ్మతలు ఉన్నాయన్నారు.. తన ఆరోగ్య పరిస్థితిపై న్యాయమూర్తికి వివరించిన పోసాని.. కోర్టు హాల్లో గతంలో తనకు జరిగిన ఆపరేషన్ గురించి కూడా న్యాయమూర్తికి చూపించారు.. పోసాని చెప్తున్న ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా విన్నారు న్యాయమూర్తి..

అయితే, పీటీ వారెంట్‌పై కర్నూలు జిల్లా జైలు నుంచి వియవాడలోని భవానీపురం పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చిన పోలీసులు.. వైద్య పరీక్షల తర్వాత విజయవాడ సీఎంఎం కోర్టులో హాజరుపర్చారు.. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మంత్రి నారా లోకేష్.. వారి కుటుంబ సభ్యులు దూషించడం, సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెట్టారంటూ జనసేన పార్టీకి చెందిన శంకర్ ఫర్యాదు చేయడంతో భవానీపురం పోలీసులు కేసు నమోదు చేశారు.. ఈ కేసులో భాగంగానే పీటీ వారెంట్‌పై కర్నూలు జిల్లా నుంచి విజయవాడకు తీసుకొచ్చారు.. అయితే, పోసాని కృష్ణ మురళికి ఈ నెల 20వ తేదీ వరకు సీఎంఎం కోర్టు రిమాండ్ విధించింది.

## సూపర్ సిక్స్ పేరుతో మహిళలకు మోసం

అమరావతి:సూపర్ సిక్స్ పేరుతో మహిళలను నట్టేట ముంచారని మాజీ మంత్రి ఆర్కే రోజా విమర్శించారు.. మీకు మహిళా దినోత్సవాన్ని జరుపుకునే హక్కు లేదంటూ కూటమి ప్రభుత్వంపై మండిపడ్డారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఇందుకు బధ్యత వహించాలని వారిపై మండిపడ్డారు .. ఏపీలో చంద్రన్న దగ, చంద్రన్న పగ, చంద్రన్న పంగనామం, చంద్రన్న వెన్నుపోటు మాత్రమే అమలవుతున్నాయన్న ఆమె.. చంద్రబాబు మోసాలపై ఏపీ మహిళలు ఆగ్రహంగా ఉన్నారని తెలిపారు. వైకాపా కార్యాలయంలో జరిగిన మహిళాదినోత్సవ వేడుకల్లో ఆమె మాట్లాడారు. . సూపర్ సిక్స్ హామీలను గాలికి వదిలేశారని విమర్శించారు. దిశ యాప్‌ను కాపీకొట్టి మహిళాశక్తి అని తీసుకుని వచ్చారని అన్నారు. రోజుకు 70 మంది మహిళలు, వృద్ధుల మీద అఘాయిత్యాలు జరుగుతున్నాయి.. జగన్ హయాంలో దిశా పీఎస్‌లు, యాప్ తెచ్చి రక్షణ కల్పించారు.. చంద్రబాబు మళ్లీ యాభై వేలకు పైగా బెల్టుషాపులు పెట్టారు.. తల్లికి వందనం పేరుతో మహిళలకు పంగనామం పెట్టారు.. ఇదేనా మహిళలకు మీరిచ్చే గౌరవం అంటూ దుయ్యబట్టారు. నిరుద్యోగ మహిళలు, యువతులను చంద్రబాబు మోసం చేశారని విమర్శించారు రోజా.. మహిళలు తిరగబడతారని చంద్రబాబుకు అర్థం అయింది.. అందుకే శక్తియాప్ పేరుతో యాప్ ని తెస్తున్నారు.. జగన్ తెచ్చిన దిశా యాప్‌ని చంద్రబాబు కాపీ కొట్టారని ఆరోపించారు.. మహిళా భద్రత గురించి కేబినెట్‌లో ఏనాడూ చర్చించలేదు.. కానీ, గంజాయి, మద్యం వ్యాపారుల ప్రయోజనాల గురించి చర్చించారని మండిపడ్డారు. చంద్రబాబు, అనిత సొంత నియోజకవర్గాల్లో గంజాయి విపరీతంగా అమ్మతున్నారు.. 30 వేల మంది మహిళలు అక్రమ రవాణా అయ్యారని చెప్పిన పవన్ కల్యాణ్.. ఇప్పుడు ఏం చేస్తున్నారు? మహిళలను అడ్డం పెట్టుకుని రాజకీయాలు చేయటం పవన్ కే చెల్లిందని విమర్శించారు. సుగాలి ప్రీతి కుటుంబానికి ఎందుకు న్యాయం చేయలేక పోతున్నారు.. కేంద్రంలో కూడా మీ కూటమి ప్రభుత్వమే ఉన్నప్పుడు ఎందుకు సీబీఐ విచారణ చేయించలేకపోయారు..? కనీసం, సుగాలి ప్రీతి తల్లికి ఎందుకు అపాయింట్మెంట్ ఇవ్వటం లేదు.. జనసేన నేతల చేతిలో మోసపోయిన మహిళలకి ఏం న్యాయం చేశారు అని నిలదీసిన ఆమె.. అసలు, మహిళా దినోత్సవం జరుపుకునే హక్కు పవన్ కల్యాణ్‌కి లేదన్నారు. మహిళల కన్నీటి శాపనార్ధాలకు కూటమి ప్రభుత్వం పతనం అవుతుంది.. ఉచిత బస్సు పేరుతో అన్యాయం చేశారు.. తగిన సమయంలో మహిళలే చంద్రబాబుకు బుద్ధి చెప్తారని మాజీ మంత్రి ఆర్కే రోజా హెచ్చరించారు.

## సినీ, నిజజీవితంలో వారి పాత్ర మరువలేను

హైదరాబాద్: మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని చిరంజీవి తన సినీ జీవితంలో భాస్గవాములుగా ఉన్న హీరోయిన్‌లకు, నిజజీవితంలో అసలు హీరోయిన్‌కు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మెగా ఉమెన్స్ పేరుతో స్పెషల్ ఇంటర్వ్యూ విడుదలైంది. అమ్మ అంజనాదేవి, సోదరీమణులు, సోదరుడు నాగబాబుతో చిరంజీవి ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. తన జీవితానికి సంబంధించి ఎన్నో విశేషాలు పంచుకున్నారు.చిన్నతనం నుంచి మా తల్లిదండ్రులు మాకు స్వేచ్ఛను ఇచ్చారు. సినిమాల్లోకి వెళ్తానంటే కాస్త భయపడినప్పటికీ కాదని మాత్రం చెప్పలేదు. వాళ్లు ఇచ్చిన స్వేచ్ఛ వల్లే మరింత బాధ్యతాయుతంగా ముందుకుసాగాను. షూటింగ్స్‌లో అలసిపోయి వచ్చినప్పుడు నాన్న నాకెంతో సపోర్ట్‌గా ఉండేవారు. అమ్మలా నన్ను చేరదీసేవారు. 'గూండా' షూటింగ్ సమయంలో ట్రైన్ సీక్వెన్స్ చేస్తున్నప్పుడు నాన్న అక్కడే ఉన్నారు. షూట్ పూర్తికాగానే నాపై కోప్పడ్డారు. 'ఎందుకు

ఇలాంటివి అన్నీ చేస్తుంటావ్' అని కేకలు వేశారు. మరేం ఫర్వాలేదని నేను నచ్చజెప్పినప్పటికీ.. 'రేపు నీకొక కొడుకు పుట్టి.. వాడు ఇలాంటివి చేస్తుంటే నా భయం ఏమిటో నీకు తెలుస్తుంది' అనేవారు. 'మగధీర' షూట్‌లో గుర్రంపై నుంచి చరణ్ పడిపోయాడు అని విన్నప్పుడు..

ఆ రోజుల్లో నాన్న నా విషయంలో ఏవిధంగా ఫీలయ్యారో మొదటిసారి నాకు చరణ్ విషయంలో అలాంటి కంగారు వచ్చింది. ఆ సినిమా చిత్రీకరణ

సమయంలో పీటర్ హెయిన్స్ ఒక స్టంట్ చేస్తూ కిందపడిపోతే ఏడెనిమిది నెలల పాటు ఆస్పత్రిలోనే ఉన్నాడు. చరణ్‌కు ఏమవుతుందోనని నేనెంతో భయపడ్డాను. తన సినీ జీవితంలో ఎందరో హీరోయిన్ల కారణంగా తన పాత్రలకు ప్రతిభ వచ్చిందన్నారు. వారికి తాను కృతజ్ఞుడనని, వారికి ప్రత్యేకంగా విమెన్స్ డే శుభాకాంక్షలు తెలిపారు.

# రీజినల్ రింగ్‌రోడ్డుకు త్వరలోనే ముందడుగు



హైదరాబాద్: రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్) గురించి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో చర్చించామని.. ఫైనాన్స్‌కు సంబంధించిన ట్రైపార్టీ అగ్రిమెంట్ జరగాల్సి ఉందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. ప్రాజెక్టును త్వరగా పూర్తి చేయాలని గడ్కరీకి విజ్ఞప్తి చేశామన్నారు. ఈ మేరకు భాజపా రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో కిషన్‌రెడ్డి మాట్లాడారు. 'కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్రంలో 10 జాతీయ రహదారులను పూర్తి చేశామన్నారు. పార్లమెంట్ సమావేశాల అనంతరం ఈ 10 జాతీయ రహదారులను ప్రారంభిస్తాం. ప్రారంభోత్సవానికి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ వస్తారని తెలిపారు. రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్) ఉత్తర భాగంపై గడ్కరీతో చర్చించాం. ఉత్తర భాగం భూ సేకరణకు సంబంధించి 50 శాతం వ్యయాన్ని కేంద్రం భరిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం ఫ్లైఓవర్ల కింద భూసేకరణ పూర్తి చేయాలి. అలా చేస్తేనే వాటి కింద రోడ్డు వేయడానికి ఆస్కారం ఉంటుంది. ఆరు ప్రాంతాల్లో భూసేకరణ పూర్తికాకపోవడంతో అంబర్‌పేట ఫ్లైవర్ కింది భాగం పూర్తి కాలేదన్నారు. హైదారాబాద్-పుణే మార్గంలో బీహెచ్ఈఎల్ వద్ద జాతీయ రహదారి 65 లో ఫ్లైఓవర్ పూర్తి అయ్యింది. ఇక్కడినుంచి సిగ్నల్ ఫ్రీగా వెళ్లొచ్చు. పారిశ్రామిక అవసరాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. జాతీయ రహదారి 61 (17 కి.మీ), ఎన్‌హెచ్ 65 (22 కి.మీ.) పూర్తి అయ్యింది. జనగాం - దుద్దెడ మార్గంలో భూసేకరణ పూర్తి చేయాల్సి ఉంది. రాష్ట్ర ప్రభుత్వం త్వరగా భూసేకరణ చేసి ఇస్తే.. అంతే త్వరగా రోడ్డు పూర్తి చేస్తాం. ఖమ్మం - విజయవాడ మధ్య వెంకటాయపల్లి నుంచి బ్రాహ్మణపల్లి వరకు గ్రీన్ ఫీల్డ్ రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయని కేంద్రమంత్రి అన్నారు. ఆర్ఆర్ఆర్ అంచనా వ్యయం రూ.18,772 కోట్లు అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు.. రూ.300 కోట్లతో ఆరాంఘర్ నుంచి శంషాబాద్ వరకు ఆరు లేన్ల నేషనల్ హైవే పూర్తి చేసామని వెల్లడించారు.. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ వెళ్లేవారికి సిగ్నల్ ఫ్రీ రోడ్ అవుతుందన్నారు.. పార్లమెంట్ సమావేశాల తర్వాత నితిన్ గడ్కరీ పనులు ప్రారంభిస్తారని తెలిపారు. కాంగ్రెస్ గురుంచి తాను మాట్లాడ దాల్చుకోలేదన్నారు. రాష్ట్ర ప్రయోజనాల విషయంలో వాళ్ళ కన్నా మాకు ఎక్కువ బాధ్యత ఉందని స్పష్టం చేశారు. అభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నామని.. వాళ్ళు చెప్పినవి మమ్మల్ని చేయమంటే ఎలా? అని ప్రశ్నించారు. తాము చెప్పినవి చేస్తామని.. 7.50 లక్షల కోట్ల రూపాయల అప్పు ఉన్నది అని అప్పుడు మాట్లాడి ఇప్పుడు మూడున్నర లక్ష కొట్లే ఉన్నాయని అనుకున్నా అని రేవంత్ రెడ్డి అబద్దాలు చెబుతున్నారని విమర్శించారు. 'నిన్న డిల్లీలో రేవంత్ రెడ్డి మాటలను చూస్తే.. ఇచ్చిన హామీల విషయంలో చేతులు ఎత్తేశారు? వాళ్ళు రాజకీయాలు మాట్లాడుతున్నారు? వాళ్ళకి ప్రజలు జవాబు చెబుతారు? తెలంగాణలో, దక్షిణాది లో ఒక్క పార్లమెంట్ సీట్ తగ్గదు.. జనాభా తగ్గిన సీట్లు తగ్గవు? స్టాలిన్, రేవంత్ లవి బోగస్ మాటలు.. తమిళం గురుంచి స్టాలిన్ చేసింది ఏమీ లేదు. ఎవరినైనా హింది నేర్చుకోవాలని ఒత్తిడి చేశామా? మాతృ భాషలోనే అప్పర్ ప్రైమరీ వరకు బోధన ఉండాలని మేము కోరుకుంటున్నామని బీజేపీ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ ప్రయోజనాల గురించి కాంగ్రెస్ పార్టీ మాకు చెప్పాల్సిన అవసరం లేదు. కాంగ్రెస్ పార్టీ రాజకీయ స్వలాభం కోసం అనవసర ఆరోపణలు చేస్తోంది. తెలంగాణలో ఓట్లు, జనాభా తగ్గినా.. ఒక్క పార్లమెంట్ సీటు తగ్గదు. తమిళనాడు సీఎం స్టాలిన్, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసంబద్ధంగా మాట్లాడుతున్నారు. హిందీ భాషను ఎవరిపై బలవంతంగా రుద్దడం లేదు. తప్పుడు ప్రచారాలతో దేశానికి, ప్రజలకు ద్రోహం చేస్తున్నారు. రేవంత్ రెడ్డి అధికారంలోకి రాక ముందు లిఖితపూర్వకంగా అనేక హామీలు ఇచ్చారు. ఇచ్చిన హామీలకు అతీగతీ లేదు. అధికారంలోకి వచ్చాక కొత్త ప్రాజెక్టులు ముందు వేసుకున్నారు. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటం చేస్తున్నారు. కోచ్ ఫ్యాక్టరీ బడ్జెట్ అనుకున్న దానికంటే ఎక్కువ అయ్యింది. కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణం వేగంగా జరుగుతోంది. వచ్చే సంవత్సరం నుంచి ఉత్పత్తి ప్రారంభమవుతుంది. కాంగ్రెస్ మంత్రులు వరంగల్ వెళ్లి చూసి రావాలని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

## అఖిలపక్షానికి రెండు పార్టీల డుమ్మా

హైదరాబాద్,: కేంద్రం నుంచి రావాల్సిన నిధులు రాబట్టేందుకు, పార్లమెంటులో వివిధ అంశాలపై ఉమ్మడిగా పోరాడేందుకు ఉద్దేశించిన రాష్ట్ర ప్రభుత్వం ప్రజాభవన్‌లో ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశానికి బీజేపీ, బీఆర్ఎస్ ఎంపీలు దూరంగా ఉండడం రాజకీయ దుమారం రేపుతోంది. ఈ రెండుపార్టీలను ఇరుకున పెట్టేలా సిఎం రేవంత్ రెడ్డి చేసిన ప్రయత్నం ఫలించింది. అలాగే ఈ రెండు పార్టీలు ఒక్కటే అని ప్రచారం చేసుకునే అవకాశం వచ్చింది. ఈ రెండు పార్టీల మధ్య లోపాయకారి అవగాహన ఉందని మొన్నటి ఎమ్మెల్సీ ఎన్నికల్లో బయటపడిందని ఇప్పటికే కాంగ్రెస్ ఆరోపిస్తోంది. ఇప్పుడు అఖిలపక్షానికి ఎఐఎం హాజరుకాగా, బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు దూరంగా ఉన్నాయి. ముఖ్యంగా మెట్రో విస్తరణ, మూసీ ప్రక్షాళన, ఆర్ఆర్ఆర్‌కు నిధులు, ఫ్యూచర్ సిటీకి కేంద్రం నుంచి నిధులు రాబట్టేందుకు పార్లమెంటులో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించేందుకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అధ్యక్షతన శనివారం ప్రజాభవన్‌లో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి రావాలని కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌కి భట్టి విక్రమార్క స్వయంగా ఫోన్ చేసి ఆహ్వానించారు. బీఆర్ఎస్ రాజ్యసభ్య సభ్యులకు కూడా ఆహ్వానం పంపారు. వీరితోపాటు ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్‌ను సైతం ఆహ్వానించారు. ఉదయం ఈ మేరకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఒక నోట్ విడుదల చేశారు. తాము సమావేశానికి రాలేమని, మహిళా దినోత్సవం కార్యక్రమాల్లో బిజీగా ఉన్నామని పేర్కొన్నారు. ముందుగా చెబితే ప్లాన్ చేసుకునేవారమని అన్నారు. బీజేపీ తెలంగాణ అభివృద్ధికి కట్టుబడి ఉందని పేర్కొన్నారు. పదేండ్లలో పది లక్షల కోట్ల రూపాయలను తెలంగాణ అభివృద్ధి కోసం ఖర్చు చేసిందని తెలిపారు. తెలంగాణ అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తామని ప్రకటించారు. మరో వైపు బీఆర్ఎస్ రాజ్యసభ సభ్యులు కూడా ఈ సమావేశానికి దూరంగా ఉన్నారు. ప్రస్తుతం కేఆర్ సురేశ్ రెడ్డి, వద్దిరాజు రవిచంద్ర, పార్థసారథి రెడ్డి, దామోదర్ రావు బీఆర్ఎస్ తరఫున రాజ్యసభ సభ్యులుగా కొనసాగుతున్నారు. వీళ్లు నలుగురు కూడా సమావేశానికి హాజరు కాలేదు. పార్టీ అధినేత కేసీఆర్ నిర్ణయం మేరకే సమావేశానికి దూరంగా ఉన్నట్టు చెబుతున్నారు. ఈ సమావేశానికి కాంగ్రెస్ నుంచి గెలుపొందిన లోక్ సభ సభ్యులు, రాజ్యసభ ఎంపీలు సమావేశానికి హాజరయ్యారు. వీరితో పాటు ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ వచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రానికి రావాల్సిన నిధులు, చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని, కేంద్ర మంత్రులను పలుమార్లు కలిసి విజ్ఞాపన పత్రాలు సమర్పించారు. ముఖ్యంగా మూసీ నది ప్రక్షాళన, మెట్రో విస్తరణ, రీజినల్ రింగ్ రోడ్డు, ఫ్యూచర్ సిటీతో పాలు ఐటీఐఆర్, ఐఐఎం, బయ్యారం ఉక్కు పరిశ్రమ తదితర అంశాలను ప్రస్తావించారు. వినతి పత్రాలు తీసుకుంటున్న కేంద్ర ప్రభుత్వం నిధుల మంజూరు విషయాన్ని అటకెక్కించింది. దీంతో కేంద్ర మంత్రులు ఇద్దరున్నా నిధులు తేవడం లేదంటూ సీఎం రేవంత్ రెడ్డి విమర్శలు చేశారు. మెట్రో విస్తరణకు, మూసీ ప్రక్షాళను కిషన్ రెడ్డే అడ్డుపడుతున్నారంటూ ఫైర్ అయ్యారు. మూసీ ప్రక్షాళన చేస్తే మొదటి తట్ట తానే మోస్తానని, తాను అడ్డుపడటం లేదని కిషన్ రెడ్డి క్లారిటీ ఇచ్చారు. ఆర్ఆర్ఆర్ అలైన్ మెంట్ మార్చుకుంటే బాగుండేదనే అభిప్రాయం వ్యక్తం కూడా చేశారు. మెట్రోకు తాను

అడ్డుకాదని క్లారిటీ ఇచ్చారు. సమావేశానికి హాజరైతే ఇటు బీజేపీ, అటు బీఆర్ఎస్ తమ పార్టీ స్టాండ్‌ను కచ్చితంగా చెప్పాల్సి ఉంటుంది. అందుకే ఈ రెండు పార్టీల నేతలు హాజరు కాలేదని కాంగ్రెస్ ఆరోపిస్తోంది. అయితే ది కాంగ్రెస్ విమర్శలకు పదను పెట్టేలా ఉంటుందని కూడా అంటున్నారు.

## మహిళా రిజర్వేషన్ చట్టాన్ని వెంటనే అమలు చేయాలి

హైదరాబాద్:మహిళా రిజర్వేషన్ చట్టాన్ని అమలు చేయకపోవడంతో మహిళలు రాజకీయంగా నష్టపోతున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అన్నారు. మహిళా రిజర్వేషన్ చట్టాన్ని జనగణనతో ముడిపెట్టి కేంద్రం ఇప్పటికీ అమలు చేయడం లేదని విమర్శించారు. మహిళా రిజర్వేషన్లు అమలుకానందు వల్ల మహారాష్ట్ర, ఢిల్లీ, హర్యాన వంటి ఎన్నికలు జరిగిన రాష్ట్రాల్లో మహిళలు తీవ్రంగా నష్టపోయారని చెప్పారు. జనగణనకు బడ్జెట్‌లో నిధులు ఎందుకు కేటాయించలేదని ప్రశ్నించారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్సీ కవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. జనగణన త్వరగా పూర్తిచేస్తే.. రాబోయే బీహార్, తమిళనాడు వంటి రాష్ట్రాల్లో మరింత మంది మహిళలు ఎమ్మెల్యేలుగా అవుతారన్నారు. ప్రతీ మహిళకు రూ.2500 ఇస్తామన్న హామీని అమలు చేసే వరకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వెంటాడుతామని చెప్పారు. మహిళా సంఘాల ద్వారా కిరాయికి తీసుకుంటున్న బస్సులకు ఆర్టీసీ సకాలంలో కిరాయి చెల్లిస్తుందో లేదో స్పష్టత ఇవ్వాలన్నారు. అంగన్‌వాడీ, ఆశా వర్కర్లకు రాష్ట్ర ప్రభుత్వం జీతాలు పెంచకపోవడం సరికాదని విమర్శించారు. మహిళలను ఎలా కోటీశ్వరులను చేస్తారో నిర్దిష్టమైన ప్రణాళికను ప్రభుత్వం బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ మహిళా కేంద్రీకృత పాలన చేశారని వెల్లడించారు. మహిళల కోసం అనేక పథకాలు, కార్యక్రమాలు చేపట్టారని చెప్పారు. కేసీఆర్ పెట్టిన పథకాలను తీసేసే కర్కోటక ప్రభుత్వం

రాష్ట్రంలో ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేరళ ప్రభుత్వ పాఠ్య పుస్తకాల్లో మహిళా, పురుషుల సమానత్వపు బొమ్మలు ప్రచురిస్తున్నారని వెల్లడించారు. అలాంటి చర్యలు తెలంగాణలో కూడా రావాల్సి ఉందన్నారు. 'సమాజం ఎదుగుదలలో మహిళల పాత్ర గణనీయం. ప్రపంచ వ్యాప్తంగా మహిళలకు సమాన హక్కులు, గౌరవం, నిర్ణయాధికారం రావాల్సి ఉంది. అప్పుడే మహిళా సాధికారత సాధ్యమవుతుంది. చిట్యాల ఐలమ్మ, రాణి రుద్రమాదేవి వంటి వీర మహిళలు తెలంగాణ గడ్డపై పుట్టడం మనకు గర్వకారణం. మహిళలకు కులమతాలు లేవు.. మహిళలది ఒకే కులం. మహిళలలు ఐక్యంగా ఉండి హక్కులను సాధించుకోవాలి. ఇళ్లలో మహిళలు ద్వితియ శ్రేణి పౌరులుగా ఉంటున్నారన్న వాదన వీగిపోవాలి. అమెరికాలో 40 శాతం మహిళలు ఉద్యోగాలు చేస్తుంటే, భారత్‌లో మాత్రం అది 17 శాతంగానే ఉంది. దేశంలో 50 శాతం మహిళలు ఉద్యగాలు చేస్తే దేశ జీడీపీకి మనం 5 లక్షల కోట్ల ఆదాయం ఇవ్వగలుగుతాం. కానీ మహిళలు ఉద్యోగాలు చేయదగడానికి గల సౌకర్యాలు ఉన్నాయా అన్నది ఆలోచించాలి. భూగర్భ గనులల్లో పనిచేయడం నుంచి అంతరిక్షంలోకి వెళ్లే వరకు మహిళలు ఎదిగారు. అయినా అనేక అవాంతరాలు ఉన్నాయి. వాటిని అధిగమించాల్సిన అవసరం ఉంది' అని చెప్పారు.

## మహిళా రక్షణలో కేంద్ర,రాష్ట్రాలు విఫలం

విజయవాడ: మహిళలకు రక్షణ కల్పించడంలో కేంద్ర, రాష్టా ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి విమర్శలు చేశారు. మహిళలు అందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. శనివారంవిజయవాడలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియాతో షర్మిల మాట్లాడారు. స్త్రీ లేకపోతే జననం లేదు... గమనం లేదు. అసలు సృష్టే లేదని ఉద్ఘాటించారు. తల్లిగా, సోదరిగా, భార్యగా, కూతురుగా జీవితంలోని ప్రతి దశలోనూ మగవాడిని నడిపించేది మహిళ అని కొనియాడారు. స్త్రీ ఎక్కడ గౌరవం పొందుతుందో ఆ ఇల్లు, రాష్ట్రం, దేశం సుభిక్షంగా ఉంటుందని చెప్పారు. ఇవాళ దేశంలో, రాష్ట్రంలో మహిళలకు భద్రత లేదని విమర్శించారు. మహిళలు అంటే బీజేపీకి కనీస గౌరవం లేదని వైఎస్ షర్మిలా రెడ్డి మండిపడ్డారు. టు బ్యాంక్ కోసం మహిళలను సెకండ్ క్లాస్ సిటిజన్ కింద బీజేపీ లెక్కగట్టిందని వైఎస్ షర్మిలా రెడ్డి విమర్శించారు. వికసిత భారత్‌లో గంటకు 50 మంది మహిళలపై భౌతిక దాడులు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రోజుకు 80 మంది మహిళలపై లైంగిక వేధింపులు జరగడం అత్యంత శోచనీయమని వాపోయారు. పేరుకే నారీశక్తి వందన్ ... కానీ ఆచరణలో మాత్రం అమలు చేయడం లేదని చెప్పారు. మహిళలను వేధించిన చరిత్ర బీజేపీ, దాని అనుబంధ సంఘాలదని ధ్వజమెత్తారు. మహిళల భద్రతపై ఎన్ని ఫాస్టాక్ చట్టాలు. ఉన్నా... ఆచరణలో మహిళలకు న్యాయం శూన్యమని చెప్పారు. ఇటు రాష్ట్రంలో సైతం మహిళలకు గౌరవం లేదని వైఎస్ షర్మిలా రెడ్డి మండిపడ్డారు. డిచిన పదేళ్లలో 2 లక్షల మంది మహిళలపై వేధింపుల కేసులు నమోదయ్యాయని వైఎస్ షర్మిలా రెడ్డి గుర్తుచేశారు. గత ఐదేళ్లలో 25 శాతం అఘాయిత్యాలు పెరిగాయన్నారు. 54 వేల మంది మహిళల మిస్సింగ్ కేసులు నమోదు కావడం అత్యంత దారుణమన్నారు. మహిళలపై దాడుల్లో ఆంధ్రప్రదేశ్ నెంబర్ వన్‌గా ఉండటం సిగ్గుచేటుని అన్నారు. హింసకు కారణం అవుతున్న మద్యం, మత్తు పదార్థాలు అరికట్టడంలో రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని ÷ర్ అయ్యారు. మరోవైపు మహిళా సాధికారత అంటూ చేస్తున్నది కూడా మోసమేనని విమర్శించారు.

## చట్టసభలో ప్రతిపక్ష హోదాకు నిబంధనలు

న్యూఢిల్లీ: శాసనసభలో ప్రతిపక్ష హోదా ఉండాలంటే మొత్తం సభ సంఖ్యాబలంలో పదిశాతం ఉండాలని ఐటిశ్శాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. చట్టాన్ని గౌరవించే వ్యక్తిని తానని చెప్పారు. పార్లమెంట్, శాసనసభలో ఉండే నిబంధనలను తాము ఎలా ఉల్లంఘిస్తామని ప్రశ్నించారు. జగన్‌కు ప్రతిపక్ష హోదాపై మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీలో ఇండియాటుడే నిర్వహించిన కన్‌క్లేవ్‌లో లోకేశ్ మాట్లాడారు. ప్రపంచ భాషలు నేర్చుకోవడం ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని వివరించారు. జర్మనీ, జపాన్ భాషలను నర్సింగ్ వృత్తిలో ఉండే వారికి నేర్పిస్తున్నామని. దాని ద్వారా వారికి ఆదేశాల్లో అవకాశాలు లభిస్తాయని చెప్పారు. పిల్లలకు ఏది ఇష్టమో అది నేర్చుకునే అవకాశాలు ఇవ్వాలని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మనమిత్ర పథకం ద్వారా వాట్సాప్ సేవలను ఏపీలో అందుబాటులోకి తీసుకువచ్చామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ మంత్రి నారా లోకేష్ తెలిపారు. కుల ధ్రువపత్రాలు, హాల్ టికెట్లు, ఇతర పత్రాలు,ల్యాండ్ రికార్డులన ఈజీగా వాట్సాప్ సేవలో పొందవచ్చని అన్నారు.విశాఖపట్నంలో డేటా సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ఎల్లప్పుడు దేశ ప్రగతిలో దోహదపడుతుందని అన్నారు. ర్ణాటకకు బెంగళూరు, తెలంగాణకు హైదరాబాద్ ఉంటుందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు అడ్వాంటేజ్‌గా పని చేస్తున్నారని తెలిపారు. టాటా పవర్‌తో 7 గిగా వాట్స్ ఒప్పందం జరిగిందని తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్‌కు అందరూ సిద్ధంగా ఉండాలన్నారు. రాష్ట్రంలో తెలుగును ప్రమోట్ చేస్తున్నామని.. స్థానిక భాష తెలుగు అని ఉద్ఘాటించారు. భాషను బలవంతంగా రుద్దుతారని తాను నమ్మనని చప్పారు. వివిధ భాషలు నేర్చుకోవడం అవసరమన్నారు. ఏపీలో రెడ్ బుక్ మైయింటైయిన్ చేస్తున్నామని అన్నారు. వైసీపీ పాలనలో ఇసుక అక్రమ మైనింగ్ జరిగింది, సుప్రీంకోర్టులో కేసు కూడా నడుస్తుందని తెలిపారు. ఎన్డీఏకు తాము భేషరతుగా మద్దతు ఇస్తున్నామని ఉద్ఘాటించారు.హెచ్ ఆర్డీ శాఖ కావాలని తాను ఎంచుకున్నానని, దానిలో బలమైన టీచర్స్ యూనియన్లు ఉన్నాయని గుర్తుచేశారు. తన భార్య తన క్రెడిట్ కార్డు బిల్లు పే చేస్తుందని చెప్పారు. మహిళా దినోత్సవం ఒక్క రోజు మాత్రమే కాదు ...ప్రతిరోజూ జరుపుకోవాలని అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడును అరెస్ట్ చేయడంతో హైదరాబాద్‌లో 45000 మంది ఐటీ ఉద్యోగులు చంద్రబాబుకు మద్దతు తెలిపారని గుర్తుచేశారు. ఛాంపియన్ ట్రోఫీ ÷నైల్ ఇండియా గెలుస్తుందని మంత్రి నారా లోకేష్ ఆశాభవం వ్యక్తం చేశారు.

## సీట్లు తగ్గుతాయన్నది దుష్ప్రచారం

**నిజామాబాద్:** డీలిమిటేషన్ వల్ల దక్షిణాదిలో సీట్లు తగ్గుతాయన్నది ఉత్త ప్రచారమని నిజామాబాద్ బిజెపి ధర్మపురి అరవింద్ కొట్టి పారేశారు. ఇది కావాలని చేస్తున్న దుష్ప్రచారం అన్నారు.కేవలం ప్రాంతీయ పార్టీల తప్పుడు ప్రచారమని బీజేపీ నేత, నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ అన్నారు. శనివారం నిజామాబాద్‌లో ఎంపీ ధర్మపురి అరవింద్ మీడియా ప్రతినిధులతో చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్యకర్తల సమిష్టి కృషితో ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించిందని.. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ గెలుపు మాదేనని ధీమా వ్యక్తం చేశారు. ఆల్ పార్టీల ఎంపీల సమావేశంలోనూ కాంగ్రెస్ రాజకీయం చేసిందని.. తమకు ప్రోటోకాల్ మేరకు ఆహ్వానం అందలేదని తెలిపారు. మార్చి 8న మహిళా దినోత్సవమని తెలిసి కూడా అదే రోజు సమావేశం ఎలా ఏర్పాటు చేస్తారని ప్రశ్నించారు. ముందస్తు షెడ్యూల్ వల్లే ఆల్ పార్టీ ఎంపీల మీటింగ్‌కు వెళ్లలేదని స్పష్టత ఇచ్చారు. కాంగ్రెస్‌కు దళితులపై ప్రేమ ఉంటే సీఎం కుర్చీ ఇచ్చేయాలని డిమాండ్ చేశారు. తప్పుడు లెక్కలతో బీసీ రిజర్వేషన్ చట్టం ఎలా చేస్తారని ప్రశ్నించారు. నిజామాబాద్‌లో నవోదయ విద్యాలయం ఏర్పాటుకు మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి అడ్డుపుల్ల వేస్తున్నారని.. నవోదయ నిజామాబాద్ రూరల్‌లో వద్దని.. బోధన్‌లోని నిజాం సుగర్స్ భూమిలో ఏర్పాటు చేయాలనడం సిగ్గు చేటని విమర్శించారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు చేతగాని దద్దమ్మలు అని.. వాళ్ల పని కూడా నేనే చేయాల్సి వస్తోందని ఘాటు విమర్శలు చేశారు. రేవంత్ సర్కార్ బీజేపీ ఎమ్మెల్యేలకు నిధులు ఇవ్వడం లేదని మండిపడ్డారు.

## మహిళలంటే సమాజంలో చిన్నచూపు

### సెకండ్‌గ్రేడ్ వర్కర్స్‌లా ట్రీట్‌మెంట్

### రన్‌ఫర్ యాక్షన్ ప్రారంభించిన మంత్రి సీతక్క

హైదరాబాద్: పురుషులు, మహిళలు అందరికీ సమానత్వం ఉండాలని, మహిళలు అంటే ప్రతి ఒక్కరిలో గౌరవం ఉండాలని తెలంగాణ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క అన్నారు. హైదరాబాద్‌లోని నెక్లెస్ రోడ్, పీపుల్స్ ప్లాజాలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ నగర పోలీసు ఆధ్వర్యంలో రన్ ఫర్ యాక్షన్ 2కె/ 5కె రన్-2025 కార్యక్రమంను మంత్రి సీతక్క ముఖ్యఅతిథిగా పాల్గొని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. మహిళలందరికీ అంతర్జాతీయ దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. మహిళలంటే సమజంలో ఇంకా చిన్న చూపు చూస్తున్నారు.. మహిళలు అంటే సెకండ్ గ్రేడ్ వర్కర్స్ లా చూస్తున్నారని అన్నారు. ఆపదలో ఉన్న మహిళలు, అమ్మాయిలను ఆదుకోవాలని చెప్పారు. రాష్ట్రంలో మహిల వ్యక్తిత్వం వికాసం కోరుకోవాలి.. సమాజంలో మహిళలను ఎదుగనిద్దం, కాపాడుదామని మంత్రి సీతక్క తెలిపారు. మరోవైపు.. సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర మహిళలకు చేయూత అందిస్తున్నారని, పోలీస్ శాఖ ఫ్రీ హాండ్ ఇచ్చారని అన్నారు. రాష్ట్ర మహిళలకు ప్రభుత్వం నుంచి అమలయ్యే అన్ని హామీలను అందిస్తామని

మంత్రి సీతక్క పేర్కొన్నారు. సీపీ సీవీ ఆనంద్ మాట్లాడుతూ.. మహిళల ఎదుగుదల గుర్తింపు కోసం అంతర్జాతీయ మహిళ దినోత్సవం నిర్వహిస్తున్నామని తెలిపారు. మహిళలు కష్టాలు అధిగమించి ముందుకు వెళుతున్నారు.. మహిళల భద్రత తమ బాధ్యత అని అన్నారు. మంత్రి సీతక్క ఎన్నో ఒడిదొడుకులు ఎదురుకుని ఈరోజు మన ముందు మంత్రిగా నిలబడ్డారని చెప్పారు. మహిళలు, అమ్మాయిల కోసం సిటి పోలీస్ / షీ టీమ్స్ ఎన్నో భద్రత చర్యలు తీసుకున్నాయని తెలిపారు. మహిళల భద్రత, శాంతి భద్రతలు కాపాడడంలో తాము రాజీపడమని సీపీ సీవీ ఆనంద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ పాల్గొన్నారు.



ఉత్తేజిత దినపత్రిక



# ట్రంప్ ఈవెంట్‌లో స్పెషల్ అట్రాక్షన్‌గా నీతా..





రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముఖేశ్ అంబానీ.. ఆసియాలోనే అత్యంత ధనవంతుడు. ఆ సంపన్నుడి సతీమణి నీతా అంబానీ ఆ రేంజ్‌కు తగ్గట్లే ఉంటుంది.

రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముఖేశ్ అంబానీ.. ఆసియాలోనే అత్యంత ధనవంతుడు. ఆ సంపన్నుడి సతీమణి నీతా అంబానీ ఆ రేంజ్‌కు తగ్గట్లే ఉంటుంది. ఎక్కడా ఆమె వైభవం తగ్గదు. రిచ్‌నెస్‌కు కేరాఫ్ అడ్రెస్ ఆమె. ఈవెంట్లకు తగ్గట్టు కట్టూబొట్టుతో ఆకట్టుకుంటుంటుంది. బాలీవుడ్ సినీ సెలబ్రిటీలకు తీసిపోని రీతిలో ఫ్యాషన్‌ను ప్రదర్శిస్తుంటారు. పూజా, వివాహాది కార్యక్రమాలకు సంప్రదాయ చీరకట్టులో దర్శనమిచ్చే నీతా.. బిజినెస్ ఈవెంట్లలో అందుకు తగ్గట్టు దుస్తులను ధరిస్తుంటారు. ఇంకా చెప్పాలంటే ఎక్కువశాతం నీతా భారతీయ సంప్రదాయం ఉట్టిపడేలా తనకు ఎంతో ఇష్టమైన చీర కట్టునే తాజాగా మొన్న జరిగిన అమెరికా అధ్యక్షుడి ప్రమాణస్వీకా రోత్సవ కార్యక్రమంలో కూడా నీతా భారతీయ సంప్రదాయమైన చీరకట్టునే ఎంచుకుని మరోసారి తన ఫ్యాషన్ సెన్స్‌ను ప్రదర్శించారు. ట్రంప్ ఇనాగరేషన్‌కు ముందు జరిగిన ప్రైవేట్ రిసెప్షన్‌లో కాంచీపురం సిల్క్ శారీ ధరించి ఆకట్టుకున్నారు. పింక్, గ్రీన్ బోర్డర్‌తో కూడిన నలుపు రంగు పట్టుచీరలో మెరిసిపోయారు. ఈ చీరను తమిళనాడులోని దేవాలయాల శిల్ప కళను ప్రతిబింబించేలా తీర్చిదిద్దారు. ఈ శారీకి ప్రముఖ డిజైనర్ మనీశ్ మల్హోత్ర డిజైన్ చేసిన మోడ్రన్ బ్లౌజ్‌ను ధరించారు. ఇక చీరతోపాటు ఆమె ధరించిన పచ్చల హారం మరింత ఆకర్షణీయంగా కనిపించింది. ఈ నగలకు సుమారు 200 ఏళ్ల నాటి చరిత్ర ఉందట. ప్యారెట్ షేప్‌లో ఉన్న పెండెంట్‌ను ఈ హారానికి జత చేశారు.

ఇక ట్రంప్ బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఏర్పాటు చేసిన ప్రత్యేక విందులో కూడా నీతా డిజైనర్ శారీలో మెరిసిపోయారు. ఏస్ డిజైనర్ తరుణ్ తహిలియాని డిజైన్ చేసిన కశ్మీరీ ఫ్యాబ్రిక్ చీరను ధరించి ఎంతో అందంగా కనిపించారు. ఈ చీరను దాదాపు 1,900 గంటలపాటు శ్రమించి రూపొందించిందిగా తెలిసింది. ఈ చీరకు తగ్గట్టు నీతా ధరించిన బ్లౌజ్ మరింత ఆకర్షణీయంగా ఉంది. మోడ్రన్ టేపర్డ్ కాలర్డ్ బ్లౌజ్‌కు నెక్‌లైన్ వద్ద చంకీ డైమండ్ బ్రూచ్‌తో ఎంతో అందంగా తీర్చిదిద్దారు.

చీర కంటే ఈ బ్లౌజే చాలా హైలెట్‌గా ఉంది. ఇక చీరకు తగ్గట్టుగానే చెవిపోగులు, రింగ్, బ్యాంగిల్ ధరించింది నీతా. సింపుల్ హెయిర్‌స్టైల్, మేకప్‌తో 60 ఏళ్ల నీతా.. చాలా యంగ్‌గా కనిపించారు. నీతా లుక్ ఈవెంట్‌కు హాజరైన ప్రతి ఒక్కరినీ ఎంతగానో ఆకర్షించింది. ట్రంప్ ఈవెంట్‌లో నీతా అంబానీ హైలెట్‌గా నిలిచారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. ఆ ఫొటోలను చూసిన నెటిజన్లు నీతా ఫ్యాషన్ సెన్స్ గురించే మాట్లాడుకుంటున్నారు.

# హెచ్‌సీఎల్ టెక్ విస్తరణ



హెచ్‌సీఎల్ టెక్నాలజీ..హైదరాబాద్‌లో నూతన సెంటర్‌ను ప్రారంభించింది. అంతర్జాతీయ క్లయింట్లకు కృత్రిమ మేధస్సు, డిజిటల్ ట్రాన్స్‌మిషన్ సొల్యూషన్స్ సేవలు అందించాలనే ఉద్దేశంతో నగరంలో కొత్తగా సెంటర్‌ను ఆరంభించినట్లు కంపెనీ సీఈవో, ఎండీ సీ విజయకుమార్ తెలిపారు.

హెచ్‌సీఎల్ టెక్ విస్తరణ

హెచ్‌సీఎల్ టెక్నాలజీ..హైదరాబాద్‌లో నూతన సెంటర్‌ను ప్రారంభించింది. అంతర్జాతీయ క్లయింట్లకు కృత్రిమ మేధస్సు, డిజిటల్ ట్రాన్స్‌మిషన్ సొల్యూషన్స్ సేవలు అందించాలనే ఉద్దేశంతో నగరంలో కొత్తగా సెంటర్‌ను ఆరంభించినట్లు కంపెనీ సీఈవో, ఎండీ సీ విజయకుమార్ తెలిపారు. హై-టెక్ సిటీలో 3.20 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ఈ సెంటర్‌లో 5 వేల మంది కూర్చోవడానికి వీలుంటుందన్నారు. విప్రో అనుబంధ సంస్థయైన విప్రో కన్స్యూమర్ కేర్ అండ్ లైటింగ్ సంస్థ..హైదరాబాద్‌లో ఐవోటీ ఆధారిత ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను ప్రారంభించింది. రాష్ట్రంలో అత్యాధునిక లైటింగ్‌కు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని ఈ సెంటర్‌ను నెలకొల్పినట్లు, దేశంలో ఇది రెండో సెంటర్‌ని కంపెనీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్, బిజినెస్ హెడ్ అనూజ్ ధీర్ తెలిపారు.

# బ్రాండ్లలో మేటి.. భారతీయ ఐటీ

దేశీయ ఐటీ దిగ్గజాలు అంతర్జాతీయ స్థాయిలో మరోసారి సత్తాచాటాయి. ప్రపంచవ్యాప్తంగా అత్యంత విలువైన సంస్థల జాబితాలో ఐదు సంస్థలు చోటు దక్కించుకున్నాయి. వీటిలో టీసీఎస్, ఇన్ఫోసిస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, విప్రో, టెక్ మహీంద్రాలు ఉన్నాయని బ్రాండ్ ఫైనాన్స్ తాజాగా విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. అంతర్జాతీయంగా టాప్-10 విలువైన సంస్థల్లో అమెరికా ఎప్పటిలాగే 40 శాతంతో తొలిస్థానంలో నిలిచింది. 36 శాతం వాటాతో భారత్ ఆ తర్వాతి స్థానంలో నిలిచినట్లు వెల్లడించింది. యూఎస్ టెక్నాలజీ దిగ్గజం యాక్సెంచర్



వరుసగా ఏడోసారి అత్యంత విలువైన సంస్థగా తన స్థానాన్ని కొనసాగించింది. దేశీయ ఐటీ దిగ్గజం టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ 21.3 బిలియన్ డాలర్ల బ్రాండ్ విలువ(11 శాతం ఎగబాకింది)తో రెండో స్థానం దక్కించుకున్నది. వరుసగా నాలుగో సారి ఈ స్థానాన్ని దక్కించుకోవడం విశేషం. మరోవైపు, 2025లో అత్యంతవేగవంతమైన ఐటీ సర్వీసుల బ్రాండ్‌గా హెచ్‌సీఎల్ టెక్నాలజీ అవతరించిందని పేర్కొంది.

గడిచిన ఐదేండ్లుగా తొలిస్థానంలో ఉన్న ఇన్ఫోసిస్‌ను వెనక్కినెట్టి హెచ్‌సీఎల్ ఈ స్థానాన్ని దక్కించుకున్నదని బ్రాండ్ ఫైనాన్స్ విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. మొత్తం ఐటీ విలువల్లో 36 శాతం వాటాతో భారత్ రెండోస్థానంలో కొనసాగుతున్నది. గత కొన్నేండ్లుగా నిరాశాజనక పనితీరు కనబరిచిన అమెరికా మార్కెట్ తిరిగి పుంజుకోవడం దేశీయ ఐటీ సంస్థలకు కలిసొచ్చిందని, ముఖ్యంగా నూతన ఆర్డర్లు రావడంతో దేశీయ ఐటీ సంస్థలు కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొంది. మూడోస్థానంలో నిలిచిన ఇన్ఫోసిస్ బ్రాండ్ విలువ 15 శాతం ఎగబాకి 16.3 బిలియన్ డాలర్లకు చేరుకున్నది. ఇదే స్థానంలో కొనసాగడం వరుసగా నాలుగోసారి. ఇన్ఫోసిస్ సీఈవో పరేఖ్ నాయకత్వంలో సంస్థ అన్ని విభాగాల్లో రాణిస్తున్నదని, పనితీరు మెరుగుపడటంతోపాటు ఇన్నోవేషన్‌లో దూసుకుపోతున్నదని పేర్కొంది. అలాగే హెచ్‌సీఎల్ టెక్నాలజీ బ్రాండ్ విలువ 17 శాతం ఎగబాకి 8.9 బిలియన్ డాలర్లకు చేరుకోగా, విప్రో విలువ 6 బిలియన్ డాలర్లుకాగా, టెక్ మహీంద్రా కూడా టాప్-10లో చోటు దక్కించుకున్నాయి. అలాగే టాప్-25 గ్లోబల్ ర్యాకింగ్ సంస్థల్లో తొలిసారిగా హెక్సావేర్ టెక్నాలజీ ప్రవేశించింది.

# ఐపీవో షేర్లలో ప్రీ-లిస్టింగ్ ట్రేడింగ్!



గ్రే మార్కెట్ కార్యకలాపాల నిరోధానికి ఐపీవో షేర్లలో ప్రీ-లిస్టింగ్ ట్రేడింగ్‌ను పరిచయం చేసే యోచనలో మార్కెట్ రెగ్యులేటర్ సెబీ ఉన్నది. ఇనీషియల్ పబ్లిక్ ఆఫరింగ్ (ఐపీవో)లో కేటాయించిన షేర్లను ఇన్వెస్టర్లు వెంటనే అమ్ముకునేలా ఓ వ్యవస్థను తీసుకురావాలనుకుంటున్నట్టు సెబీ చైర్‌పర్సన్ మదాబీ పురీ బచ్ మంగళవారం ఇక్కడ తెలిపారు.

గ్రే మార్కెట్ కార్యకలాపాల నిరోధానికి ఐపీవో షేర్లలో ప్రీ-లిస్టింగ్ ట్రేడింగ్‌ను పరిచయం చేసే యోచనలో మార్కెట్ రెగ్యులేటర్ సెబీ ఉన్నది. ఇనీషియల్ పబ్లిక్ ఆఫరింగ్ (ఐపీవో)లో కేటాయించిన షేర్లను ఇన్వెస్టర్లు వెంటనే అమ్ముకునేలా ఓ వ్యవస్థను తీసుకురావాలనుకుంటున్నట్టు సెబీ చైర్‌పర్సన్ మదాబీ పురీ బచ్ మంగళవారం ఇక్కడ తెలిపారు. తద్వారా గ్రే మార్కెట్ కార్యకలాపాలకు చెక్ పెట్టాలని చూస్తున్నట్టు చెప్పారు. రెండు అగ్రశ్రేణి ప్రాక్సీ అడ్వైజరీ సంస్థలు ఈ పనిలోనే నిమగ్నమయ్యాయని, త్వరలోనే ఓ పోర్టల్ ప్రారంభం కావచ్చన్నారు. సదరు లావాదేవీలన్నీ ఇందులో నిక్షిప్తమవుతాయని, కంపెనీల్లో పాలనాపరమైన ప్రమాణాలను నిర్వహించడంలోనూ ఇది దోహదపడగలదన్న

**దేశీయ స్టాక్ మార్కెట్లలోకి పెద్ద ఎత్తున ఐపీవోలు వస్తున్న విషయం తెలిసిందే. అలాగే లిస్టింగ్ రోజున భారీ లాభాలనూ నమోదు చేస్తున్న సంగతీ విదితమే. కానీ దీనికి కారణం గ్రే మార్కెట్ కార్యకలాపాలేనని సెబీ అంటున్నది. ఐపీవో ముగిసిన దగ్గర్నుంచి షేర్లు స్టాక్ మార్కెట్లలో నమోదు కావడానికి మధ్య ప్రస్తుతం 3 రోజుల విరామం ఉంటున్నది.**

ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

ఇటీవలికాలంలో దేశీయ స్టాక్ మార్కెట్లలోకి పెద్ద ఎత్తున ఐపీవోలు వస్తున్న విషయం తెలిసిందే. అలాగే లిస్టింగ్ రోజున భారీ లాభాలనూ నమోదు చేస్తున్న సంగతీ విదితమే. కానీ దీనికి కారణం గ్రే మార్కెట్ కార్యకలాపాలేనని సెబీ అంటున్నది. ఐపీవో ముగిసిన దగ్గర్నుంచి షేర్లు స్టాక్ మార్కెట్లలో నమోదు కావడానికి మధ్య ప్రస్తుతం 3 రోజుల విరామం ఉంటున్నది. ఈ సమయంలో ఇన్వెస్టర్లు, ఆథరైజ్డ్ కాని డీలర్ల నడుమ అనధికార, నియంత్రణలేని క్రయవిక్రయాలు ఎక్కువగా జరుగుతున్నాయి.

వీటినే గ్రే మార్కెట్ కార్యకలాపాలుగా పేర్కొంటున్నారు. అందుకే అనధికారికంగా జరుగుతున్న ఈ లావాదేవీలకు.. మదుపరులు కోరుకుంటే సక్రమ రీతిలో ఎందుకు జరుగడానికి అవకాశం ఇవ్వొద్దని ఆలోచించామని బచ్ చెప్తున్నారు. ఐపీవోలో షేర్ల కేటాయింపు జరిగిందంటే అది లీగలేనని, వాటిని అమ్ముకునే హక్కు కొన్నవారికి ఉంటుందని చెప్పారు. అందులో భాగంగానే ఐపీవో షేర్లలో ప్రీ-లిస్టింగ్ ట్రేడింగ్‌కు అనుమతిచ్చే దిశగా వెళ్తున్నట్టు తెలిపారు.

# ట్రంప్ మరో సంచలన నిర్ణయం



రెండోసారి అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ మరో సంచలన నిర్ణయం తీసుకున్నారు. అమెరికా ఫెడరల్ ప్రభుత్వానికి చెందిన డైవర్సిటీ, ఈక్విటీ, ఇన్‌క్లూజన్ సిబ్బందికి లేఆఫ్‌లు ఇచ్చేందుకు సిద్ధమయ్యారు. ఇందులో భాగంగానే ఆ విభాగాల సిబ్బంది అందరినీ సెలవులో ఉంచాలని ఆదేశించారు. ఈ ఆదేశాలతో ట్రంప్ కార్యవర్గం ఉత్తర్వులు జారీ చేసింది.

బుధవారం సాయంత్రం 5 గంటల్లోపు వారందరినీ వేతనంతో కూడిన సెలవుపై పంపించాలని సంబంధిత ఏజెన్సీలకు ఆదేశాలు అందాయి. ఈ విభాగాలకు చెందిన అన్ని వెబ్ పేజీలను కూడా ఈ గడువులోగా పూర్తిగా తొలగించాలని ఉత్తర్వుల్లో ట్రంప్ కార్యవర్గం స్పష్టం చేసింది. అంతేకాకుండా డీఈఐ సంబంధిత శిక్షణ కార్యక్రమాలను కూడా తక్షణమే ముగించాలని ఏజెన్సీలకు సూచించింది. ఈ విభాగాలు చేసుకున్న ఒప్పందాలను కూడా క్యాన్సిల్ చేయాలని ఆదేశించారు. దీంతో ఇప్పటికే కొన్ని వెబ్ సైట్లను అధికారులు తొలగించారు. కాగా, ట్రంప్ అమెరికా 47వ అధ్యక్షుడిగా రెండోసారి బాధ్యతలు చేపట్టిన విషయం తెలిసిందే. శ్వేతసౌధంలోకి అడుగుపెట్టిన వెంటనే షాకింగ్ నిర్ణయాలు తీసుకుంటున్నారు. బాధ్యతలు చేపట్టిన గంటల వ్యవధిలోనే గత అధ్యక్షుడు జో బైడెన్ ఇచ్చిన 78 ఆదేశాలను రద్దు చేస్తూ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లు జారీ చేశారు. అంతేకాదు.. ప్రపంచ ఆరోగ్య సంస్థ నుంచి అమెరికా ఉపసంహరణ, క్యాపిటల్ హిల్‌పై దాడి కేసులో 1600 మంది మద్దతుదారులకు క్షమాభిక్ష, జన్మతః పౌరస త్వంపై వేటు వంటి వందకు అంశాలకు సంబంధించి ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ జారీ చేశారు.

# ట్రంప్ నిర్ణయంతో అప్రమత్తమైన భారత్..

—రిని వెనక్కి రప్పించే యోచనలో కేంద్రం..!

అగ్రరాజ్యం అమెరికా 47వ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ దూకుడుగా వ్యవహరిస్తున్నారు. ట్రంప్ చర్యలతో భారత్ ఆచుతూచి నిర్ణయాలు తీసుకుంటోంది.

ట్రంప్ నిర్ణయంతో అప్రమత్తమైన భారత్.. వారిని వెనక్కి రప్పించే యోచనలో కేంద్రం..!

అగ్రరాజ్యం అమెరికా 47వ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ దూకుడుగా వ్యవహరిస్తున్నారు. ముఖ్యంగా యూఎస్‌లో నివసిస్తున్న వివిధ దేశాలకు చెందిన అక్రమ వలసదారులపై కఠిన వైఖరిని అవలంభిస్తున్నారు. ఆయా దేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్న వస్తువులపై అధిక పన్ను విధిస్తున్నారు. తద్వారా వలసలను తగ్గించొచ్చని అధ్యక్షుడు భావిస్తున్నారు.

ఈ నేపథ్యంలో ట్రంప్ చర్యలతో భారత్ ఆచుతూచి నిర్ణయాలు తీసుకుంటోంది. అగ్రరాజ్యంతో సుదీర్ఘకాలంగా కొనసాగుతూ వస్తోన్న దౌత్య, ఆర్థిక, వాణిజ్య సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవడంపై దృష్టి సారించింది. వాటిపై ఎలాంటి దుష్ప్రభావం పడకుండా జాగ్రత్త పడుతోంది. ట్రంప్ పాలనకు సహకరించేలా నిర్ణయాలు తీసుకుంటోంది. ఇందులో భాగంగానే అమెరికాలో అక్రమంగా నివసిస్తున్న తమ పౌరులను స్వదేశానికి రప్పించేందుకు భారత్ యోచిస్తున్నట్లు సమాచారం.

సరైన పత్రాలు లేకుండా దాదాపు 18,000 మంది భారతీయులు అమెరికాలో అక్రమంగా నివసిస్తున్నట్లు కేంద్రం గుర్తించింది. అయితే, వాస్తవానికి ఆ సంఖ్య మరింత ఎక్కువ కూడా ఉండొచ్చని అంచనా. తాజాగా కొత్త అధ్యక్షుడు ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాల నేపథ్యంలో వాళ్లందరినీ వెనక్కి పిలిపించాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తున్నట్లు సంబంధిత వర్గాలు తాజాగా వెల్లడించాయి. దీనికోసం ఓ సమగ్ర ప్రణాళికను రూపొందించబోతోందని పేర్కొన్నారు. కాగా, ఎన్నికల ప్రచారంలో అక్రమ వలసదారులపై ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. అక్రమ వలసదారులను ర్యాడికల్స్, టెర్రరిస్టులుగా అభివర్ణించారు. అలాంటి వాళ్లు అమెరికా గడ్డపై నివసిం చేందుకు ఏమాత్రం అర్హులు కాదని వ్యాఖ్యానించారు. తాను అధికారంలోకి వచ్చిన వెంటనే వలసలపై ఉక్కుపాదం మోపుతానని ప్రకటించారు. అందుకు అనుగుణంగానే బాధ్యతలు చేపట్టిన వెంటనే ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఆచరణలో పెట్టేందుకు సిద్ధమయ్యారు.



ఇప్పటికే జన్మతః పౌరసత్వ హక్కును కూడా రద్దు చేశారు. అమెరికా పౌరులకు పుట్టిన వారికే కాకుండా.. వలస వచ్చిన వారికి అమెరికా గడ్డపై పిల్లలు పుడితే.. ఆ చిన్నారులకు సహజంగా అమెరికా పౌరసత్వం లభిస్తుంది. 1868లో చేసిన 14వ రాజ్యాంగ సవరణ ప్రకారం అప్పటి నుంచి ఈ జన్మతః పౌరసత్వ విధానం కొనసాగుతున్నది. అయితే, దీన్ని రద్దు చేస్తూ ట్రంప్ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ జారీ చేశారు. 'అక్రమ వలసదారులకు, తాత్కాలిక వీసాపై అమెరికాకు వచ్చిన వారికి పుట్టే పిల్లలకు లభించే జన్మతః పౌరసత్వాన్ని మా ఫెడరల్ ప్రభుత్వం గుర్తించబోదు' అని ట్రంప్ ప్రకటించారు. ఈ నిర్ణయంతో లక్షలాది మంది భారతీయులపై తీవ్ర ప్రభావం చూపించనున్నట్టు నిపుణులు చెప్తున్నారు. ఇక ట్రంప్ చర్యల నేపథ్యంలో అప్రమత్తమైన భారత ప్రభుత్వం భారతీయులను తిరిగి వెనక్కి రప్పించడానికి ప్రయత్నాలు ముమ్మరం చేసింది.



## 76కి పెరిగిన స్కీ రిసార్ట్ మృతుల సంఖ్య..

కొనసాగుతున్న సహాయక చర్యలు వాయువ్య టర్కీ లోని ప్రముఖ స్కీ రిసార్ట్‌లోని హొటల్‌లో మంగళవారం ఘోర అగ్ని ప్రమాదం సంభవించిన విషయం తెలిసిందే. వాయువ్య టర్కీలోని ప్రముఖ స్కీ రిసార్ట్ లోని హొటల్‌లో మంగళవారం ఘోర అగ్ని ప్రమాదం సంభవించిన విషయం తెలిసిందే. ఈ దుర్ఘటనలో మృతుల సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. తాజా సమాచారం ప్రకారం ఈ అగ్నిప్రమాద ఘటనలో మరణించిన వారి సంఖ్య 76కి పెరిగినట్లు స్థానిక మీడియా వెల్లడించింది. గాయపడిన దాదాపు 51 మంది ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ప్రస్తుతం ఘటనాస్థలి వద్ద సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. బోలు ప్రావిన్స్‌లోని కర్తాల్కాయ రిసార్ట్‌లోని 12 అంతస్తుల గ్రాండ్ కర్తాల్ హొటల్ రెస్టారెంట్‌లో తెల్లవారుజామున 3.30 గంటల ప్రాంతంలో మంటలు చెలరేగాయి. అగ్ని ప్రమాదానికి గల కారణాలు తెలియరాలేదు. ప్రమాదం జరిగిన సమయంలో 234 మంది హొటల్‌లో ఉన్నారు.

## ఇజ్రాయెల్ సైన్యాధిపతి రాజీనామా



ఇజ్రాయెల్-హమాస్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి వచ్చిన కొద్ది గంటల్లోనే.. ఇజ్రాయెల్‌లో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఆ దేశ సైన్యాధిపతి హెర్జి హాలివీ రాజీనామా ప్రకటించారు. ఇజ్రాయెల్-హమాస్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి వచ్చిన కొద్ది గంటల్లోనే.. ఇజ్రాయెల్‌లో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఆ దేశ సైన్యాధిపతి హెర్జి హాలివీ రాజీనామా ప్రకటించారు. మార్చి 6న తాను బాధ్యతల నుంచి వైదొలగుతున్నట్టు మంగళవారం తెలిపారు. గతేడాది అక్టోబర్ 7న హమాస్ మిలిటెంట్స్ దాడిని పసిగట్టడంలో, అడ్డుకోవటంలో విఫలమైనందుకు రాజీనామా చేస్తున్నట్టు చెప్పారు. ఆనాటి దాడి నుంచి ఇజ్రాయెల్‌కు రక్షణ కల్పించటంలో తన మిషన్ విఫలమైందని రాజీనామా లేఖలో పేర్కొన్నారు. మరో ఉన్నతాధికారి మేజర్ జనరల్ యారోన్ ఫింకెల్‌మాన్‌లు కూడా బాధ్యతల నుంచి తప్పుకుంటూ రాజీనామా సమర్పించారు. ఆనాటి హమాస్ దాడి వైఫల్యాలపై విచారణ జరపాలన్న డిమాండ్ ఇజ్రాయెల్‌లో ఊపందుకుంది.

## పౌరసత్వం రద్దుపై భారత సంతతి చట్టసభ ప్రతినిధుల ఆందోళన



జన్మతః పౌరసత్వాన్ని రద్దు చేస్తూ అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఇచ్చిన ఆదేశాలను భారతీయ సంతతి రాజకీయవేత్తలు తప్పుపట్టారు. ఆ ఆదేశాలను వెనక్కి తీసుకోవాలని భారత సంతతి చట్టసభ ప్రతినిధులు రో ఖన్నా, శ్రీ థానేదార్, ప్రమీలా జయపాల్ లాంటివారు డిమాండ్ చేశారు. పౌరసత్వం రద్దుపై భారత సంతతి చట్టసభ ప్రతినిధుల ఆందోళన ఎగ్జిక్యూటివ్ ఆదేశాలు జారీ చేశారు. దీని వల్ల అక్రమ వలసదారులతో పాటు విద్యార్థులు, ప్రొఫెషనల్స్‌కు ఆటంకాలు ఎదురుకానున్నాయి. వలసదారులకు పుట్టే పిల్లలకు జన్మతః పౌరసత్వం రాదు అని ట్రంప్ తాజా ఆదేశాల్లో పేర్కొన్నారు. ఆ ఆదేశాలను భారతీయ సంతతి రాజకీయవేత్తలు తప్పుపట్టారు. అమెరికా చట్టసభప్రతినిధి రో ఖన్నా మాట్లాడుతూ.. బర్త్‌రైట్ సిటిజన్‌షిప్ రద్దు వల్ల హెచ్1బీ వీసాలపై ఉంటున్న వారి పిల్లలకు కూడా ప్రభావం పడుతుందన్నారు. హెచ్1బీ వీసాలపై అమెరికాలో పనిచేసే భారత్, చైనీయులు ఎక్కువ సంఖ్యలో ఉంటారు. అయితే చట్టపరంగా వలసవచ్చినవారితో పాటు తాత్కాలికంగా స్టూడెంట్ వీసాలపై ఉన్న వారికి కూడా బర్త్‌రైట్ సిటిషన్‌షిప్ రద్దుతో ఇబ్బందులు ఎదురవుతాయని రో ఖన్నా తెలిపారు. ట్రంప్ ఇచ్చిన ఆదేశాలు ఎలా ఉన్నా.. జన్మతః పౌరసత్వం హక్కు కోసం పోరాటం చేస్తానని, ఎన్ని అవరోధాలు ఎదురైనా, ఆ చట్టం కోసం ఫైట్ చేస్తానని మరో భారత సంతతి ప్రతినిధి శ్రీ థానేధార్ తెలిపారు. జన్మతః పౌరసత్వంపై ట్రంప్ ఇచ్చిన ఆదేశాలు రాజ్యాంగ వ్యతిరేకమని ప్రమీలా జయపాల్ తెలిపారు. ఇది రాజ్యాంగ వ్యతిరేకం అని, కేవలం ఓ పెన్ను సంతకంతో దాన్ని రద్దు చేయలేమని, ఒకవేళ ఆ చట్టాన్ని ఆమోదిస్తే, అప్పుడు రాజ్యాంగాన్ని అవమానించినట్లు అవుతుందన్నారు. ఇమ్మిగ్రేషన్ రైట్స్ గ్రూపులు.. ట్రంప్ ఆదేశాలకు వ్యతిరేకంగా కోర్టులో కేసు వేసినట్లు ప్రమీలా తెలిపారు. జన్మతః పౌరసత్వ రద్దు ఆదేశాల ప్రకారం.. ఒకవేళ పేరెంట్స్ అమెరికా పౌరులు లేదా పర్మనెంట్ రెసిడెంట్ కాకుంటే, అప్పుడు 2025, ఫిబ్రవరి 19వ తేదీ తర్వాత పుట్టే పిల్లలకు ఆటోమెటిక్‌గా పౌరసత్వాన్ని ఇవ్వబోమని పేర్కొన్నారు. ట్రంప్ ఆదేశాలను సవాల్ చేస్తూ 22 రాష్ట్రాల్లో అటార్నీ జనరల్స్ కేసులు దాఖలు చేశారు. 14వ సవరణ ప్రకారం అమెరికాలో జన్మించే పిల్లలకు ఆటోమెటిక్‌గా పౌరసత్వం వస్తుంది. అయితే 18 రాష్ట్రాలు, రెండు నగరాలు ఆ సవరణను ప్రస్తావిస్తూ కోర్టులో కేసు వేశాయి.

ఉత్తేజిత దినపత్రిక

# తిరుపతిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించిన జిల్లా యంత్రాంగం





**మహిళలు అన్ని రంగాల్లో ఆర్థిక పురోగతి సాధించేలా ప్రభుత్వం తోడ్పాటు : జిల్లా కలెక్టర్**
**మహిళలు ఆర్థికంగా ఎదిగాలి : ఎం.ఎల్.ఏ ఆరని శ్రీనివాసులు**
**మహిళలు ఆర్థిక స్వావలంబన,లింగ సమానత్వం, మహిళా సాధికారిత దిశగా ముందడుగు వేయాలి: నగరపాలక కమిషనర్ మౌర్య**

**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి,మార్చి 08**

మహిళలు అన్ని రంగాల్లో ఆర్థిక పురోగతి సాధించేలా ప్రభుత్వం తోడ్పాటు అందిస్తోందని, మహిళలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. శనివారం స్థానిక తిరుపతి పట్టణం లోని కచ్చప్పి ఆడిటోరియంలో జిల్లా యంత్రాంగం ఘనంగా నిర్వహించిన అంతర్జాతీయ మహిళాదినోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ డా ఎస్.వేంకటేశ్వర్ పాల్గొని మాట్లాడుతూ.. నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మహిళలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం మహిళల అభివృద్ధికి చేపడుతున్న కార్యక్రమాలు, మరియు ప్రవేశపెడుతున్న పథకాలు అందరికీ తెలిసేలా రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని నేడు జిల్లాలో అట్టహాసంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. దాదాపు 30 ఏళ్ల కిందట మహిళలు ఆర్థికంగా ఎదిగేలా డ్వాక్రా సంఘాలను ప్రవేశ పెట్టారని తద్వారా మహిళలు ఆర్థిక స్వావలంబన దిశగా అడుగులు వేస్తూ వారి కుటుంబ అభివృద్ధికి తోడ్పడుతున్నారని తెలిపారు. దేశ చరిత్రలోనే కాకుండా ప్రపంచ చరిత్రలోనే డ్వాక్రా సంఘాలు అతి పెద్ద నెట్ వర్క్ గా రూపుదిద్దుకొని ప్రపంచ దేశాలు సైతం దీనిని అవలంబించేలా పలు దేశాలు మన దేశం వైపు చూసేలా మన రాష్ట్ర ప్రభుత్వం చేసిన%శీ%దుకు గర్వకారణంగా ఉందని అన్నారు. జిల్లాలో అన్ని రకాల వయస్సు గల మహిళలకు 60% పెన్షన్ పంపిణీ అందిస్తున్నారని, బ్యాంకు లింకేజి, స్త్రీనిధి ద్వారా అధిక సంఖ్యలో బ్యాంకు రుణాలను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. మన జిల్లాలో టీనేజ్ ప్రెగ్నెన్సీ,బాల్య వివాహాల శాతం ఎక్కువగా ఉందని, నివారణ దిశగా జిల్లా యంత్రాంగం కాకుండా, ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి వారికి వారే మార్పు తీసుకు వచ్చేలా వారి వంతు కృషి చేయాలన్నారు. బాల్య వివాహాలు జరుగుతున్నట్లుగా తమ దృష్టికి వస్తే అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. చట్టసభల్లో, పలు రంగాల్లో మహిళలకు ప్రత్యేక రిజర్వేషన్లను ప్రభుత్వం కల్పిస్తున్నదని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని ముందుకు వెళ్లాలని సూచించారు. ఇదివరకు విద్యారంగంలో అక్షరాస్యత శాతం ఆడవారి కంటే మగవారి శాతం ఎక్కువగా ఉండేదని, కానీ ఇప్పుడు పరిశీలిస్తే మగవారి కంటే ఆడవారి శాతం ఎక్కువగా ఉందనీ తెలిపారు. జిల్లాలో ఇటీవల పరిశీలిస్తే కొన్ని పరిశ్రమలలో, సాంకేతిక పరిజ్ఞాన రంగంలో పనితనంలో మగవారి కంటే ఆడవారే అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తున్నారని తెలిపారు. ఇది ఒక మంచి శుభపరిణామం అని అన్ని రంగాలలో మహిళలు అవకాశాలు అందిపుచ్చుకుని అభివృద్ధి చెందాలని తెలిపారు.తిరుపతి నియోజక వర్గ శాసన సభ్యులు ఆరని శ్రీనివాసులు మాట్లాడుతూ... నేడు మహిళా ఔన్నత్యాన్ని పెంపొందించేలా ప్రపంచవ్యాప్తంగా మహిళా దినోత్సవ జరుపుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. ప్రతి మహిళలు కూడా నేడు సామాజికంగా, ఆర్థికంగా ఎదగడానికి అన్ని రంగాలలో ముందున్నారని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో 50% రిజర్వేషన్లు కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలు కల్పిస్తున్నాయని, రాష్ట్రంలో కూడా మహిళలు చట్టసభల్లో , వివిధ రంగాలలో రాణించేలా గౌరవ ముఖ్యమంత్రివర్యులు, ఉప ముఖ్యమంత్రి వర్యులు తగు చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. గతంతో పోలిస్తే మహిళలకు పురుషులతో సమానంగా సమాన హక్కులు కల్పించడం జరుగుతున్నదని తెలిపారు. మహిళలు పలు విభాగాల్లో చాలా కష్టపడుతున్నారని, వారి ఎదుగుదలను గుర్తించి ప్రోత్సహించేలా ప్రభుత్వం కృషి చేస్తున్నదని అన్నారు. నేడు ఈ కార్యక్రమంలో పాల్గొన్నందుకు చాలా సంతోషంగా ఉందని, మహిళలందరూ వారి అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న పలు పథకాలను కార్యక్రమాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. నగరపాలక కమిషనర్ మౌర్య మాట్లాడుతూ .. మహిళా సాధికారత, సమానత్వం కోసం నాడు స్వతంత్ర సమరయోధులు అయినటువంటి రాజా రామ్మోహన్ రాయ్,మహాత్మ గాంధీ తో పాటు మహిళలయినటువంటి సరోజినీ నాయుడు, సావిత్రిబాయి పూలే ఎనలేని కృషి చేశారని తెలిపారు. ప్రతి పురుషుడి విజయం వెనుక ఒక స్త్రీ ఉన్నట్టే ప్రతి మహిళ వెనుక పురుషులు ఉంటారని అన్నారు. ప్రతి మహిళ ఇంకో మహిళను ప్రోత్సహిస్తూ రాగ ద్వేషాలు లేకుండా ఒకరికొకరు సహకరిచుకుంటూ ఎదగాలని సూచించారు. ఆర్థిక స్వతంత్రం, సొంతంగా నిర్ణయాలు తీసుకున్నప్పుడే ప్రతి మహిళ వారి కుటుంబ అ%ౌ

## ప్రతి మహిళ విద్యావంతురాలు కావాలి.

**తుడా ఉపాధ్యక్షులు ఎన్.మౌర్య**

**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి, మార్చ్ 08.**



ప్రతి మహిళ విద్యావంతులు కావాలని అప్పుడే ఆ కుటుంబం ఆర్థికంగా ఎదుగుదల సాధిస్తుందని తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ ఉపాధ్యక్షులు ఎన్.మౌర్య అన్నారు. తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యక్షులు ఎన్.మౌర్య, మహిళా ఉద్యోగులు కేక్ కట్ చేసి పరస్పరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యక్షులు మాట్లాడుతూ మహిళలు విద్యా వంతులు అయితే ఆ కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. నేడు ప్రతి రంగంలో మహిళలు రాణిస్తున్నారని అన్నారు. ప్రతి మహిళ విజయం వెనుక ఒక పురుషుడు ఉంటారని అన్నారు. మన విజయానికి కారణమైన తండ్రి, భర్త, సోదరుడు, కుమారుడు ఐనా ఈ మహిళా దినోత్సవం రోజు గుర్తుంచుకోవాలని అన్నారు. ముఖ్యంగా ప్రతి ఆడబిడ్డను కనీసం డిగ్రీ వరకు చదివించి, వాళ్ళ కాళ్ళ మీద వారు నిలబడే వరకు తల్లిదండ్రులు ప్రోత్సహించాలని అన్నారు. చిన్నతనంలో పెళ్ళిళ్ళు చేయవద్దని, వారు చదువుకుంటేనే వారు సొంతంగా నిర్ణయాలు తీసుకోగలరని అన్నారు. తుడా లో

ఎక్కువ మంది మహిళా ఉద్యోగులు ఉన్నారని పరస్పరం సహకరించుకుని మీ బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ మహిళా దినోత్సవ వేడుకల్లో కార్యదర్శి వెంకట నారాయణ , సూపరింటెండెంట్ ఇంజినీర్ కృష్ణారెడ్డి, సి.పి.ఓ. దేవికుమారి, ఈఈ రవీంద్ర, ఎల్.ఏ.ఓ.సృజన, ఉద్యానవన శాఖాధికారి మాలతి, మేఘన, గాయత్రి, హరిని, మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఆర్వోలకు అన్యాయం జరగకుండా చూడండి.!

**ఎమ్మెల్యేకు ప్రభుత్వ ఉద్యోగుల సంఘం వినతి**

**-: ఎమ్మెల్యేలు సన్మానించిన ఉద్యోగులు**

**నందికొట్కూరు ఉత్తేజిత ప్రతినిధి**



గ్రామ,వార్డు సచివాలయ రేషనలైజేషన్ ప్రక్రియలో వీఆర్వోలకి అన్యాయం జరగకుండా, న్యాయం జరిగేలా చూడాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నందికొట్కూరు తాలూకా సంఘం తరుపున ఎమ్మెల్యే గిత్త జయసూర్య కు వినతిపత్రం అందజేశారు .
తాలూకా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నూతన అధ్యక్షులు ఆర్.నర్సరాజు ఆధ్వర్యంలో నందికొట్కూరు శాసన సభ్యులైన గిత్త జయసూర్య ని మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువా మరియు గజమాలతో సత్కరించి, సంఘము డైరీ ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆవిష్కరించారు. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కట్టుబడి పని చేయాలని హితవు పలికారు. మరియు ఉద్యోగుల సమస్యలు ఏవైనా తన దృష్టికి తీసుకొని వస్తే వారికి తప్పకుండా న్యాయం చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారని తెలిపారు. నందికొట్కూరు తాలుకా మహిళా ఉద్యోగినులకి ఎమ్మెల్యే అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు . ప్రభుత్వ ఉద్యోగుల సంఘం సభ్యులు ఎమ్మెల్యే కి దుశ్శాలువా మరియు గజమాలతో సత్కరించి, సంఘము డైరీ ఆవిష్కరించడం జరిగింది. అర్హులైన వీఆర్వో లకు సీనియర్ అసిస్టెంట్ గా పదోన్నతులు కల్పించిన తరువాత రేషనలైజేషన్ ప్రక్రియ జరుగులాగున ప్రభుత్వంతో మాట్లాడుతానని ఎమ్మెల్యే వీఆర్వోలకు సూచించారు. ఈ కార్యక్రమం లో నందికొట్కూరు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఆర్.నర్సరాజు,కార్యదర్శి పి.భువనేశ్వరి,కోశాధికారి పి.రాముడు ఉపాధ్యక్షులు యం.నూరుల్లా, కృష్ణమూర్తి,నల్లబోతుల మద్దిలేటి లుసంయుక్త కార్యదర్శులు మహబూబ్ భాషా,యం శ్రీనివాసులు, జాకీర్ లు మరియు ఆర్గనైజింగ్ సెక్రటరీ రాజశేఖర్ లు నందికొట్కూరు మండల వీఆర్వో లు ఆనంద్, సుజితా సురేష్, బుద్ధకవి, నవ్య, సునంద తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలలో శ్రీవారి సాలకట్ల తెప్పోత్సవాలకు సర్వం సిద్ధం

**తిరుమల,ఉత్తేజిత ప్రతినిధి, మార్చ్ 08.**



తిరుమలలో శ్రీవారి సాలకట్ల తెప్పోత్సవాలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. మార్చి 09వతేదీ ఆదివారం రాత్రి 07 గంటలకు తెప్పోత్సవాలు ప్రారంభమవుతాయి. 13వ తేది వరకు ప్రతిరోజూ రాత్రి 07 నుంచి 08 గంటల వరకు స్వామి, అమ్మవార్లు పుష్కరిణిలో ఆనందవిహారం చేస్తారు. ప్రతి ఏటా ఫాల్గుణ మాసంలో శుద్ధ ఏకాదశినాడు ప్రారంభమయ్యే తెప్పోత్సవాలు పౌర్ణమి వరకు జరుగుతాయి.ఇందుకోసం ఇంజినీరింగ్ అధికారులు తెప్పను సిద్ధం చేసి విద్యుద్దీపాలతో సర్వాంగసుందరంగా తీర్చిదిద్దారు. స్వామి పుష్కరిణిని అందంగా అలంకరించారు. తెప్పచుట్టూ నీటిజల్లులు(షవర్) పడేలా ఏర్పాట్లు చేశారు. తెప్పోత్సవాల్లో అలంకరణ కోసం సాంప్రదాయ పుష్పాలు, కట్ ఫ్లవర్స్ వినియోగిస్తారు. అదేవిధంగా, నిఘా మరియు భద్రతా సిబ్బంది ఆధ్వర్యంలో భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచారు.తెప్ప అనగా పడవ, ఓడ. ఓడలో సుఖాశీనులైన శ్రీవారిని కోనేటిలో విహారం చేయించడాన్నే తెప్పోత్సవం అంటారు. తెప్పోత్సవాలను తమిళంలో 'తిరుపల్లి ఓడై తిరునాళ్', తెలుగులో 'తెప్ప తిరునాళ్లు అంటారు.

తిరుమలలో తెప్పోత్సవాలు అత్యంత ప్రాచీనకాలం నుండి జరుగుతున్నాయని తెలుస్తోంది. శ్రీ సాళువ నరసింహరాయలు క్రీ.శ 1468లో పుష్కరిణి మధ్యలో "నీరాళి మండపాన్ని" నిర్మించి తెప్పోత్సవాలకు అనువుగా తీర్చిదిద్దారు. క్రీ.శ.15వ శతాబ్దానికి చెందిన శ్రీ తాళ్లపాక అన్నమయ్య తిరుమల తెప్పోత్సవాలను గొప్పగా కీర్తించారు. వేసవి ప్రారంభంలో పున్నమి రోజుల నాటి వెన్నెల కాంతుల్లో చల్లని నీళ్లల్లో శ్రీ స్వామివారిని ఊరేగించే ఈ తెప్పోత్సవాలు భక్తులకు కనువిందు చేస్తాయి.తొలిరోజు సాయంత్రం శ్రీ సీత లక్ష్మణ ఆంజనేయ సమేత శ్రీ రామచంద్రమూర్తి, రెండో రోజు రుక్మిణీ సమేత శ్రీకృష్ణస్వామివారు మాడవీధుల ప్రదక్షిణంగా ఊరేగుతూ వచ్చి పుష్కరిణిలో తెప్పపై మూడు చుట్లు విహరిస్తారు. ఇక శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పస్వామివారు తెప్పపై మూడో రోజు మూడు చుట్లు, నాలుగో రోజు ఐదు చుట్లు, ఐదో రోజు ఏడు చుట్లు విహరించి భక్తులను కటాక్షిస్తారు.

## జాతీయ లోక్ అదాలత్ లతో కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**నందికొట్కూరు మార్చి 8 ఉతేజిత ప్రతినిధి**



చట్టాల పరిజ్ఞానం ప్రజలకు మరింత చేరువ చేయాల్సిన అవసరం ఉన్నదని నందికొట్కూరు సీనియర్ సివిల్ జడ్జి దివాకర్ జూనియర్ సివిల్ జడ్జి దివ్య అన్నారు.గ్రామస్థాయిలో న్యాయసవలు విస్తరించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నదని తెలిపారు. శనివారం నందికొట్కూరు కోర్టు ఆవరణంలో జాతీయ లోక్ అదాలత్ లతో కార్యక్రమాన్ని నిర్వహించారు సందర్భంగా వారు మాట్లాడుతూ.ప్రభుత్వ, ప్రైవేట్ రంగ బ్యాంకుల నుండి రుణాలు తీసుకున్న రుణ గ్రహీతలు లోక్ అదాలత్ లో కేసులను పరిష్కరించుకోవడం వలన వారికి, బ్యాంకులకు ఆర్థికలబ్ది చేకూరి దేశప్రగతి బాటలు వేసిన వారుకాగలరని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మొత్తం 266 కేసులు పరిష్కరించడం చేయడం జరిగిందని అని తెలిపారు రెండు నెలలకు ఒకసారి పెద్దఎత్తున నిర్వహిస్తున్న జాతీయ లోక్ అదాలత్ లతో పాటు ప్రతిరోజు లోక్ అదాలత్ నిర్వహిస్తు కక్షిదారులకు అందుబాటులో న్యాయసేవలు అందించడం జరుగుతున్న దని వివరించారు.మహిళల పట్ల సత్ప్రవర్తన కలిగి ఉండాలని,మద్యం సేవించి మోటారు వాహనాలు డ్రైవ్ చేయరాదని వారు కోరారు.పాతకాలంలో గ్రామంలో పంచాయతీ ఉండి పరిష్కరించే విధానం ఉండేదని నేడు చట్టబద్ధత కలిగిన లోక్ అదాలత్ లు రాజమార్గంలో ఇరుపక్షాల మధ్య సయోధ్య కుదిర్చి వివాదాలను పరిష్కరిస్తున్నాయనితెలిపారు.మధ్యవర్తిత్వంను మరింత ప్రోత్సహించి కక్షిదారులు వారి కేసులను పరిష్కరించుకునే విధంగా శ్రమిద్దామని వారు అన్నారు. అనంతరం మహిళల దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు

## సమాజ అభివృద్ధికి మహిళలే కీలకపాత్ర.. గిత్త

**పట్టణంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు**
**స్వయంసహాయక సంఘాలకు చెక్కుల పంపిణీ**
**మహిళా దినోత్సవానికి భారీగా హాజరైన మహిళలు**
**మహిళా దినోత్సవ శుభాకాంక్షలు ..ఎమ్మెల్యే**

**నందికొట్కూరు ఉత్తేజిత ప్రతినిధి మార్చి 8 -**



: రాష్ట్రంలో అమ్మ ఒడి పేరుతో వందల కోట్లు వైయస్ జగన్ స్వాహా చేశారని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య విమర్శించారు . శనివారం పట్టణంలోని ప్యారడైజ్ ఫంక్షన్ హాల్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది . మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం మొదలుపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ అభివృద్ధికి మహిళలే కీలకపాత్ర అన్నారు. ఎక్కడైతే మహిళలు గౌరవింపబడతారో అక్కడ దేవతలు సంచరిస్తారని, ఈ సృష్టికే మూలం అమ్మ అని, మహిళ లేనిదే మనుగడ లేదన్నారు. దివంగత ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు మహిళలకు భూమిలో సమానత్వం కోసం చట్టం తీసుకురావడం జరిగింది అన్నారు. పొదుపు సంఘాలు ఏర్పాటు చేసి మహిళలు అభివృద్ధి చెందేలా కృషి చేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కే దక్కిందన్నారు. రాజకీయాలలో కూడా మహిళలకు రిజర్వేషన్లు ఏర్పాటు చేసి రాజకీయంగా ఎదిగేలా చేయడం జరుగుతుంది. నారా చంద్రబాబు నాయుడు మ్యానిఫెస్టోలో మహిళకు అత్యంత ప్రాధాన్యతను ఇవ్వడం జరిగిందన్నారు. పాఠశాల వెళ్లే ప్రతి విద్యార్థికి తల్లికి వందనం కచ్చితంగా అమలు చేస్తామని, ఉచితంగా మూడు సిలిండర్లు ఇవ్వడం జరుగుతుందని శేషు సంక్షేమ శాఖకు చెందిన అంగన్వాడీ కార్యకర్త మిరియాల శిరీషను ఎమ్మెల్యేగా, రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత తదితర మహిళలకు సమానత్వం కల్పించిన ఘనత చంద్రబాబుకి దక్కింది అన్నారు. అనంతరం స్వయంసహాయక సంఘాలకు మంజూరైన 16కోట్ల 33లక్షల రూపాయల చెక్కును పంపిణీ చేశారు.వివిధ రంగాలలో స్వయంశక్తితో ఎదుగుతున్న మహిళలను సన్మానించడం జరిగినది. మహిళలతో కలిసి కేక్ కట్ చేయడంతో పాటు పలువురు మహిళలను పూలమాలవేసి శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రబ్బాని తాసిల్దార్ శ్రీనివాసులు మున్సిపల్ కమిషనర్ ఎస్ .బేబీ కౌన్సిలర్లు జాకీర్ హుస్సేన్ భాస్కర్ రెడ్డి మాజీ కౌన్సిలర్ ముత్తుజావలి మందాడి వాణి మండల కన్వీనర్ పి మహేశ్వర్ రెడ్డి ఆర్టు శీను ఏ సిడిపిఓ మెక్మాధికారి శాంతకుమారి టిడిపి సోషల్. తదితరులు పాల్గొన్నారు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, కౌన్సిలర్లు, నాయకులు, వివిధ రంగాలకు చెందిన మహిళలు తదితరులు పాల్గొన్నారు.





## ఎస్సీ వర్గీకరణ అంతం ... మాల ల పంతం.... మాల మహానాడు .

**నందికొట్కూరు ,(ఉత్తేజిత ప్రతినిధి) మార్చి: 8 :**



ఎస్సీ వర్గీకరణ 2021 జనాభా లెక్కల ప్రకారం శాస్త్రీయంగా కులగణన చేయలేదని ,ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధమని మాల మహానాడు నాయకులు అన్నారు. పట్టణంలోని స్థానిక మాల మహానాడు కార్యాలయంలో ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాల మహానాడు ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓట్ల కోసం సీట్ల కోసం దళిత వర్గాల మధ్య చిచ్చుపెట్టి, అగ్రవర్ణల వారు అధికార పీఠం చేసుకుంటున్నారని. దళితులను రాజ్యాధికారానికి దూరం చేస్తున్న దూరం చేస్తున్నారన్నారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాల మహానాడు సీనియర్ నాయకులు, రాజు,అచ్చన్న శివన్న,నగేష్ మాట్లాడుతూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణ చేసి మాల మాదిగల మధ్య చిచ్చు పెడుతూ రాజకీయాలు చేస్తున్నాయి.1996లో తెలుగుదేశం ప్రభుత్వం హాయంలో ఎస్సీ వర్గీకరణ పై రామచంద్ర రాజు కమిషన్ ఏర్పాటు చేయడం జరిగింది. ఆ కమిషన్ ప్రభుత్వానికి అనుకూలంగా సమర్పించింది. అదేవిధంగా 2004-05 సంవత్సరంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో ఎస్సీ వర్గీకరణ పై ఉషా మెహ్రా కమిషన్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కమిటీ కూడా తన నివేదికను ప్రభుత్వానికి సమర్పించడం జరిగింది. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం 2011 జనాభా లెక్కల ఆధారంగా వర్గీకరణ చేయాలని విశ్వ ప్రయత్నాలు చేస్తుందని తెలిపారు.రాజ్యాంగంలోని ఆర్టికల్ 341 సవరణ చేయకుండా పార్లమెంట్లో ఆమోదం పొందకుండా, రాష్ట్ర ప్రభుత్వం కేవలం సుప్రీంకోర్టు తీర్పు ఆధారంగానే ముందుకు వెళుతుంది. ఈ తీర్పు రాజ్యాంగ విరుద్ధం. రాజ్యాంగం ప్రకారం ఎస్సీ వర్గీకరణ చేయడం రాజ్యాంగ విరుద్ధమన్నారు.నంద్యాల జిల్లాలో మాలలు ఎక్కువ శాతం కాబట్టి, మాలలకు ఎమ్మెల్సీ టికెట్ ఇవ్వాలని మాల మహానాడు నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు అశోక రత్నం సార్, డాక్టర్ వెంకటేష్,అంకన్న, అబ్రహం, బాలస్వామి, సునీల్, ఎర్రన్న, చిన్న మల్లయ్య, యాట ఓబులేసు, తమ్మడపల్లె ఏసేపు నాగరాజు, చరణ్, విల్సన్, ఫ్రాన్సిస్, లాలు ప్రసాద్ అయ్యన్న, మనోహర్, నాగేంద్ర, కుమార్, లాజరేసు, శ్రీనివాసులు, బచ్చాలు,రాజు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీవారికి హైదరాబాద్ భక్తుడి భారీ విరాళం..

తిరుమల శ్రీవారికి మరోసారి భారీ విరాళం అందింది. హైదరాబాద్‌కు చెందిన భక్తుడు ఎస్వీ ప్రాణదానం ట్రస్టుకు భారీ విరాళం అందించారు. శ్రీనివాసులు రెడ్డి అనే భక్తుడు ఎస్వీ ప్రాణదానం ట్రస్టుకు రూ.10 లక్షలు విరాళం అందించారు. గతంలోనూ ఈయన టీటీడీకి విరాళాలు అందించారు. గతంలో 30 లక్షల వరకూ విరాళాలు సమర్పించగా.. తాజాగా అందించిన మొత్తంతో కలిపి ఇప్పటి వరకూ టీటీడీకి రూ.40 లక్షలు విరాళం అందించారు శ్రీనివాసులు రెడ్డి. ఈ నేపథ్యంలో టీటీడీ ఏఈవో వెంకయ్య చౌదరి ఆయనను అభినందించారు.

తిరుమల తిరుపతి దేవస్థానానికి మరోసారి భారీ విరాళం అందింది. టీటీడీ ఆధ్వర్యంలోని ఎస్వీ ప్రాణదానం ట్రస్ట్‌కు హైదరాబాద్ భక్తుడు రూ.10 లక్షలు విరాళంగా సమర్పించారు. హైదరాబాద్‌కు చెందిన శ్రీనివాసులు రెడ్డి అనే భక్తుడు టీటీడీ ఎస్వీ ప్రాణదానం ట్రస్ట్ కు రూ.10 లక్షల విరాళాన్ని సోమవారం అందించారు. ఈ మేరకు విరాళం తాలూకా డీడీని సోమవారం టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరిని కలిసి అందజేశారు. శ్రీనివాసులు రెడ్డి గతంలోనూ టీటీడీకి అనేకసార్లు విరాళాలు అందించారు. టీటీడీలోని వివిధ పథకాలకు రూ. 30 లక్షలను విరాళంగా అందజేసినట్లు టీటీడీ వర్గాలు తెలిపాయి. తాజాగా ఎస్వీ ప్రాణదానం ట్రస్టుకు ఇచ్చిన రూ.10 లక్షలతో కలిపి ఇప్పటి వరకూ శ్రీవారికి రూ. 40 లక్షలు అందించారని తెలిపాయి. ఈ సందర్భంగా దాత శ్రీనివాసులు రెడ్డిని టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి అభినందించారు.

మరోవైపు హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లో కొలువైన వెంకటేశ్వర, మహాగణపతి ఆలయాల 5వ వార్షిక బ్రహ్మోత్సవాలు ఈ నెలాఖర్లో జరగనున్నాయి. ఫిబ్రవరి 25 నుంచి మార్చి 7 వరక వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నారు. ఫిబ్రవరి 25న సేనాధిపతి ఉత్సవం, అంకురార్పణ జరగనున్నాయి. ఫిబ్రవరి 26న ధ్వజారోహణం, రాత్రి పెద్దశేష వాహనం నిర్వహిస్తారు. మార్చి 6వ తేదీన చక్రస్నానం, రాత్రి నిర్వహించే ధ్వజావరోహణంతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి. మార్చి 7న సాయంత్రం 3-5 గం.ల మధ్యన పుష్పయాగం నిర్వహిస్తారని టీటీడీ ఓ ప్రకటనలో తెలిపింది.

## మాజీ ఎమ్మెల్యేను బయటకు పంపాల్సిందే..

పల్నాడు జిల్లా వైఎస్సార్‌సీపీలోల విచిత్రమైన రాజకీయం నడుస్తోంది. ఏపీ ఎన్నికల్లో ఓటమి తర్వాత వైఎస్సార్‌సీపీ నుంచి ముఖ్య నేతలు ఒక్కొక్కరిగా బయటకు వెళ్తున్నారు.. కూటమి పార్టీల్లో చేరుతున్నారు. అయితే సీన్ రివర్స్ అన్నట్లు పల్నాడు జిల్లాలో మాత్రం.. వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు మాజీ ఎమ్మెల్యే మాకొద్దు బాబోయ్ అంటున్నారు. ఆయన్ను సాగనంపాలంటూ అధిష్టానం పెద్దల్ని కలుస్తున్నారు. ఇటీవల సజ్జల రామకృష్ణారెడ్డిని కలిసి ఆయనపై ఫిర్యాదు చేశారు. తాజాగా పార్టీ ఎంపీ, సీనియర్ నే వైవీ సుబ్బారెడ్డిని కలిసి మాజీ ఎమ్మెల్యేను తప్పించాలని కోరారు.

పల్నాడు జిల్లా వినుకొండ నియోజకవర్గం వైఎస్సార్ సీపీలో విభేదాలు భగ్గుమన్నాయి. మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడి తీరుపై సొంత పార్టీ కేడర్ భగ్గుమం టోంది. తాజాగా వీరందతా పార్టీ ముఖ్య నేత వైవీ సుబ్బారెడ్డిని తాడేపల్లిలో కలిశారు. 'బొల్లాతో కలిసి నడవలేం.. వేరే ఎవరినైనా బాధ్యుడిగా నియమించండి. పార్టీ కార్యాలయం ఆయన ఇంట్లో ఉన్నందున మము వేరేచోట ఏర్పాటు చేస్తాము' అని బొల్లా వ్యతిరేక వర్గం ఫిర్యాదు చేసింది. వినుకొండ వెళ్లిన 80 మందితో సుబ్బారెడ్డి సుమారు అరగంట సమావేశం అయ్యారు. 'తొందరపడొద్దు.. కొద్దికాలం వేచి ఉండండి. పదేళ్లుగా పార్టీలో ఉన్న సీనియర్ నాయకుడు కనుక బొల్లాతో చర్చిస్తాం' అని సుబ్బారెడ్డి వారికి సూచించారు.

ఇటీవల మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు వ్యతిరేక వర్గానికి చెందిన సుమారు వంద మంది కేడర్ తాడేపల్లిలో వైఎస్సార్‌సీపీ ముఖ్య నేత సజ్జల రామకృష్ణారెడ్డిని కలిశారు. 'ఆయనకు సహకరించే ప్రసక్తే లేదు.. మమ్మల్ని తిడుతూ అవమానిస్తున్నారు. నియోజకవర్గ ఇంఛార్జ్ బాధ్యతలు సీనియర్ నాయకుడు, మార్కెట్‌యార్డు మాజీ ఛైర్మన్ చుండూరి వెంకటేశ్వర్లుకు అప్పగించాలని' కోరారట. కొంతకాలంగా వినుకొండ మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు తీరుపై సొంత పార్టీ కేడర్ అసంతృప్తిగా ఉంది. ఆయన్ను ఇంఛార్జ్ బాధ్యతల నుంచి తప్పించాలని వారు కోరుతున్నారు.. కొత్తవారిని ఆ స్థానంలో నియమించాలి అంటున్నారు.

# వైసీపీ కండువా వేసుకోవడానికి ఇష్టపడరా..?

**సభ నుంచి బయటకు వెళ్లే విషయంలో బొత్స, జగన్ మధ్య చర్చ జరిగింది. అలాగే సభ నుంచి వాకౌట్ చేసే సమయంలో జగన్, బొత్స మెడలో కండువాలు కూడా ఉన్నాయి. అయితే ఆ వీడియోను తప్పుదోవ పట్టించేలా బొత్స, జగన్‌లు పార్టీ కండువాలు మెడలో వేసుకోవడానికి ఇష్టపడరని.. బొత్సపై జగన్ ఒత్తిడి చేసి సభ నుంచి బయటకు తీసుకొచ్చారని ప్రచారం జరుగుతోంది.**



ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల తొలిరోజు గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగం చేశారు. అయితే ఈ ప్రసంగానికి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అడ్డుతగిలారు. ఆ తర్వాత అందరూ వాకౌట్ చేసి బయటకు వెళ్లారు. అయితే జగన్, ఆ పక్కనే ఉన్న బొత్సకు పార్టీ (వైఎస్సార్‌సీపీ) కండువా వేసుకోవడం ఇష్టం లేదంటూ వీడియో ఒకటి వైరల్ అయ్యింది. నిజంగానే జగన్, బొత్సకు పార్టీ కండువా వేసుకోవడం ఇష్టం లేదా తెలుసుకుందాం..

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం అయ్యాయి. తొలిరోజు ఉభయసభలను ఉద్దేశించి గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగించారు. వెంటనే వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు గవర్నర్ ప్రసంగానికి అడ్డు తగులుతూ నినాదాలు చేశారు. ఐదు నిమిషాలు నినాదాలు చేసిన అనంతరం వైఎస్ జగన్ సహా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు బయటకు వెళ్లిపోయారు. ఆ తర్వాత అసెంబ్లీలో గవర్నర్ తన ప్రసంగాన్ని కొనసాగించి ముగించారు.. సభ మంగళవారానికి వాయిదా పడింది. అయితే వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు వాకౌట్ సమయంలో వీడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారు. ఎమ్మెల్సీ బొత్సను జగన్ సభ నుంచి బయటకు వెళదామంటూ ఒత్తిడి చేశారని అందులో ప్రస్తావించారు. బొత్స వద్దంటున్నా జగన్ వస్తావా రావా అని ఒత్తిడి చేసినట్లు ప్రచారం జరుగుతోంది. మరి నిజంగానే జగన్ బొత్సపై ఒత్తిడి తెచ్చారా.. మెడలో పార్టీ కండువా వేసుకోవడానికి కూడా ఇష్టపడలేదా?.. అసలు ఏం జరిగిందో తెలుసుకుందాం..

'బొత్సా వద్దని నిలువరిస్తున్నా.. వస్తావా.. రావా.. అని చెడగొట్టి.. పోదాం పద అటెండెన్స్ వేసుకొన్నాం కదా అని, 2 నిమిషాల్లోనే అసెంబ్లీకి బంక్ కొట్టేశాడు జగన్.. పార్టీ కండువా వేసుకోడానికి కూడా బొత్సా ఇష్టపడనట్లున్నాడు. జగన్ లెక్కన పార్టీ పట్ల నిర్లక్ష్యంతో వచ్చాడు.' అంటూ వీడియోను వైరల్ చేస్తున్నారు. ఆ వైరల్ పోస్ట్ ఇక్కడ, ఇక్కడ, ఇక్కడ గమనించొచ్చు.


సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఈ వీడియోలో క్లెయిమ్ చేసినట్లుగా జగన్, బొత్సలు పార్టీ కండువాను మెడలో వేసుకోవడానికి ఇష్టపడరు అనే వాదనలో నిజం తేలింది. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో గవర్నర్ ప్రసంగం సందర్భంలో వైఎస్సార్‌సీపీ వాకౌట్ చేసింది. ఆ సమయంలో సభ నుంచి బయటకు వెళ్లే విషయంలో బొత్స, జగన్ మధ్య చర్చ జరిగింది. అలాగే సభ నుంచి వాకౌట్ చేసే సమయంలో జగన్, బొత్స మెడలో కండువాలు కూడా ఉన్నాయి. అయితే ఆ వీడియోను తప్పుదోవ పట్టించేలా బొత్స, జగన్‌లు పార్టీ కండువాలు మెడలో వేసుకోవడానికి ఇష్టపడరని.. బొత్సపై జగన్ ఒత్తిడి చేసి సభ నుంచి బయటకు తీసుకొచ్చారని ప్రచారం జరుగుతోంది.

కానీ వాస్తవానికి.. ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో గవర్నర్ ప్రసంగించారు.. అయితే వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు గవర్నర్ ప్రసంగానికి అడ్డు తగిలారు. పోడియం దగ్గరకు వెళ్లి నినాదాలు చేశారు.. కానీ వైఎస్సార్‌సీపీ ఫ్లోర్ లీడర్ జగన్, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ మాత్రం వారి స్థానాల్లో నిలబడ్డారు. ఆ సమయంలో ఇద్దరు సభ నుంచి వాకౌట్‌గా వెళ్లే సమయంలో చర్చించుకున్నారు.. బయటకు వెళదామని జగన్ చెప్ప జగన్, బొత్స సహా వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల మెడలో కండువాలు కూడా స్పష్టంగా ఉన్నాయి.

'ప్రధాన ప్రతిపక్ష హెూదాని డిమాండ్ చేస్తూ అసెంబ్లీ నుంచి వైయస్ఆర్ సీపీ బాయ్ కాట్. గవర్నర్ ప్రసంగాన్ని కూడా బాయ్ కాట్ చేసి అసెంబ్లీ నుంచి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి బయటికి వచ్చిన వైయస్ జగన్ గారు' అంటూ వైఎస్సార్‌సీపీ అధికారిక ఎక్స్ (ట్విట్టర్) అకౌంట్ నుంచి ట్వీట్ చేసింది. అంటే బొత్స, జగన్ మధ్య సంభాషణ తర్వాత అందరూ కలిసి వాకౌట్ చేసి సభ నుంచి బయటకు వచ్చారు. కానీ కొందరు మాత్రం బొత్స వద్దని వారిస్తున్న జగన్ మాత్రం పోదాం పదా అంటూ ఆయనపై ఒత్తిడి తెచ్చినట్లుగా ప్రచారం చేస్తున్నారని తేలింది. అలాగే బొత్స, జగన్ మెడలో పార్టీ కండువాలు కూడా ఉన్నాయి. సభలో జగన్, బొత్స మాట్లాడుకోవడం.. ఆ తర్వాత వాకౌట్ చేసి బయటకు రావడం.. జగన్, బొత్స సత్యనారాయణ మెడలో వైఎస్సార్‌సీపీ కండువాలు ఉన్న వీడియోలను కొందరు ట్వీట్ (ట్వీట్ 1, ట్వీట్ 2, ట్వీట్ 3) చేశారు

'బొత్సా వద్దని నిలువరిస్తున్నా.. వస్తావా.. రావా.. అని చెడగొట్టి.. పదాం పద అటెండెన్స్ వేసుకొన్నాం కదా అని, 2 నిమిషాల్లోనే అసెంబ్లీకి బంక్ కొట్టేశాడు జగన్. పార్టీ కండువా వేసుకోడానికి కూడా బొత్సా ఇష్టపడనట్లున్నాడు. జగన్ లెక్కన పార్టీ పట్ల నిర్లక్ష్యంతో వచ్చాడు.' అంటూ సోషల్ మీడియాలో వీడియోను తప్పుదోవ పట్టించేలా ప్రచారం చేస్తున్నారు. వాస్తవానికి వైరల్ వీడియోలో జగన్, బొత్సల మధ్య అసెంబ్లీ నుంచి వాకౌట్ చేయడంపై సంభాషణ జరిగింది.. ఆ తర్వాత సభ నుంచి బయటకు వచ్చారు.. బొత్స, జగన్ మెడలో వైఎస్సార్‌సీపీ కండువాలు కూడా ఉన్నాయి.

# మోగిన ఎన్నికల నగారా.. మార్చి 20న పోలింగ్..






గ్రాడ్యుయేట్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ముగియకముందే.. ఏపీలో మరో ఎన్నికల నగారా మోగింది. ఏపీలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. ఐదు ఎమ్మెల్సీ స్థానాల కోసం కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. మార్చి 3వ తేదీ నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు. మార్చి 20న పోలింగ్, అదే రోజు కౌటింగ్ నిర్వహించనున్నారు. మరోవైపు ఐదు స్థానాలు కూటమికే దక్కే అవకాశాలు ఉండటంతో, కూటమిలో ఆశావహుల సంఖ్య ఎక్కువగా ఉంది. నాగబాబును మంత్రిని చేస్తామని హామీ ఇచ్చిన నేపథ్యంలో ఎమ్మెల్యే కోటా కింద ఎమ్మెల్సీగా చేసి ఆ తర్వాత మంత్రిని చేస్తారనే వార్తలు వస్తున్నాయి.

ఆంధ్రప్రదేశ్‌లో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలకు రంగం సిద్ధమైంది. ప్రస్తుతం ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీలుగా ఉన్న ఐదుగురు సభ్యుల పదవీకాలం మార్చి 29లోగా ముగియనుంది. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలకు ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. మార్చి 3వ తేదీన ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానుంది. మార్చి 20వ తేదీన పోలింగ్ నిర్వహిస్తారు. అదే రోజు సాయంత్రం కౌంటింగ్ ఉంటుంది. ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీలుగా ఎన్నికైన జంగా కృష్ణమూర్తి, రామారావు, అశోక్ బాబు, యనమల రామకృష్ణుడు, తిరుమల నాయుడు పదవీ కాలం మార్చి 29తో ముగియనుంది. ఈ నేపథ్యంలోనే ఎన్నికలు నిర్వహిస్తున్నారు. మరోవైపు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో సంఖ్యాబలం దృష్ట్యా ఎన్నికలు జరగనున్న ఐదు ఎమ్మెల్సీ స్థానాలు కూడా ఎన్డీఏ కూటమి ఖాతాలో చేరే అవకాశం ఉంది. అయితే ఎన్డీఏ కూటమిలోని టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీలు ఈ ఐదు సీట్లు ఎలా పంచుకుంటాయనేదీ ఆసక్తికరంగా మారింది. బీజేపీ కూడా ఎమ్మెల్సీ స్థానం కోరుతుందా.. లేక టీడీపీ, జనసేన పార్టీలకు వదిలేస్తుందా అనేది చూడాల్సి ఉంది.


మరోవైపు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ పదవుల కోసం కూటమిలో ఆశావహుల సంఖ్య అధికంగా ఉంది. పిఠాపురం అసెంబ్లీ నియోజకవర్గం స్థానాన్ని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కోసం త్యాగం చేసిన ఎస్వీఎస్ఎన్ వర్మ, మైలవరం సీటును వదులు కున్న దేవినేని ఉమామహేశ్వరరావు సహా గత ఎన్నికల సమయంలో సీట్లు వదులుకున్న నేతలు, అవకాశం రాని లీడర్లు ఎమ్మెల్సీ పదవుల కోసం ఆసక్తి చూపుతున్నట్లు సమా చారం. ఎస్వీఎస్ఎన్ వర్మకు.. ఎన్నికల సమయంలోనే ఎమ్మెల్సీగా అవకాశం ఇస్తామని స్వయానా చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చా రు. మరోవైపు సీనియర్ నేత అయిన దేవినేని ఉమామహేశ్వరరావును కూడా ఎమ్మెల్సీని చేసి గౌరవించాలని టీడీపీ శ్రేణుల కోరిక.

టీడీపీలో ఇలా ఉంటే జనసేన నుంచి పవన్ కళ్యాణ్ సోదరుడు, జనసేన ప్రధాన కార్యదర్శి నాగబాబుకు ఎమ్మెల్సీ అవకాశం ఇస్తారా అనేది ఆసక్తికరంగా మారింది. నాగబాబును మంత్రివర్గంలోకి తీసుకుంటామని తెలుగుదేశం పార్టీ కొన్నిరోజుల కిందట ప్రకటించిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గంలో ఒక్క స్థానం ఖాళీగా ఉండగా.. ఆ స్థానాన్ని జనసేనకు కేటాయించినట్లు, నాగబాబుతో భర్తీ చేయనున్నట్లు తెలిపింది. ఈ నేపథ్యంలో నాగబాబును ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీని చేసి ఆ తర్వాత మంత్రిని చేస్తారనే వార్తలు వస్తున్నాయి. ఇక ఎమ్మెల్సీలుగా పదవి కాలం ముగియనున్న యనమల రామకృష్ణుడు, అశోక్ బాబు, జంగా కృష్ణమూర్తి వంటి నేతలు మరోసారి అవకాశం కోరుతున్నట్లు తెలుస్తోంది.

## కొత్తగా మరో ఫ్లైఓవర్..

ఏపీకి కేంద్రం మరో శుభవార్త వినిపించింది. కొత్తగా మరో ఫ్లైఓవర్ నిర్మాణానికి ఆమోదం తెలిపింది. రాజమండ్రిలోని దివాన్ చెరువు వద్ద ఫ్లైఓవర్ నిర్మాణానికి కేంద్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ఆమోదం తెలిపారు, రూ.327 కోట్ల రూపాయల వ్యయంతో 2.55 కిలోమీటర్ల పొడవుతో ఈ ఫ్లైఓవర్ నిర్మించనున్నట్లు తెలిసింది. దీంతో కాకినాడ, విశాఖపట్నం వెళ్లేవారికి ఉపయోగ కరంగా ఉండనుంది. మరోవైపు ఈ ప్రాంత వాసుల కోరిక మేరకు ఫ్లైఓవర్ నిర్మాణానికి ఆమోదం తెలిపినందుకు రాజమండ్రి ఎంపీ, ఏపీ బీజేపీ చీఫ్ దగ్గుబాటి పురందేశ్వరి కేంద్రానికి ధన్యవాదాలు తెలియజేశారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేంద్రం మరో శు భవార్త వినిపించింది. మరో కొత్త ఫ్లైఓవర్ నిర్మాణానికి ఆమోదం తెలిపింది. ఆంధ్రప్రదేశ్‌లో రహదారులు, మౌలిక సదుపాయాల నిర్మాణానికి ప్రోత్సాహం అందిస్తున్న కేంద్ర ప్రభుత్వం.. ఈ క్రమంలోనే మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాజమహేంద్రవరం శివార్లలో ఉన్న దివాన్ చెరువు వద్ద ఫ్లైఓవర్ నిర్మాణానికి కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దివాన్ చెరువు వద్ద 2.55 కిలోమీటర్ల పొడవైన ఫ్లైఓవర్ నిర్మాణా



నికి ఆమోదం తెలిపింది. ఈ ప్రాంతవాసులు ఈ ప్రాజెక్టు కోసం ఎన్నో రోజుల నుంచి ఎదురు చూస్తుండగా.. ఎట్టకేలకు కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ఆమోదం తెలిపారు. ఈ ఫ్లైఓవర్ పూర్తి అయితే 16వ నంబర్ జాతీయ రహదారి, నేషనల్ హైవే 216 మధ్య అను సంధానం పెరుగుతుందని అధికారులు చెప్తున్నారు. అలాగే రద్దీ తగ్గుతుందని, రోడ్డు భద్రతను మెరుగుపరుస్తుందని చెప్తున్నారు.

రాజమండ్రి ఎంపీ, ఏపీ బీజేపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి ప్రత్యేక చొరవ తీసుకోవటంతో కేంద్రం నుంచి ఆమోదం లభించింది. దివాన్ చెరువు జంక్షన్ వద్ద వాహనాల రద్దీ, వరుస ప్రమాదాల నేపథ్యంలో ఫ్లైఓవర్ ఏర్పాటు చేస్తే బాగుంటుందని దగ్గుబాటి పురందేశ్వరి గత కొంతకాలంగా కోరుతున్నారు. ఎట్టకేలకు దివాన్ చెరువు వద్ద ఫ్లైఓవర్ నిర్మాణానికి కేంద్రం అంగీకరించింది. మరోవైపు సమీప గ్రామాల నుంచి అధిక సంఖ్యలో ప్రజలు నిత్యం ఇక్కడి నుంచి కాకినాడ, విశాఖపట్నం ప్రాంతాలకు రాకపోకలు సాగిస్తుంటారు. పాదచారులతో పాటుగా వాహనాల సంఖ్య పెరగడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో ఫ్లైఓవర్ నిర్మాణం చేపట్టనున్నారు. రూ.327 కోట్ల ఖర్చుతో 2.55 కిలోమీటర్ల పొడవుతో ఈ ఫ్లైఓవర్ నిర్మించను న్నట్లు సమాచారం. అలాగే దివాన్ చెరువు జంక్షన్, గామన్ బ్రిడ్జి జంక్షన్, పండ్ల మార్కెట్ వంటి ముఖ్యమైన ప్రదేశాలను లింక్ చేస్తూ ఈ ఫ్లైఓవర్ నిర్మాణం జరగనున్నట్లు తెలిసింది. త్వరలోనే ఫ్లైఓవర్ నిర్మాణ పనులు మొదలుపెట్టనున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వానికి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ ఫ్లైఓవర్ పూర్తి అయితే ట్రాఫిక్ సమస్యలు తీరటంతో పాటుగా రహదారి భద్రత మెరుగుపడుతుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.

# నాలుగు అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలకు రెడీనా..



వైఎస్సార్‌సీపీకి ప్రతిపక్ష హెూదా, వైఎస్ జగన్‌కు ప్రతిపక్ష నేత హెూదా ఇస్తే అసెంబ్లీలో చంద్రబాబుకు సినిమా చూపిస్తారనే భయం అంటూ సెటైర్లు పేల్చారు అవినాష్ రెడ్డి. ప్రతిపక్ష హెూదా ఇస్తే అసెంబ్లీలో మాట్లాడేందుకు, ప్రజల పక్షాన మాట్లాడే సమయం, వీలు ఉంటుందన్నారు. జగన్ అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పలేక ప్రతిపక్ష హెూదా ఇవ్వడం లేదని ధ్వజమెత్తారు. వైఎస్ జగన్ ఉప ఎన్నికలకు భయపడుతున్నారంటున్నారని.. కూటమి గాలిలో కూడా జగన్ 65వేలపైన మెజార్టీతో విజయం సాధించారన్నారు.

కూటమి ప్రభుత్వానికి దమ్ముంటే.. సూపర్ సిక్స్ పథకాలపై రెఫరండంగా.. కుప్పం, మంగళగిరి, పిఠాపురం ఉపఎన్నికలకు వెళ్లే ధైర్యం ఉందా అంటూ అవినాషర్ రెడ్డి సవాల్ చేశారు. కాకమ్మ కబుర్లు, దద్దమ్మ మాటలు కాదని.. దమ్ముంటే కుప్పం, మంగళగిరి, పిఠాపురం, పులివెందుల ఉప ఎన్నికలకు రావాలి అంటూ ఛాలెంజ్ విసిరారు. తన సవాల్ స్వీకరించి ఈ నాలుగు స్థానాల్లో ఉప ఎన్నికలకు సిద్ధమా అన్నారు. ఉప ఎన్నికలకు వస్తే ప్రజలు ఎలాంటి తీర్పు ఇస్తారో చూద్దామన్నారు. కూటమి ప్రభుత్వం జగన్‌ను అవమానిస్తున్నామని అనుకుంటుందని.. కానీ వారు ప్రజలనే అవమానిస్తున్నామన్న విషయాన్ని మర్చిపోతున్నారు అన్నారు. ఇదిలా ఉంటే కూటమి నేతల వాదన మరోలా ఉంది.. ప్రతిపక్ష హెూదా కావాలంటే జగన్ జర్మనీ వెళ్లాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఎద్దేవా చేశారు. ప్రతిపక్ష హెూదా తానో, చంద్రబాబో ఇచ్చేది కాదు.. జగన్‌కు ప్రజలే ఆ హెూదా ఇవ్వలేదన్నారు. ఈ ఐదేళ్లూ వారికి ప్రతిపక్ష హెూదా రాదన్నారు. 11 సీట్లు ఉన్న వైఎస్సార్సీపీ ఆ హెూదా ఎలా వస్తుందని.. జనసేన పార్టీ కంటే ఒక్క సీటు ఎక్కువ వచ్చినా ప్రతిపక్ష హెూదా వచ్చేదన్నారు. ఓట్ల శాతం ప్రకారం ప్రతిపక్ష హెూదా కావాలంటే జగన్ జర్మనీ వెళ్లాలన్నారు. హెూదా ఇస్తేనే అసెంబ్లీకి వస్తాం, లేకపోతే ప్రసంగాలను అడ్డుకుంటామనడం సరైన పద్ధతి కాదన్నారు పవన్ కళ్యాణ్. అయితే అసెంబ్లీలో ప్రతిపక్ష హెూదా దక్కాలంటే ఆ పార్టీకి కనీసం 10 శాతం సభ్యులు ఉండాల్సిందేనని రూల్స్ తెరపైకి తెస్తోంది కూటమి ప్రభుత్వం. అసెంబ్లీ 18 సీట్లు దక్కిన పార్టీలకే ప్రధాన ప్రతిపక్ష హెూదా లభిస్తుందని కూటమి నేతలు చెబుతున్నారు. వైఎస్సార్‌సీపీకి 11 సీట్లే వచ్చాయని.. అలాంటప్పుడు వైఎస్సార్‌సీపీకి ప్రతిపక్ష హెూదా ఎలా వస్తుందని ప్రశ్నిస్తున్నారు. వైఎస్సార్‌సీపీ మాత్రం తమకు ప్రతిపక్ష హెూదా ఇవ్వాలని పట్టుబడుతోంది. 40 శాతం ఓట్లు వచ్చిన పార్టీని శాసనసభలో ప్రతిపక్షంగా, ఆ పార్టీ నాయకుడిని ప్రతిపక్ష నేతగా గుర్తించరా? అంటూ ప్రశ్నిస్తున్నారు.

# మందులు వాడినా దగ్గు తగ్గట్లేదా.. ఈ విటమిన్ లోపం కావచ్చు..!



ఎన్ని జలుబు, దగ్గు వదల్లేదా..? ఎన్ని మందులు వాడినా, రెమిడీస్ ఫాలో అయినా దగ్గు నుంచి ఉపశమన దొరకట్లేదా..? దగ్గు వల్ల ఒళ్లు నొప్పులు, అలసట కూడా ఇబ్బంది పెడుతున్నాయా..? మీ సమాధానం అవును అయితే.. మీరు దీర్ఘకాలిక దగ్గుతో బాధపడున్నారని అర్థం. క్రానిక్ కఫ్‌కు విటమిన్ బి12 లోపం కావచ్చు. విటమిన్ బి12 ను కో బాలమిన్ అని కూడా పిలుస్తారు. ఇది నీటిలో కరిగే విటమిన్, ఇది చెమట, మూత్రం ద్వారా శరీరం నుంచి సులభంగా బయటకు వెళ్లిపోతుంది. ఇందువల్ల ప్రజలు తరచుగా విటమిన్ బి12 లోపాన్ని ఎదుర్కొంటారని ప్రముఖ పోషకాహార నిపుణురాలు నమామి అగర్వాల్ అన్నారు. విటమిన్ బి12 లోపం కారణంగా దీర్ఘకాలిక దగ్గు సమస్య ఎదురయ్యే అవకాశం ఉంది. దగ్గుకు, విటమిన్ బి12 మధ్య ఉన్న సంబంధం గురించి నమామి అగర్వాల్ తన ఇన్‌స్టాగ్రామ్ పేజ్‌లో స్టేర్ చేశారు. విటమిన్ బి12 మెండుగా ఉండే ఆహార పదార్థాల గురించీ మనతో షేర్ చేసుకున్నారు.

విటమిన్ బి12, దీర్ఘకాలిక దగ్గుకు సంబంధం ఏమిటి.. విటమిన్ బి12 సహజంగా మన రోజువారీ ఆహారంలో లభిస్తుంది. హార్వర్డ్ స్కూల్ ఆఫ్ మెడిసిన్ కథనం ప్రకారం, ఇది కేంద్రకామ్లాల సంశ్లేషణలో, ఎర్ర రక్తకణాలు ఏర్పడడానికి, యాంటీబాడీల ఉత్పత్తికి, నాడీ కణపు మైలిన్ తొడుగు ఉత్పత్తికి ఉపయోగపడుతుంది. మెదడు, నరాల కణాల పనితీరు, అభివృద్ధిలో విటమిన్ బి12 కీలక పాత్ర పోషిస్తుంది. ది అమెరికన్ జర్నల్ ఆఫ్ క్లినికల్ న్యూట్రిషన్‌లోని ఒక అధ్యయనం ప్రకారం, దీర్ఘకాలిక దగ్గును ఇంద్రి నరాల వ్యాధి ద్వారా వర్గీకరించారు. విటమిన్ బి12 లోపం కేంద్ర నాడీ వ్యవస్థను దెబ్బతీస్తుంది, ఇది వివిధ వైకల్యాలకు దారితీస్తుంది. దీర్ఘకాలిక దగ్గును తగ్గించడానికి.. విటమిన్ బి12 రిచ్ ఫుడ్స్ తీసుకోవాలని పరిశోధకులు సూచిస్తున్నారు.?

విటమిన్ బి12 ఎంత తీసుకోవాలి.. ప్రకారం, మీ వయస్సు, ఆహారపు అలవాట్లు, వైద్య పరిస్థితి, అనేక ఇతర అంశాలపై ఆధారపడి విటమిన్ %దీ%12 తీసుకోవలసి ఉంటుంది. అయినప్పటికీ, పిల్లలకు సగటున 0.4-1.2 మైక్రోగ్రాములు తీసుకోవాలి, యువకులు 1.8 నుంచి 2.4 వరకు తీసుకోవాలి. పెద్దలు 2.4% వరకు తీసుకోవచ్చు. గర్భిణీ స్త్రీలు, పాలిచ్చే తల్లులు 2.6 నుంచి 2.8 విటమిన్ బి12 తీసుకోవలసి ఉంటుంది.





సాల్మన్.. డేటా ప్రకారం, 100-గ్రాముల సాల్మన్‌లో 3.2 విటమిన్ బి12 ఉంటుంది. అంతేకాకుండా, సాల్మన్ చేపలలో ఒమేగా -3 ఫ్యాటీ యాసిడ్స్ మెండుగా ఉంటాయి. ఇది విటమిన్ బి12 లోపాన్ని తీర్చడమే కాదు.. శరీరానికి అనేక పోషకాలను అందిస్తుంది. పెరుగులో ప్రొబయోటిక్స్ పుష్కలంగా ఉంటాయని మనకు తెలుసు, దీనిలో విటమిన్ విటమిన్ బి12 కూడా మెండుగా ఉంటుంది. డేటా ప్రకారం, 100-గ్రాముల పెరుగులో 0.8 విటమిన్ బి12 ఉంటుంది, ఇది జీవక్రియ, నరాలు, కణాల అభివృద్ధిక సహాయపడుతుంది. డేటా ప్రకారం ఒక పెద్ద ఉడికించిన గుడ్డులో 0.6 విటమిన్ బి12 ఉంటుంది. గుడ్డులో ప్రోటీన్, అత్యవసరమైన 9 అమైనో ఆమ్లాలు, బి కాంప్లెక్స్ విటమిన్లు, డి విటమిన్, విటమిన్ బీ6, విటమిన్ ఏ, ఐరన్, జింక్, కాపర్, మెగ్నీషియం వంటి పోషకాలూ అధికంగా ఉంటాయి. పప్పులలో పోషకాలు అధికంగా ఉంటాయి. విటమిన్ బి1, బి2, బి3, బి5, బి6, సి, ఇ, కె వంటి విటమిన్లు ఉంటాయి. క్యాల్షియం, ఐరన్, మెగ్నీషియం, మాంగనీస్, ఫాస్ఫరస్, పొటాషియం, సోడియం, కాపర్, ఐరన్, జింక్ వంటి ఖనిజ లవణాలు ఉంటాయి. ఇవి శరీరానికి అవసరమైన పోషకాలు అందిస్తాయి. జర్నల్ ఆఫ్ న్యూట్రిషన్‌లో ప్రచురించిన ఒక అధ్యయనం ప్రకారం శనగలు విటమిన్ బి12 ప్రధాన వనరులలో ఒకటి. నట్స్, విత్తనాలు.. మీరు మొక్క ల ఆధారి త ఆహారం తీసుకుంటే, శరీ రంలో విటమిన్ బి12 లోపాన్ని నివారించడానికి బాదం, జీడిపప్పు, పొద్దు తిరుగుడు గింజలు, నువ్వులు, అవిసె గింజలు ఆహారంలో చేర్చుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.







# మీ అందం కాపాడుకోవడానికి..

అందమైన, మృదువైన, బిగుతైన చర్మం కావాలని, మేని ప్రకాశవంతంగా మెరవాలని కోరుకోని అమ్మాయి ఉండదు. అందాన్ని రెటింపు చేసుకోవడానికి ఏవేవో క్రీమ్‌లు వాడతారు, రకరకాల బ్యూటీ ట్రీట్మెంట్స్ తీసుకుంటూ ఉంటారు. సౌందర్యాన్ని మెరుగుపరచుకోవడానికి పోషకాహారం కచ్చితంగా తీసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. చర్మ ఆరోగ్యానికి



పోషకాహారం ఎంత ముఖ్యమో.. కొన్ని ఆహారాలకూ దూరంగా ఉండటమూ అంతే ముఖ్యమని నిపుణులు చెబుతున్నారు. మీరు అందంగా ఉండటానికి.. ఎలాంటి ఆహార పదార్థాలు తీసుకోకూడదో ఈ స్టోరీలో చూద్దాం. ఉప్పు లేకపోతే.. ఆహారానికి రుచు రాదు. అయితే, ఉప్పు అతిగా తింటే.. చర్మ ఆరోగ్యానికి అంత మంచిది కాదని నిపుణులు చెబుతున్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని మితంగానే ఉప్పు తీసుకోవాలని అంటున్నారు. ప్రాసెస్ చేసిన, ప్యాకేజ్ ఫుడ్‌లో ఉప్పు ఎక్కువగా ఉంటుంది. ఈ ఆహారం తినకపోవడమే మంచిది.



కాఫీ అతిగా వద్దు.. కొంతమందికి కాఫీని అతిగా తాగుతుంటారు.. రోజుకు ఐదారు కప్పులు లేపేస్తుంటారు. అయితే, కాఫీ ఎక్కువగా తాగితే.. అందం తరిగిపోతుందని నిపుణులు అంటున్నారు. కాఫీలో కెఫిన్ ఎక్కువగా ఉంటుంది.. దీనివల్ల శరీరం డీహైడ్రేషన్‌కు గురవుతుంది. దీంతో చర్మం నిగారింపు కోల్పోతుంది. దీనివల్ల చిన్నతనంలోనే వయసు పైబడిన ఛాయలు చర్మంపై కనిపిస్తాయి. మీ అందాన్ని రక్షించుకోవడానికి..కాఫీ మితంగా తాగడం మేలు.?



చాక్లెట్స్ వద్దు.. అమ్మాయిలు చాక్లెట్స్ అంటే ఎంతో ఇష్టపడుతుంటారు. అయితే చాక్లెట్స్ ఎక్కువగా తింటే.. శరీరంలో చక్కెర శాతం పెరిగితే చిన్నవయస్సులోనే చర్మంపై ముడతలు గీతలు ఏర్పడతాయి. దీన్ని దృష్టిలో ఉంచుకుని.. చక్లెట్స్ తక్కువగా తినండి. అలాగే స్వీట్స్ కూడా మితంగా తీసుకోండి.



ఈ ఆహారం వద్దు.. గ్లైసెమిక్ ఇండెక్స్ ఎక్కువగా ఉండే ఆహారం అధికంగా తింటే.. మొటిమల సమస్య వచ్చే అవకాశం ఉందని ఓ అధ్యయనంలో వెల్లడైంది. మీరు మొటిమల సమస్యను నివారించడానికి.. పాస్తా, కేక్స్, వైట్ బ్రెడ్ వంటి ఆహారానికి మితంగా తినండి.

# ఉప్పు ఎక్కువైతే...

వంటల్లో అన్ని వేసి చూడు.. నన్ను వేసి చూడు.. ఇలా ఉప్పు అంటుందట. అవును వండినప్పుడు ఉప్పు ఎక్కువైనా, తక్కువైనా వాటిని తినడానికి అంతగా ఇష్టపడరు. ఉప్పు సరిగ్గా ఉండాలి. అయితే, అనుకోకుండా ఒక్కోసారి ఉప్పు ఎక్కువవుతుంది. అప్పుడు కొన్ని టిప్స్ పాటిస్తే ఉప్పు నార్మల్ అవుతుంది. అవేంటో తెలుసుకోండి.

ఉల్లిపాయ, టమాటలు.. మీ కూరల్లో ఉప్పు ఎక్కువగా ఉంటే ఉల్లిపాయ, టమాటల్ని కొద్దిగా ఉడికించి మిక్సీ పట్టి ఆ పేస్ట్‌ని కూరలో వేసి ఉడికించండి. అయితే, వీటి పచ్చి వాసన పోయే వరకూ కూరల్ని మరిగించండి. దీని వల్ల కూరలకి ఎక్స్‌ట్రా టేస్ట్ యాడ్ అవుతుంది.

కొబ్బరిపాలు.. కొబ్బరిపాలు కూరల్లో, వంటల్లో కలిపితే రుచి రావడమే కాదు, ఉప్పు కూడా తగ్గుతుంది. కాబట్టి, కొబ్బరి నుంచి పాలు తీసి ఉప్పు ఎక్కువైన వంటలో వేసి సిమ్‌లో ఉడికించండి. అయితే, కొబ్బరిపాలు చిక్కగా ఉండేలా చూసుకోండి. ఒకవేళ నీరు కలిపితే ఎక్కువసేపు ఉడికించండి.









గోధుమ పిండి.. ఉప్పుని తగ్గించేందుకు మరో బెస్ట్ పదార్థం గోధుమపిండి. గోధుమపిండిలో కొద్దిగా నీరు వేసి ఉండల్లా వేసి వంటల్లో వేయండి.. కాసేపటి తర్వాత వాటిని తీసేయండి. దీని వల్ల మీ కూరల్లో ఉప్పు తగ్గిపోతుంది. అయితే, గోధుమపిండి ముద్దలు వేశాక కూరల్ని వేడి చేయొద్దు. కూరల్లో ఉప్పు ఎక్కువైనప్పుడు బాధపడాల్సిన అవసరం లేదు. ఓ బంగాళాదుపంని ఉడికించి పొట్టు తీసి కూరలో వేయండి. ఉన్న ఉప్పుని బంగాళాదుంప పీల్చుకుం టుంది. కాబట్టి వంటలో ఉప్పు నార్మల్ అవుతుంది.

# అరటిపండుతో ఇలా చేస్తే డార్క్ సర్కిల్స్ దూరం..

చాలా మందికి కళ్ళతోనే పెరుగుతుంది. కళ్ళు ఎంత ఆకర్షణీయంగా ముఖం అంత కళగా కనిపిస్తుంది. కానీ, కొంతమందికి కంటి చుట్టూ వలయాలు ఏర్పడి చూడ్డానికి ఇబ్బందిగా ఉంటుంది.

సమస్య ఎందుకొస్తుంది.. నిద్రసరిగ్గా పోకపో వడం, పోషకాహార లోపం కారణంగా కంటి చుట్టూ నల్లని వలయాలు ఏర్పడతాయి. వీటిని పోగొట్టేందుకు కొన్ని టిప్స్ హెల్ప్ చేస్తాయి. అందులో అరటిపండు తొక్క కూడా బాగా హెల్ప్ చేస్తుంది. వీటిని సరిగ్గా వాడడం వల్ల కంటి చుట్టూ బ్లాక్ సర్కిల్స్ దూరమవుతాయి. అరటిపండు తొక్క..అరటిపండు తొక్కలో పొటాషియం, యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి. దీనిని వాడడం వల్ల కంటి చుట్టూ నల్లని వలయాలు దూరమై చర్మాన్ని మెరుగ్గా చేస్తాయి. వీటితో పాటు అరటిపండు తొక్కలో విటమిన్ ఎ, బి, సి, ఇ మరియు జింక్‌లు ఉంటాయి. ఇవి మీ చర్మాన్ని చక్కగా ఉంచుతాయి. అరటిపండు తొక్కలో కొల్లాజెన్ పెంచి రక్తప్రసరణ మెరగ్గా చేసే గుణాలు





ఉన్నాయి.

ఏం చేయాలంటే.. నల్లని వలయాలని తొలగించేందుకు ముందుగా అరటి పండు తొక్కను ఫ్రిజ్‌లో ఉంచండి. దాదాపు 15 నుంచి 20 నిమిషాల పాటు ఫ్రిజ్‌లోనే పెట్టాలి. తర్వాత కంటి చుట్టూ అప్లై చేయాలి. తొక్కలని ముక్కలుగా చేసి సుమారు 15 నిమిషాల పాటు కళ్ళ కిందే ఉంచండి. తర్వాత నీటితో ముఖాన్ని కడగాలి. దీనిని వారంలో 2, 3 సార్లు చేస్తే మంచి బెనిఫిట్స్ ఉంటాయి.






నిమ్మరసం, తేనె.. ముందుగా అరటిపండు తొక్కను కొద్దిగా పీల్ చేసి పేస్టులా చేయండి. ఇందులో 2 నుంచి 3 చుక్కల నిమ్మరసం, తేనె కలపాలి. తర్వాత తయారు చేసుకున్న పేస్టుని కళ్ళ కింద అప్లై చేయాలి. 8నుండి 10 నిమిషాలపాటు వదిలేయాలి. తర్వాత నీటితో ముఖాన్ని కడగాలి. దీని వల్ల నల్లని వలయాలు తగ్గుతాయి. ఇక అరటిపండు తొక్కని పేస్టులా చేసి అందులో అలోవెరా జెల్ వేసి బాగా కలపాలి. తర్వాత తయారు చేసిన పేస్టుని ముఖానికి ప్యాక్‌లా వేయాలి. ముఖ్యంగా కళ్ళ కింద వేయాలి. ఆరిన తర్వాత నీటితో కడుక్కోవాలి. దీంతో డార్క్ సర్కిల్స్ క్రమంగా తగ్గుతాయి.

# ఇలాంటి దోసకాయలు చేదుగా ఉంటాయ్..



దోస కాయలు తింటే బాడీ డీహైడ్రేట్ అవుతుంది. అందుకే, వీటిని ఎక్కువగా తీసుకుంటారు. చాలా మంది ఈ పండ్లలో కేలరీలు తక్కువ ఉంటాయి. వాటర్ కంటెంట్ ఎక్కువగా ఉంటుంది. వీటిని తీసుకోవడం వల్ల దాహం తీరుతుంది. కడుపు నిండుగా ఉంటుంది. కాబట్టి, వీటిని ఎక్కువ మంది తీసుకుంటారు. సలాడ్స్‌లా తీసుకోవడం, స్నాక్‌లా తీసుకోవడాన్ని ఇష్టంగా తీసుకుంటారు.

కొనేటప్పుడు.. దోసకాయలను కొనేటప్పుడే కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. అప్పుడు వాటిని చేదులేకుండా కొనుక్కోవచ్చు. వీటిని చిన్న చిట్కాల ద్వారానే గుర్తించొచ్చు.



పీల్‌ని చూసి.. దోసకాయల్ని కొనేటప్పుడు వాటి పై చర్మాన్ని జాగ్రత్తగా పరిశీలించండి. పై తొక్క ముదురు ఆకుపచ్చ రంగులో ఉంటుంది. దానిపై కొద్దిగా పసుపు రంగులో ఉంటాయి. మెత్తగా ఉండొద్దు.. అదే విధంగా దోసకాయలు మెత్తగా ఉండొద్దు. గింజలు ఎక్కువగా ఉండడం, బోలుగా ఉండే దోసకాయలు చేదుగా ఉంటాయి. అందుకే వాటిని మెత్తగా ఉండేవి కొనొద్దు. గట్టిగా ఉండాలి.



సైజ్. దోసకాయ సైజ్ గురించి కూడా ఆలోచించాలి. చిన్న దోసకాయలు తీసుకోవాలి. ఇవి పెద్దగా, మందంగా ఉండొద్దు. ఇలాంటివి రుచిగా ఉండవు. పైగా చేదుగా ఉంటాయి. ఇలా వద్దు.. కొన్ని దోసకాయలు వంగిపోయినట్లుగా ఉంటాయి. అదే విధంగా, పైన గీతలు ఉంటే వాటిని తీసుకోకపోవడమే మంచిది. ఇలాంటివి రుచిగా ఉండవు. చేదుగా ఉంటాయి. కాబట్టి, వీటిని హ్యాపీగా కొనుక్కోవచ్చు.





# ఆసనాలతో హైబీపి తగ్గుతుంది..

మనకి చాలా సమస్యలు ఉంటాయి. ఎప్పుడు కూడా ఏదో ఓ సమస్యతో బాధ పడుతుంటారు. వీటన్నింటికి మంచి లైఫ్ స్టైల్ పాటించడం, డాక్టర్ సూచించిన మందులు తీసుకోవడంతో పాటు యోగాతో చెక్ పెట్టొచ్చు. అవును, చాలా సమస్యలకి యోగాతో చెక్ పెట్టొచ్చు. అందులో హైబీపి ఒకటి. ముందుగా యోగా మ్యాట్‌పై ఉండి టేబుల్ పొజిషన్‌లో ఉండండి. నెమ్మదిగా తుంటిని పైకి ఎత్తి పీల్చుకోండి. ఈ సమయంలో మోచేయి, మోకాలు నిటారుగా ఉంచండి. శరీరాన్ని ఆకారాన్ని తిప్పినట్లుగా ఉంచండి.



ఇలా ఉండగలిగేంత సేపు ఉండి 15-30 సెకన్ల పాటు ఇలాగే ఉండి.

బాలాసనం.. ఇది చాలా ఈజీ.ముందుగా యోగా మ్యాట్‌పై మోకాళ్ళ మీద కూర్చోండి. మడమల మధ్య గ్యాప్ ఉండాలి. కాళ్ళ మధ్య ఖాళీ ఉండదు. మీ రెండు మోకాళ్ళని వేరుగా ఉంచండి. ఇప్పుడు దీర్ఘంగా గాలి పీల్చి, శరీరాన్ని మీ తొడల మధ్య ఉంచుతూ నెమ్మదిగా ఊపిరి పీల్చుకోండి. పశ్చిమోత్తనాసనం.. మందుగా యోగా మ్యాట్‌పై నేరుగా కాళ్ళని చాపి కూర్చోండి. మోకాళ్ళని కలిపి ఉంచండి. ఇప్పుడు మీ రెండు చేతులని తలపైకి లేపండి. వీపుని నిటారుగా ఉంచండి. చేతుల కండరాలని కూడా నిటారుగా ఉంచండి. రెండు చేతులని కలిపి నెమ్మదిగా ముందుకు వంగి శ్వాస పీల్చుకోండి. ఈ పొజిషన్‌లోనే చేతులు, పాదాల వరకూ ఉంచండి. మోకాళ్ళని వంచొద్దు తీసుకోవాల్సిన జాగ్రత్తలు.. మెగ్నీషియం ఎక్కువగా ఉండే ఫుడ్స్ తీసుకోవాలి. బచ్చలికూర, ఉల్లిపాయ, స్ప్రింగ్ ఆనియన్, బ్రకోలీ వంటి ఆకుకూరలు తీసుకోండి. ఒత్తిడిని తగ్గించుకోండి. మనసుకి నచ్చిన సంగీతాన్ని వినండి.





# ఇండస్ట్రీని షేక్ చేసిన చైనీస్ 'డీప్‌సీక్'..

## ఇండియాలోనూ సొంత ఏఐ మోడల్.. కేంద్ర మంత్రి కీలక ప్రకటన!

చైనాకు చెందిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ స్టార్టప్ డీప్‌సీక్.. ఏఐ ఇండస్ట్రీని షేక్ చేసిన సంగతి తెలిసిందే. యాపిల్ యాప్ స్టోర్, గూగుల్ ప్లే స్టోర్ డౌన్‌లోడ్స్‌లో నం.1 గా నిలిచింది. చాట్‌జీపీటీ కంటే తక్కువ వ్యయంతో ఆర్1 మోడల్ తీసుకురాగా.. ఇది మంచి పనితీరు కనబరుస్తున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే ఇండియాలోనూ ఏఐ మోడల్‌పై కేంద్ర మంత్రి కీలక ప్రకటన చేశారు.



చైనీస్ ఏఐ స్టార్టప్ డీప్‌సీక్ పేరు ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా మారుమోగుతోంది. డీప్‌సీక్ ఇటీవల ఆర్1 పేరిట ఏఐ మోడల్ తీసుకురాగా.. అమెరికా టెక్ ఇండస్ట్రీని షేక్ చేసేసింది. నిన్న కాక మొన్న అమెరికా టెక్ స్టాక్స్ కుదేలయ్యాయి. చిప్ మేకర్, ఏఐ ఆధారిత కంపెనీ ఎన్విడియా స్టాక్ ఏకంగా 17 శాతం పడిపోగా.. మార్కెట్ విలువ ఏకంగా రూ. 51 లక్షల కోట్లకుపైగా పతనమైంది. ఇండియాలోని ఏఐపై పనిచేసే పలు స్టాక్స్ కూడా 20 శాతం వరకు పడిపోయినవి ఉన్నాయి. అతి తక్కువ ఖర్చుతో రూపొందించిన డీప్‌సీక్ ఆర్1 మోడల్.. అమెరికా ఓపెన్‌ఏఐకి చెందిన చాట్‌జీపీటీతో సమానంగా ఫలితాలు ఇస్తోంది. దీంతోనే ప్రపంచ దృష్టిని ఆకర్షించింది.

ఒకప్పుడు ఆర్టిఫిషియల్ రంగంలో ఓపెన్‌ఏఐ చాట్‌జీపీటీ సంచలనం కాగా.. ఇప్పుడు డీప్‌సీక్ ఆర్1 మోడల్ సంచలనంగా మారింది. చాట్‌జీపీటీ తర్వాత గూగుల్, మెటా, మైక్రోసాఫ్ట్, అమెజాన్ వంటి పెద్ద పెద్ద కంపెనీలు ఏఐలోకి ఎంట్రీ ఇచ్చిన సంగతి తెలిసిందే. దీంతో ఇప్పటివరకు ఈ రంగంలో అమెరికానే ఆధిపత్యం చెలాయిస్తూ వస్తుండగా.. ఒక్కసారిగా వచ్చి సంచలనం సృష్టించింది చైనా డీప్‌సీక్. ఇతర ఏఐ మోడల్స్ సబ్‌స్క్రిప్షన్ ఛార్జీలు వసూలు చేస్తుండగా.. డీప్‌సీక్ దీనికి భిన్నంగా ఫ్రీగా అందిస్తుంది. ఈ క్రమంలోనే గూగుల్ ప్లే స్టోర్, యాపిల్ యాప్ స్టోర్‌లో డౌన్‌లోడ్స్‌లో సరికొత్త రికార్డులు సృష్టిస్తూ దూసుకెళ్తోంది.

అయితే.. ఏఐ రంగంలో అమెరికా, చైనా దూకుడు ప్రదర్శిస్తుండగా భారత్ నుంచి ఎప్పుడు సొంత ఏఐ మోడల్ వస్తుందన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఈ క్రమంలోనే కేంద్ర ఐటీ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ దీనిపై కీలక ప్రకటన చేశారు. ఏఐ విషయంలో.. అమెరికా, చైనా మధ్య ఆధిపత్య పోరు నడుస్తున్న తరుణంలో స్పందించిన ఆయన.. 'రానున్న కొద్ది నెలల్లో భారత్ సొంత జెనరేటివ్ ఏఐ మోడల్‌ను అభివృద్ధి చేసుకోబోతుందని' వెల్లడించారు. ఉత్కర్ష్ ఒడిశా కాంక్లేవ్‌లో ఆయన ఇలా ప్రకటన చేశారు. మన దేశ అవసరాల్ని దృష్టిలో పెట్టుకొని ఈ ఏఐ మోడల్‌ను తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు కేంద్ర మంత్రి.

పూర్తిగా ఇండియా ఏఐ కంప్యూటర్ సామర్థ్యంతోనే కొత్త ఏఐ మోడల్ రూపొందనుందని తెలిపారు. మన దేశ భాషా, సాంస్కృతిక వైవిధ్యాన్ని దృష్టిలో పెట్టుకొని.. చాలా తక్కువ ఖర్చుతోనే భారత్ ఏఐ మోడల్ రూపొందిస్తుందని అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. భారతదేశ అవసరాల కోసం అభివృద్ధి చేయనున్న ఈ లార్జ్ లాంగ్వేజ్ మోడల్ డెవలప్‌మెంట్ కోసం దాదాపు 19 వేల అవసరం పడతాయన్నారు. దీంట్లో 15 వేల లు హై ఎండ్‌వి అన్నారు. ఇప్పటివరకు ఆరుగురు డెవలపర్స్‌ను తాము గుర్తించామని.. రానున్న 8-10 నెలల్లోనే కొత్త ఏఐ మోడల్ రెడీ అయ్యే అవకాశం ఉందని తెలిపారు. అప్పుడు ఏఐ రంగంలో దూసుకెళ్తున్న అమెరికా, చైనా సరసన భారత్ నిలుస్తుందన్నారు.




# యూపీఐ కొత్త రూల్.. ఫిబ్రవరి 1 నుంచి ఈ పేమెంట్లు చేయలేరు.. డబ్బులు పంపినా..!

దేశంలో ఇప్పుడు యూపీఐ పేమెంట్లు .. డిజిటల్ పేమెంట్ సిస్టమ్‌ను పూర్తిగా మార్చేసిందన్న సంగతి తెలిసిందే. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా తీసుకొచ్చిన యూపీఐ.. ప్రజలకు చెల్లింపుల్ని సులభతరం, వేగవంతం చేయడంలో కీలక పాత్ర పోషించింది. యూపీఐ రూల్స్ తరచుగా మారుతుంటాయి. కొత్త కొత్త ఫీచర్స్ అందుబాటులోకి వస్తుంటాయి. ఇప్పుడు యూపీఐ పేమెంట్స్‌పై కీలక ప్రకటన చేసింది.

యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ అనేది ఇండియాకు చెందిన ఇన్‌స్టంట్ పేమెంట్ సిస్టమ్. దీనిని నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా 2016లో అభివృద్ధి చేసింది. దీని ద్వారా రెండు బ్యాంక్ అకౌంట్ల మధ్య.. ఒక వ్యక్తి నుంచి మరో వ్యక్తికి, ఒక వ్యక్తి నుంచి మర్చంట్‌కు ట్రాన్సాక్షన్స్ చేయొచ్చు. టీ తాగితే 10 రూపాయల నుంచి కూరగాయలు, ఇతర సామగ్రి కోసంబీ షాపింగ్ ఇలా వేలు, లక్షలు కూడా ఆన్‌లైన్‌లోనే యూపీఐ ద్వారా చేయొచ్చు. అయితే పేమెంట్స్ చేసే వారికి ట్రాన్సాక్షన్ ఐడీ గురించి తెలిసే ఉంటుంది. కొన్ని చోట్ల పేమెంట్ చేసిన సమయంలో ఐడీ చెప్పమని అడుగుతుంటారు. ప్రతి ట్రాన్సాక్షన్‌కు ఈ ఐడీ ఆటోమేటిక్‌గా తయారవుతుంటుంది. ఏ రెండు ఐడీలు సేమ్ ఉండవు.

సాధారణంగా ఈ యూపీఐ ట్రాన్సాక్షన్ ఐడీలు అల్ఫాన్యూమరిక్ అంటే.. అంకెలు, అక్షరాలు మాత్రమే ఉండేలా జనరేట్ అవుతాయి. కొన్ని సందర్భాల్లోనే స్పెషల్ క్యారెక్టర్లు కూడా కలగలిపి ఉన్న ఐడీలు జనరేట్ అవుతుంటాయి. అయితే ఇప్పుడు ఇలాంటి యూపీఐ ట్రాన్సాక్షన్ ఐడీలకు సంబంధించి.. కొత్త రూల్ తీసుకొచ్చింది. ఒక సర్క్యులర్ జారీ చేసింది. ఇకపై ట్రాన్సాక్షన్ ఐడీలో స్పెషల్ క్యారెక్టర్స్ ఉంటే ఆ యూపీఐ ట్రాన్సాక్షన్ ఐడీలను యూపీఐ సెంట్రల్ సిస్టమ్ అనుమతించదని స్పష్టం చేసింది ఎన్‌పీసీఐ. 2025, ఫిబ్రవరి 1 నుంచి ఇది అమల్లోకి వస్తుందని వివరించింది.

**యూపీఐ ట్రాన్సాక్షన్ ఐడీలను యూపీఐ సెంట్రల్ సిస్టమ్ అనుమతించదని స్పష్టం చేసింది ఎన్‌పీసీఐ. 2025, ఫిబ్రవరి 1 నుంచి ఇది అమల్లోకి వస్తుందని వివరించింది.**

ఈ విషయం దృష్టిలో పెట్టుకోవాలని తాజాగా.. యూపీఐ వ్యవస్థలో భాగస్వామ్యం అయిన అన్ని డిజిటల్ పేమెంట్స్ అండ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ కంపెనీలకు తెలిపింది. ఇకపై కేవలం అల్ఫాన్యూమరిక్ ట్రాన్సాక్షన్ ఐడీలను మాత్రమే తాము అనుమతిస్తామని.. అదే సమయంలో స్పెషల్ క్యారెక్టర్స్ కలిగి ఉంటే ఆ ట్రాన్సాక్షన్స్ డిక్లైన్ (తిరస్కరణ) అవుతాయని వెల్లడించింది. యూపీఐ పేమెంట్స్ చేసేందుకు ప్రస్తుతం ఎక్కువగా ఫోన్‌పే, గూగుల్ పే, పేటీఎం వాడుతున్నప్పటికీ.. ఇంకా చాలానే యాప్స్ ఉంటాయి. క్రెడ్, ఫ్రీఛార్జ్, నవీ, వన్‌కార్డ్, బజాజ్ ఫిన్‌సర్వ్, ధని, బిగ్‌క్యాష్ వీటితో పాటుగా పలు బ్యాంకులు ప్రత్యేకంగా పేమెంట్ యాప్స్ తీసుకొచ్చాయి. వీటన్నింటిలోనూ ఇదే రూల్ వర్తిస్తుంది. ఇదే సమయంలో కొద్ది మంది మినహా దాదాపు అందరు భాగస్వాములు కొత్త నిబంధనలకు అనుగుణంగా మార్పులు చేసినట్లు పేర్కొంది. ఈ మార్పుతో యూపీఐ యూజర్లకు భద్రత పెరుగుతుందని.. వ్యవస్థ మరింత మెరుగ్గా తయారవుతుందని తెలిపింది. యూపీఐ ట్రాన్సాక్షన్స్ విలువ ప్రతి నెలా పెరుగుతూ పోతున్న సంగతి తెలిసిందే. గతేడాది డిసెంబర్ నెలలో యూపీఐ ట్రాన్సాక్షన్స్ సంఖ్య ఏకంగా 16.73 బిలియన్లకు చేరుకుంది. దానికి ముందటి నెల కంటే ఇది 8 శాతం ఎక్కువ. విలువ పరంగా రూ. 23.25 లక్షల కోట్లకుపైనే ఉంటుంది.

# నెలకు రూ. 10 వేల పొదుపుతోనే సాధ్యం..

మ్యూచువల్ ఫండ్స్‌లో అప్పుడప్పుడు అద్భుతాలు జరుగుతుంటాయి. ఇక్కడ కాంపౌండింగ్ ఎఫెక్ట్‌తో దీర్ఘకాలంలో మంచి రిటర్న్స్ సాధించొచ్చని నిపుణులు చెబుతుంటారు. ఇంకొన్ని సార్లు మాత్రం ఊహించని రీతిలో భారీగా సంపాదించొచ్చు. ఇప్పుడు ఒక స్కీమ్ అదే విధంగా మ్యాజిక్ చేసింది. రూ. 10 వేల సిప్‌ను కొన్నేళ్లలోనే ఏకంగా కోట్లుగా మలిచింది. దీని గురించి తెలుసుకుందాం.

దిగ్గజ మ్యూచువల్ ఫండ్ కంపెనీల్లో ఒకటైన కెనరా రాబెకో ఈక్విటీ హైబ్రిడ్ ఫండ్ స్కీమ్ 32 సంవత్సరాలు పూర్తి చేసుకుంది. ఇది ఓపెన్ ఎండెడ్ హైబ్రిడ్ స్కీమ్ అని చెప్పొచ్చు. ఇది ఎక్కువగా ఈక్విటీ అండ్ ఈక్విటీ రిలేటెడ్ ఇన్‌స్ట్రుమెంట్స్‌లో ఇన్వెస్ట్ చేస్తుంది. ఈక్విటీ, డెట్ ఇన్వెస్ట్‌మెంట్లను బ్యాలెన్స్ చేసుకుంటూ పెట్టుబడులు పెడితే.. దీర్ఘకాలంలో మంచి రిటర్న్స్ అందుకునే విధంగా ఈ ఫండ్ తీసుకొచ్చింది. ఈ కారణంతోనే ఇన్వెస్టర్లకు కచ్చితత్వంతో కూడిన లాభాలు అందించడమే లక్ష్యంగా, ఈక్విటీ, డెట్ ఇలా వైవిధ్యతతో పెట్టుబడులు పెట్టే అవకాశం ఉందని.. తద్వారా రిస్క్ తక్కువగా ఉంటుందని తాజాగా ఫండ్.. ప్రెస్ రిలీజ్‌లో వివరాల్ని వెల్లడించింది.

కెనరా రాబెకో ఈక్విటీ హైబ్రిడ్ ఫండ్ అనేది అగ్రెసివ్ హైబ్రిడ్ ఫండ్. ఈక్విటీల్లో పెట్టుబడుల ద్వారా లాంగ్ రన్‌లో మంచి రాబడి అందించేందుకు ఉద్దేశించింది. 1993, ఫిబ్రవరి 1న ఈ స్కీమ్ లాంఛ్ అయింది. ఇక్కడ పథకానికి కొలమానంగా ఉంది. ఈ ఫండ్ అసెట్స్ అండర్ మేనేజ్‌మెంట్ అంటే నికర ఆస్తుల విలువ 2024, డిసెంబర్ 31 వరకు చూస్తే రూ. 10,747.36 కోట్లుగా ఉంది. ఇక రిటర్న్స్ విషయానికి వస్తే ఈ ఫండ్ గత ఏడాది, మూడేళ్లు, ఐదేళ్ల వ్యవధిలో చూసినట్లయితే సగటున వరుసగా 15.23 శాతం, 11.91 శాతం, 15.53 శాతం చొప్పున ప్రతిఫలం వచ్చింది. ఇదే సమయంలో ఇక్కడ బెంచ్‌మార్క్ క్రిసిల్ హైబ్రిడ్ 35o65- అగ్రెసివ్ ఇండెక్స్ రిటర్న్స్ వరుసగా 12.69, 11.85, 14.59 శాతంగా ఉంది.

స్కీమ్ లాంఛింగ్ నుంచి చూస్తే ఈ కెనరా రాబెకో ఫండ్ సగటున 11.74 శాతం మేర రిటర్న్స్ అందించింది. అంటే పథకం ప్రారంభించిన సమయంలో ఇందులో ఎవరైనా ఇన్వెస్టర్ రూ .10 వేలు ఇన్వెస్ట్ చేసినట్లయితే ఇప్పుడు అది రూ. 3.46 లక్షలకు చేరేది. అదే సమయంలో ప్రారంభం నుంచి ప్రతి నెలా రూ. 10 వేల చొప్పున సిప్ విధానంలో పెట్టుబడి పెట్టినట్లయితే మొత్తం పెట్టుబడి 2024, డిసెంబర్ 31 వరకు రూ. 38.30 లక్షలు కాగా.. ఇది




13.90 శాతం సగటు రాబడి కింద ఏకంగా రూ. 5.80 కోట్లకు చేరేది.

అంటే 10 వేల చొప్పున సిప్ చేస్తే.. కోట్లల్లో రాబడి వచ్చిందన్నమాట. 1993లో ప్రారంభిస్తే అంటే 32 ఏళ్లలో ఇలా జరిగింది. మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడులతో దీర్ఘకాలంలో మంచి రిటర్న్స్ వస్తాయనడానికి ఇదే సాక్ష్యం.

ఓపిక ఉంటేనే మంచి ఫలితాలు అందుకోవచ్చు. ఈ స్కీమ్ ఈక్విటీ పోర్షన్ మేనేజర్లుగా శ్రీదత్తా భండ్వాల్దర్, ఎన్నెట్టే ఫెర్నాండెస్ ఉండగా.. డెట్ పోర్షన్‌కు సంబంధించి అవ్నిశ్ జైన్ ఉన్నారు.

# ఖురాన్‌ను తగులబెట్టిన వ్యక్తి దారుణ హత్య.. ఎక్కడంటే?

క్రిస్టియన్ ఇరాకీ అయిన సాల్వన్ మోమికా.. 2023లో పదేపదే ఖురాన్‌ను తగులబెట్టి ముస్లిం దేశాల్లో తీవ్ర ఆందోళనకు కారణం అయ్యాడు. సమాజంలో మత విద్వేషాలను రెచ్చగొట్టాడనే కేసులో ఈరోజు న్యాయస్థానం తీర్పు కూడా వెలువరించాల్సి ఉంది. కానీ తీర్పు ఇవ్వడానికి కొన్ని గంటల ముందే గుర్తు తెలియని వ్యక్తులు ఆయన ఇంటి వద్దకు వెళ్లి మరీ దారుణ హత్యకు పాల్పడ్డారు. ఈ విషయాన్ని నేరుగా స్వీడన్ పోలీసులే నిర్ధారించారు. ఆ పూర్తి వివరాలు మీకోసం.

2023లో ఖురాన్‌ను పదే పదే తగులబెట్టి ప్రపంచ ఆగ్రహానికి కారణం అయిన ఇరాకీ క్రిస్టియన్ సాల్వన్ మోమికాను గుర్తు తెలియని వ్యక్తులు బుధవారం రోజు హత్య చేశారు. నేరుగా ఆయన ఇంటి వద్దకే వెళ్లి పలువురు ఆగంతకులు కాల్పులకు తెగబడ్డారు. అయితే సమాజంలో మత విద్వేషాలను రెచ్చగొట్టాడనే కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న సాల్వన్ కేసులో.. గురువారం రోజు న్యాయస్థానం తీర్పు వెలువరించాల్సి ఉంది. కానీ ఆలోపే ఇతడు చనిపోవడంతో.. స్టాక్ హోమ్ కోర్టు తీర్పును వాయిదా వేసింది. ఆ పూర్తి వివరాలు మీకోసం.

ఇరాకీ క్రిస్టియన్ అయిన సాల్వన్ మోమికా.. స్వీడన్‌లోని సోదర్టల్జీ ప్రాంతంలో నివాసం ఉంటున్నారు. అయితే 2023లో



అతడు పదే పదే ఖురాన్‌ను తగులబెట్టారు. తీవ్రంగా అగౌరవ పరిచారు. వాటిని వీడియోలుగా తీస్తూ.. సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఖురాన్‌ను తగులబెడుతూ, అపవిత్రం చేస్తూ ఉన్న ఈ వీడియోలు ప్రపంచ వ్యాప్తంగా వైరల్ అయ్యాయి. ఈక్రమంలోనే ముస్లిం దేశాలన్నీ పెద్ద ఎత్తున ఆగ్రహం వ్యక్తం చేశాయి. సాల్వన్ మోమికా చేసిన పని వల్ల అనేక దేశాల్లో అల్లర్లు, అశాంతి చెలరేగగా... ఈయనపై తీవ్ర వ్యతిరేకత వచ్చింది. ముఖ్యంగా సాల్వన్ మోమికా సమాజంలో మత విద్వేషాలను రెచ్చగొట్టారంటూ పలువురు కోర్టును ఆశ్రయించగా.. స్టార్ హోమ్ కోర్టు విచారణ చేపట్టింది. రెండేళ్లుగా విచారణ సాగుతుండగా.. నేడు సాల్వన్ కేసులో తీర్పు వెలవడాల్సి ఉంది. ఇంతలోనే మోమికా హత్యకు గురికావడంతో.. తీర్పును ఫిబ్రవరి 3వ తేదీకి వాయిదా వేసింది న్యాయస్థానం.

అయితే తీర్పుకు కొన్ని గంటల ముందే సోదర్టల్జీ నగరంలో కాల్పులు జరుగుతున్నాయని స్వీడన్ పోలీసులకు సమాచారం అందడంతో.. హుటాహుటిన రంగంలోకి దిగారు. అయితే మోమికా నివాసం ఉండే ఇంటి లోపల ఈ కాల్పులు చోటు చేసుకోగా.. పోలీసులు వెళ్లే సరికే ఆయన చనిపోయి రక్తపు మడుగులో పడి ఉన్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు సాల్వన్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఆపై విషయాన్ని అందరికీ తెలియజేశారు.

# అమెరికా విమాన ప్రమాదం... అంతా 30 సెకన్లలోనే..

అగ్రరాజ్యం అమెరికాలో బుధవారం రాత్రి ఘోర ప్రమాదం చోటుచేసుకుంది..ఆ దేశ రాజధాని వాషింగ్టన్ డీసీలో అధ్యక్ష భవనానికి 5 కి.మీ. దూరంలో ఈ ప్రమాదం జరిగింది. ప్రయాణికులతో వస్తున్న ఓ విమానం, ఆర్మీ హెలికాప్టర్ ఒక దానినొకటి ఢీకొన్నాయి. ఆ తర్వాత వెంటనే పెద్ద ఎత్తున మంటలు చెలరేగి.. సమీపంలో ఉన్న నదిలో కూలిపోయాయి. ఇందుకు సంబంధించి ఇంకా రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతుంది.. దీనిపై స్పందించిన ట్రంప్.. ఎదురుగా వెళ్తున్న హెలికాప్టర్ కిందకో, పైకో ఎందుకు వెళ్లలేదంటూ ప్రశ్నించారు

అమెరికా రాజధాని వాషింగ్టన్ డీసీ సమీపంలో ప్రయాణికుల విమానం, హెలికాప్టర్ ఒకదానొకటి ఢీకొట్టి నదిలో కూలిపోయి. ఈ ఘటనలో ఇప్పటి వరకు 18 మంది మృతదేహాలను వెలికితీశారు. ఇంకా, సహాయక చర్యలు కొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు. ప్రమాదానికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. హెలికాప్టర్, ప్రయాణికుల విమానం ఢీకొట్టిన తర్వాత భారీ శబ్దంతో మంటలు చెలరేగడం వీడియోలో కనిపిస్తోంది. ఈ ప్రమాద కారణాలపై స్పష్టత రావాల్సి ఉంది. అయితే, కేవలం 30 సెకన్లలోనే ఘోరం జరిగిపోయినట్లు అధికారులు భావిస్తున్నారు.

కన్సాస్ నుంచి ప్రయాణికులతో వస్తోన్న పీఎస్ఏ విమానం ల్యాండింగ్‌కు కొన్ని నిమిషాల ముందు పైలట్‌ను రోనాల్డ్ రీగన్ విమానాశ్రయంలోని ఎయిర్ ట్రాఫిక్ సిబ్బంది సంప్రదించారు. కొత్తగా నిర్మించిన రన్‌వే 33పై ల్యాండ్ చేయగలరా? అని అడిగారు. అందుకు పైలట్లు సమ్మతి తెలపడంతో కొత్త రన్‌వేపై విమానం ల్యాండింగ్‌కు ఏటీసీ క్లియరెన్స్ ఇచ్చింది.

సరిగ్గా అదే సమయంలో స్కిరోస్కీ హెచ్-60 ఆర్మీ హెలికాప్టర్ ఆ మార్గంలోకి వచ్చింది. దీంతో అప్రమత్తమైన ఏటీసీ అధికారి.. హెలికాప్టర్ పైలట్‌కు సమాచారం ఇచ్చారు. 'మీ ముందు ఓ విమానం వస్తోంది కన్పిస్తుందా?' అని అడిగి.. కొన్ని క్షణాల్లోనే మరో రేడియో సందేశం పంపించారు. ఆ తర్వాత కేవలం 30 సెకన్లలోపే దుర్ఘటన జరిగిపోయింది. ఆ రెండూ ఢీకొన్నట్లు భారీ శబ్దం వినిపించింది. రన్‌వేకు 2400 అడుగుల దూరంలో విమానం నుంచి రేడియో ట్రాన్స్‌పాండర్ డేటా నిలిచిపోయింది. విమానం సరిగ్గా నది మధ్యలో ఉన్నప్పుడే సిగ్నల్స్ ఆగిపోయినట్టు గుర్తించారు. రెండూ ఢీకొట్టిన తర్వాత విమానం రెండు ముక్కలైపోగా... హెలికాప్టర్ కూడా తలకిందులుగా కూలింది.



మరోవైపు, విమాన ప్రమాదంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా స్పందించారు.

అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్న ఆయన... సహాయక చర్యలు వేగవంతం చేయాలని సూచించారు. విమానానికి ఎదురుగా వెళ్తోన్న విమానం కిందకు లేదా పైకి ఎందుకు వెళ్లలేదని ఆయన ఏటీసీని ప్రశ్నించారు. ప్రమాదం చోటుచేసుకున్న గగనతలం ప్రపంచంలోనే అత్యంత భద్రత, నిరంతరం పర్యవేక్షణ ఉండే అమెరికా అధ్యక్ష భవనం వైట్‌హౌస్, క్యాపిటల్‌కు దక్షిణాన కేవలం 5 కి.మీ. దూరంలోనే ఈ ప్రమాదం జరగడం గమనార్హం.

# అమ్మాయిలను ఆకర్షించేందుకు డ్రగ్స్ తీసుకున్నాను..

మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ గురించి ప్రజలకు ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. 69 ఏళ్ల వయలోనూ ఆరోగ్యంగా ఉంటూ... అనేక అద్భుతమైన ఆలోచనలు చేస్తూ యువతీయువకులు ఆదర్శంగా నిలుస్తున్నారు. ఇంతటి మహోన్నతమైన వ్యక్తి గతంలో గంజాయి, డ్రగ్స్ తీసుకున్నట్లు చెప్పి షాక్ ఇచ్చారు. నమ్మడానికి కాస్త ఆలోచించేలా ఉన్నా.. నిజంగానే తాను అమ్మాయిలను ఆకర్షించేందుకు డ్రగ్స్ తీసుకున్నట్లు చెప్పుకొచ్చారు. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాల కోసం ప్రత్యేకంగా ఓ పుస్తకాన్నే తీసుకురాబోతున్నారు. ఆ పూర్తి వివరాలు మీకోసం.

మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ గురించి దేశవ్యాప్తంగా ఉన్న ప్రజలకు ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. 69 ఏళ్ల వయసులోనూ ఎంతో ఆరోగ్యంగా ఉండే ఆయన.. అద్భుతమైన ఆలోచనలు చేస్తూ ఎంతో మంది యువతీయువకులకు ఆదర్శంగా నిలుస్తున్నారు. తన సక్సెస్ సీక్రెట్ మంత్రాలను చెబుతూ.. అప్పుడప్పుడూ కుర్రకారులో ఉత్సాహం నింపే ఈయన తాజాగా అదరిరికీ షాక్ ఇచ్చారు. ముఖ్యంగా తనకు డ్రగ్స్, గంజాయి అలవాట్లు ఉన్నాయని వివరించారు. అలాగే అమ్మాయిలను ఆకర్షించేందుకు పలుమార్లు ఎల్ఎస్‌డీ అనే నిషేధిత డ్రగ్‌ను తీసుకున్నట్లు కూడా చెప్పుకొచ్చారు.

బిల్ గేట్స్.. తన జీవితానికి సంబంధించిన కథను పుస్తకంగా మలిచారు. "సోర్స్ కోడ్" పేరుతో రాబోతున్న ఈ పుస్తకంలో తనకు సంబంధించిన అనేక విషయాలను వెల్లడించారు. ముఖ్యంగా "సోర్స్ కోడ్"ను మొత్తంగా మూడు పుస్తకాలుగా తీసుకు వస్తుండగా.. మొదటిది "సోర్స్ కోడ్ - మై బిగినింగ్" పేరుతో రాబోతుంది. ఇందులో బిల్ గేట్స్ బాల్యం ఉండబోతున్నట్లు సమాచారం. అయితే చిన్నప్పుడు ఆటిజం సమస్యతో బాధ పడిన బిల్ గేట్స్ దాన్నుంచి ఎలా బయట పడ్డాడు, తనను బాగు చేయించడానికి తల్లిదండ్రులు ఎంతగా కష్ట పడ్డారో కూడా ఆయన అందులో వివరించారట.

ముఖ్యంగా స్కూలింగ్ సమయంలో బిల్




గేట్స్ చేసిన చిలిపి పనులు, ఆయన ఆహారపు అలవాట్లను కూడా తెలిపారు. ముఖ్యంగా టీనేజ్‌లో ఉండగా.. తాను అమ్మాయిలను ప్రేమలో పడేయడానికి డ్రగ్స్ కూడా తీసుకున్నట్లు ఈ పుస్తకంలోనే తెలిపారని.. పీపుల్స్ మేగజైన్ వెల్లడించింది. నిషేధిత ఎల్ఎస్‌డీ డ్రగ్‌ను పలుమార్లు రుచి చూసినట్లు కూడా బిల్ గేట్స్ వివరించారు. గంజాయి కూడా వాడినట్లు చెప్పుకొచ్చాడు. కానీ వీటి వల్ల ఏ ఒక్క అమ్మాయి కూడా తనకు దగ్గర కాలేదని.. స్పష్టం చేశారు.

అలాగే తాను మొదటి సారి మద్యం తాగిన క్షణాల గురించి సోర్స్ కోడ్ పుస్తకంలో చెప్పుకొచ్చారు. తన స్నేహితుడు పాల్ తాగమని బలవంతం చేయడంతో తొలిసారి విస్కీ తాగానని.. కానీ అది ఎక్కువై అనారోగ్యానికి గురైనట్లు కూడా వెల్లడించారు. ఇక అప్పటి నుంచి తనకు విస్కీ అంటే నచ్చదని.. ఇప్పటికీ దాని వాసన కూడా చూడలేకపోతున్నానని పేర్కొన్నాడు. ఇవి మాత్రమే కాకుండా చిన్ననాటి స్నేహితుడు ఓ రోడ్డు ప్రమాదంలో చనిపోవడం. తనను ఎంతగానో కలిసి వేసిందని అందులో వివరించారు. తన యవ్వనం వరకు మాత్రమే రాసిన ఈ పుస్తకం ఫిబ్రవరి 4వ తేదీన విడుదల కాబోతుండగా.. ముమ్ముందు రాబోతున్న పుస్తకాల్లో మిగతా విషయాలు చెప్పబోతున్నారు. అందులో ఉద్యోగ జీవితం, మైక్రోసాఫ్ట్ లో ప్రయాణం, మెలిందా గేట్స్ తో వివాహం, దాతృత్వ కార్యక్రమాలు ఉండబోతున్నాయి.

# అన్నయ్య కోసం వెనక్కి తగ్గుతాడా?



## బుచ్చిబాబుకి మెగా ఫ్యాన్స్ థాంక్స్

రామ్ చరణ్ నటించిన 'గేమ్ ఛేంజర్'పై మెగా ఫ్యాన్స్ ఎన్నో ఆశలుపెట్టుకున్నారు. అయితే ఈ సినిమాకి విమర్శకుల ప్రశంసలు దక్కినా.. నెగిటివిటీని మూటకట్టుకుంది. కావాలని కొంతమంది నెగిటివ్ ప్రచారం చేయగా.. కంటెంట్ పరంగానూ విమర్శలకు తావిచ్చేలా ఉండటంతో 'గేమ్ ఛేంజర్' సినిమా బాక్సాఫీస్ వద్ద నిరాశ పరిచింది. అయితే ఇప్పుడు మెగా ఫ్యాన్స్ ఆశలన్నీ రామ్ చరణ్ తదుపరి చిత్రంపైనే ఉన్నాయి. గేమ్ ఛేంజర్ తరువాత రామ్ చరణ్.. బుచ్చిబాబు దర్శకత్వంలో పనిచేస్తుండగా.. ఈ సినిమాకి సంబంధించి లేటెస్ట్ అప్డేట్ ఏంటంటే..

'ఆర్‌ఆర్‌ఆర్' సినిమాతో గ్లోబల్ స్టార్ ఇమేజ్‌ను సొంతం చేసుకున్న రామ్ చరణ్ ఇటీవల 'గేమ్ ఛేంజర్' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. శంకర్ దర్శకత్వంలో దిల్ రాజు భారీ బడ్జెట్‌తో నిర్మించిన గేమ్ ఛేంజర్ సినిమా 2025 సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చి తీవ్రంగా నిరాశ పరిచింది. చరణ్ డ్యూయెల్ రోల్‌లో నటించిన ఆ సినిమా నిర్మాతకు భారీ నష్టాలు మిగిల్చిందనే వార్తలు వస్తున్నాయి. అయితే అప్పన్న పాత్రలో చరణ్ నటన బాగుందని విమర్శకుల ప్రశంసలు దక్కించుకుంది. సినిమా ఫ్లాప్ అయినా రామ్ చరణ్ ట్రోల్స్‌కి మాత్రం గురి కాకపోవడం ఊరట కలిగించే విషయం. ప్రస్తుతం అందరి దృష్టి బుచ్చిబాబు దర్శకత్వంలో రూపొందుతున్న ఆర్‌సీ16 సినిమాపై ఉంది.


మొదటి సినిమా 'ఉప్పెన'తో బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సొంతం చేసుకున్న దర్శకుడు బుచ్చిబాబు రెండో సినిమాకే రామ్ చరణ్‌ని డైరెక్ట్ చేసే అవకాశం దక్కించుకున్నారు. సుకుమార్ శిష్యుడైన బుచ్చిబాబు గురువుకి తగ్గ శిష్యుడని మొదటి సినిమాతో ప్రశంసలు దక్కించుకున్నారు. అందుకే రామ్ చరణ్ వంటి స్టార్ ఆయనతో సినిమాను చేసేందుకు సిద్ధం అయ్యారు. రామ్ చరణ్, బుచ్చిబాబు కాంబోలో రూపొందుతున్న సినిమా గురించి, కథ గురించి ఎన్నో పుకార్లు షికార్లు చేశాయి. కానీ ఇప్పటి వరకు ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. పుకార్ల గురించి పట్టించుకోకుండా పూర్తిగా సినిమా మేకింగ్‌పైనే దర్శకుడు బుచ్చిబాబు దృష్టి పెట్టారు.

'గేమ్ ఛేంజర్' సినిమా ప్రమోషన్స్ కోసం గ్యాప్ తీసుకున్న రామ్ చరణ్ తిరిగి ఆర్‌సీ16 షూటింగ్‌లో జాయిన్ అయ్యారు. సినిమా కొత్త షెడ్యూల్‌ను దర్శకుడు మొదలు పెట్టారు. గేమ్ ఛేంజర్ ఫ్లాప్‌తో నిరాశలో ఉన్న మెగా ఫ్యాన్స్ కోసం ఈ ఏడాదిలోనే చరణ్ సినిమాను తీసుకు వస్తే బాగుంటుందని అంతా భావిస్తున్నారు. మెగా కాంపౌండ్‌లోనూ అదే అభిప్రాయం ఉంది. సినిమాను ఇదే ఏడాదిలో విడుదల చేయడం ద్వారా గేమ్ ఛేంజర్ డ్యామేజ్‌ని తగ్గించాలని భావిస్తున్నారు. అందుకే బుచ్చిబాబుకి ఈ ఏడాదిలోనే సినిమా విడుదల చేసే విధంగా షూటింగ్ ముగించాలని మెగా కాంపౌండ్ నుంచి రిక్వెస్ట్ వచ్చిందనే గుసగుసలు వినిపిస్తున్నాయి.

అందుకు తగ్గట్లుగానే సినిమాను స్పీడ్‌గా ముగించాలని బుచ్చిబాబు షూటింగ్ చేస్తున్నారు. ప్రీ ప్రొడక్షన్ వర్క్‌కి దాదాపు ఏడాది సమయం తీసుకున్న బుచ్చిబాబు సినిమా షూటింగ్‌ను ఏడాది లోపే ముగించే విధంగా స్పీడ్‌గా దూసుకు పోతున్నారు. ఆగస్టు వరకు సినిమా షూటింగ్ పూర్తి చేసి దసరా లేదా దీపావళి కానుకగా సినిమాను విడుదల చేయాలని భావిస్తున్నారు. ఇదే ఏడాదిలో సినిమాని విడుదల చేస్తే కచ్చితంగా మెగా ఫ్యాన్స్ బుచ్చిబాబుకు థాంక్స్ చెప్పడం ఖాయం అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది.

తాజాగా ప్రారంభం అయిన షెడ్యూల్‌లో రామ్ చరణ్ జాయిన్ అయ్యారు. ఈ షెడ్యూల్‌లో కీలక సన్నివేశాలు షూట్ చేయబోతున్నారు. ఏఆర్ రెహమాన్ సంగీతాన్ని అందిస్తున్న ఈ సినిమాలో జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఇక కన్నడ సూపర్ స్టార్ శివరాజ్ కుమార్ ఈ సినిమాలో కీలక పాత్రలో నటించనున్న విషయం తెల్సిందే. రంగస్థలం చిట్టిబాబు తరహాలో సినిమాలో చరణ్ లుక్ ఉంటుందనే పుకార్లు షికార్లు చేస్తున్నాయి.

మాస్ మహారాజా రవితేజ సోలోగా హిట్టు కొట్టి రెండేళ్లు దాటిపోయింది. 'ధమాకా' తర్వాత ఆయన్నుంచి వచ్చిన ఏ సినిమా కూడా బాక్సాఫీస్ దగ్గర ఆశించిన సక్సెస్ సాధించలేదు. 'వాల్తేరు వీరయ్య' హిట్టైంది కానీ, అది చిరంజీవి ఖాతాలోకి వెళ్ళిపోయింది. ఇక 'రావణాసుర', 'టైగర్ నాగేశ్వరరావు', 'ఈగల్', 'మిస్టర్ బచ్చన్' లాంటి బ్యాక్ టూ బ్యాక్ నాలుగు సినిమాలు డిజాస్టర్లుగా మారాయి. అందుకే ఈసారి 'మాస్ జాతర' మూవీతో తప్పకుండా హిట్టు కొట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది. అయితే ఇప్పుడు రవితేజ డేట్ మీద మెగాస్టార్ కన్నేసినట్లుగా టాక్ వినిపిస్తోంది. సితార ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ లో రవితేజ నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'మాస్ జాతర'. తనకు కలిసొచ్చిన పోలీసాఫీసర్ పాత్ర చేస్తున్నారు. ఈ సినిమాతో భోగవరపు భాను అనే కొత్త దర్శకుడు ఇండస్ట్రీకి పరిచయం అవుతున్నాడు. ఇప్పటికే రిలీజైన ఫస్ట్ లుక్ కు మంచి రెస్పాన్స్ వచ్చింది. రీసెంట్ గా రవితేజ బర్త్ డే స్పెషల్ గా వచ్చిన మాస్ ర్యాంపేజ్ గ్లింప్స్ కూడా మాస్ రాజా ఫ్యాన్స్ కి విపరీతంగా నచ్చేసింది. మే 9వ తేదీ కోసం అందరూ ఆతృతగా ఎదురుచూస్తున్నారు. ఎందుకంటే అదే రోజున సినిమా థియేటర్లలో విడుదల చేస్తామని మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. కానీ అదే డేట్ కి 'విశ్వంభర' సినిమాని తీసుకురావాలనే ప్రయత్నాలు జరుగుతున్నట్లుగా తెలుస్తోంది.



చిరంజీవి హీరోగా వశిష్ఠ డైరెక్షన్ లో తెరకెక్కుతున్న లేటెస్ట్ మూవీ 'విశ్వంభర'. యూవీ క్రియేషన్స్ భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. ముందుగా ఈ చిత్రాన్ని సంక్రాంతికి రిలీజ్ చేయాలని అనుకున్నారు. కానీ చివరి నిమిషంలో 'గేమ్ ఛేంజర్' కోసం వాయిదా వేసుకున్నారు. ఆ తర్వాత కొత్త విడుదల తేదీని ప్రకటించలేదు. సమ్మర్ సీజన్ లో మంచి డేట్స్ అన్నీ లాక్ అయిపోవడంతో, వీటి మధ్యలో మెగా మూవీని ఎప్పుడు ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తారని ఫ్యాన్స్ అంతా ఆతృతగా వేచి చూస్తున్నారు. తాజా సమాచారం ప్రకారం మే 9వ తారీఖున విడుదల చేయడానికే మెగాస్టార్ మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది.

మే 9వ తేదీకి టాలీవుడ్ లో మంచి హిస్టరీ ఉంది. 'ప్రేమించుకుందాం రా' 'మహానటి' 'మహర్షి' లాంటి సక్సెస్ ఫుల్ మూవీస్ ఆ డేట్ కే వచ్చాయి. పాతికేళ్ల క్రితం చిరు నటించిన 'జగదేక వీరుడు అతిలోక సుందరి' సినిమా కూడా అదే రోజున రిలీజై సంచలన విజయం సాధించింది. యాదృచ్ఛికంగా ఇప్పుడు 'విశ్వంభర' చిత్రాన్ని ఆ తేదీకే విడుదల చేస్తారని అంటున్నారు. ఇప్పటికే ఈ సోషియో ఫాంటసీ యాక్షన్ అడ్వెంచర్ మూవీ టాకీ పార్ట్ దాదాపుగా కంప్లీట్ అయిపోయింది. శివరాత్రికి విడుదల తేదీని అనౌన్స్ చేస్తారని వార్తలు వినిపిస్తున్నాయి. ఒకవేళ నిజంగానే చిరు మే 9కే రావాలని ఫిక్స్ అయితే, అన్నయ్య కోసం రవితేజ వెనక్కి తగ్గుతాడా? 'మాస్ జాతర'ను వాయిదా వేసుకుంటారా? లేదా ఇద్దరూ బాక్సాఫీర్ బరిలో దిగుతారా? అనేది ఆసక్తికరంగా మారింది.





## నా పరువు నిలబెట్టండి...

నాగ చైతన్య, సాయి పల్లవి జంటగా నటించిన 'తండేల్' సినిమా అంచనాలు పెంచుతూ ట్రైలర్ విడుదలైంది. తాజాగా వైజాగ్‌లో జరిగిన 'తండేల్' సినిమా ట్రైలర్ లాంచ్ కార్యక్రమంలో చిత్ర యూనిట్ సభ్యులు పాల్గొన్నారు. ఆ సందర్భంగా చైతూ మాట్లాడుతూ తాను వైజాగ్ అమ్మాయిని పెళ్లి చేసుకున్నాను, తన ఇంట్లో రూలింగ్ పార్టీ వైజాగ్ అంటూ కలెక్షన్ల గురించి ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. 'తండేల్' ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ను వైజాగ్‌లో భారీ ఎత్తున నిర్వహించారు. హీరో నాగ చైతన్య, నిర్మాత అల్లు అరవింద్, దర్శకుడు చందు మొండేటితో పాటు చిత్ర యూనిట్ సభ్యులు, సినీ ప్రముఖులు పలువురు పాల్గొన్నారు. నాగ చైతన్య మొదటి సారి మత్స్యకారుడిగా కనిపించబోతున్నారు. నిజ జీవిత సంఘటనల ఆధారంగా రూపొందిన ఈ సినిమాలో నాగ చైతన్యకు జోడీగా సాయిపల్లవి నటించడం ప్రధాన ఆకర్షణగా చెప్పుకోవచ్చు. సాయి పల్లవికి టాలీవుడ్‌లో ఉన్న ఫ్యాన్ ఫాలోయింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఈ సినిమాలో ఆమె నటనతో సినిమా స్థాయిని మరింతగా పెంచిందని చిత్ర యూనిట్ సభ్యులు చెబుతున్నారు. ఈ సినిమా ట్రైలర్ లాంచ్‌లో ఆమె పాల్గొనాల్సి ఉన్నా తీవ్రమైన జ్వరం కారణంగా ఆ డాక్టర్లు ప్రయాణాలు చేయవద్దని సూచించారట. అందుకే ఆమె రాలేక పోయిందని అల్లు అరవింద్ చెప్పుకొచ్చారు. ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో నాగ చైతన్య మాట్లాడుతూ సినిమా కోసం చాలా కష్టపడ్డామని చెప్పుకొచ్చారు. ప్రతి ఒక్కరికి నచ్చే విధంగా తండేల్ ఉంటుందని అన్నారు. రాజు పాత్ర ప్రతి ఒక్కరికి కనెక్ట్ అవుతుందని నమ్మకం వ్యక్తం చేశారు. వైజాగ్ అమ్మాయి శోభితని ప్రేమించి పెళ్లి చేసుకున్నాను. వైజాగ్ లో తన సినిమాకి వసూళ్లు ఎక్కువ రాకుంటే ఇంట్లో పరువు పోతుందని సరదాగా ఫ్యాన్స్‌ని ఉద్దేశించి అన్నారు. తన పరువు నిలపాలంటే వైజాగ్‌లో తండేల్ సినిమాకు అత్యధిక వసూళ్లు ఇవ్వాలంటూ ఫ్యాన్స్‌కి నాగ చైతన్య రిక్వెస్ట్ చేశారు. నాగ చైతన్య మాటలకు అంతా గట్టిగా నవ్వారు. అంతే కాకుండా చైతూ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇటీవల నాగ చైతన్య, శోభితల వివాహం వైభవంగా జరిగింది. పెళ్లి తర్వాత నాగ చైతన్య నుంచి రాబోతున్న మొదటి సినిమా కావడంతో 'తండేల్' చాలా స్పెషల్ మూవీగా అంతా భావిస్తున్నారు. ఫిబ్రవరి 7న రాబోతున్న ఈ సినిమా ఫలితం ఎలా ఉంటుందో చూడాలి.



## బాలీవుడ్ ఎంట్రీ ఇస్తున్న సైఫ్ అలీఖాన్ కొడుకు..

సోషల్ మీడియా వేదికగా ఆయన పోస్ట్ పెడుతూ.. ఇబ్రహీంని బాలీవుడ్‌కి పరిచయం చేయబోతున్నాను అంటూ ప్రకటించాడు. ఈ సందర్భంగా ఇన్‌స్టాలో ఒక పోస్ట్ పెట్టాడు.

12 ఏండ్ల క్రితం ఇబ్రహీం అలీఖాన్ తల్లి అమృత (సైఫ్ అలీఖాన్ మొదటి భార్య)ని మొదటి సారి నేను కలిశాను. తనను డింగి అని పిలవడం నాకు అలవాటు. అమృత మా నాన్నతో కలిసి ధర్మ ప్రొడక్షన్స్‌లో 'దునియా' అనే సినిమా చేసింది. ఈ సినిమా తర్వాత మేమిద్దరం మంచి ఫ్రెండ్స్ అయ్యాం. తనతో కలిసి చైనీస్ డిన్నర్ చేయడం.. జేమ్స్ బాండ్ సినిమా చూడడం.. ఇప్పటికి మర్చిపోలేను. మేము కలిసిన సెకండ్ టైంలోనే నన్ను స్వంత మనిషిలా చూసుకుంది. సైఫ్‌ని నేను మొదటిసారి ఆనంద్ మహింద్రా ఆఫీస్‌లో కలిశాను. ఆ తర్వాత ఈ ఫ్యామిలీతో మంచి రిలేషన్ ఏర్పడింది. సినిమా అనేది వీరి రక్తంలోనే ఉంది. త్వరలోనే మీ ముందుకు ఇబ్రహీం అలీఖాన్‌ని పరిచయం చేయబోతున్నాను. అప్పటివరకు వెయిట్ చేయండి అంటూ కరణ్ జోహార్ రాసుకోచ్చాడు. నటి శ్రీలీలతో కలిసి ఇబ్రహీం అలీఖాన్ రెస్టారెంట్‌లో నుంచి బయటికి వచ్చిన ఫొటోలు ఇటీవలే వైరల్ అయిన విషయం తెలిసిందే. తాజాగా ఇబ్రహీం డెబ్యూ మూవీలో హీరోయిన్‌గా శ్రీలీల నటించబోతున్నట్లు తెలుస్తుంది. కాగా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.


## మ్యాజిక్ వర్కవుట్ అవుతుందా..?



కుర్రకారులో ఈ పేరుకు ఉన్న క్రేజ్, పాపులారిటీ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. శేఖర్ కమ్ముల దర్శకత్వంలో తెరకెక్కిన 'ఫిదా' చిత్రంతో నాయికగా పరిచయమైన ఈ అందాల తార తొలిచిత్రంతోనే యువ ప్రేక్షకులను ఆకట్టుకుంది. భానుమతి ఒక్కటే పీస్, హైబ్రీడ్ పిల్ల అంటూ తొలిచిత్రంలో సందడి చేసిన సాయి పల్లవి.. మొదటి సినిమాతోనే వచ్చిన క్రేజ్‌ను ఎప్పుడూ క్యాష్ చేసుకోవాలనుకోలేదు. సినిమాల విషయంలో చాలా సెలెక్టివ్‌గా తన మనసుకు నచ్చిన కథలనే చేసుకుంటూ వెళుతుంది. అందుకే ఈ కథానాయికకు తెలుగు నాట కూడా ఇంత క్రేజ్, నానితో నటించిన ఏమ్‌సీఏ, ఇటీవల వచ్చిన 'అమరన్' చిత్ర విజయాల్లో సాయి పల్లవి మ్యాజిక్ వర్కవుట్ అయ్యిందనే చెప్పాలి. ముఖ్యంగా 'అమరన్' చిత్రానికి ఎటువంటి పబ్లిసిటి లేకపోయినా, కేవలం సాయి పల్లవి క్రేజ్‌తోనే ఆ చిత్రం తమిళంలో కంటే తెలుగులోనే ఎక్కువ వసూళ్లను సాధించింది. ఇక తాజాగా ఈ క్రేజీ నాయిక నటిస్తున్న చిత్రం 'తండేల్'. నాగచైతన్య నటిస్తున్న ఈ చిత్రానికి చందు మొండేటి దర్శకుడు. గీతా ఆర్ట్స్ పతాకంపై అల్లు అరవింద్ సమర్పణలో బన్నీవాస్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఫిబ్రవరి 7న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది.



## వైజాగ్ రోడ్లపై రావు రమేశ్, సందీప్ కిషన్..





ఇంప్రెసివ్‌గా మజాకా బ్యాచిలర్స్ ఆంథెమ్ సాంగ్ సందీప్ కిషన్ ప్రస్తుతం ధమాకా ఫేం త్రినాథరావు నక్కిన దర్శకత్వంలో మజాకా చిత్రంలో నటిస్తున్నాడు. ఈ చిత్రంలో రీతూ వర్మ హీరోయిన్‌గా నటిస్తుండగా.. రావు రమేశ్, మన్మథుడు ఫేం అన్షు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. తెలుగు, తమిళంలో మంచి ఫాలోయింగ్ ఉన్న యాక్టర్ సందీప్ కిషన్. ప్రస్తుతం ధమాకా ఫేం త్రినాథరావు నక్కిన దర్శకత్వంలో మజాకా చిత్రంలో నటిస్తున్నాడు. ఈ చిత్రంలో రీతూ వర్మ హీరోయిన్‌గా నటిస్తుండగా.. రావు రమేశ్, మన్మథుడు ఫేం అన్షు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటికే విడుదల చేసిన మజాకా టైటిల్, ఫస్ట్ లుక్‌లో సందీప్ కిషన్ పంచె కట్టులో కనిపిస్తూ సందడి చేస్తున్నాడు.

తాజాగా ఈ మూవీ నుంచి బ్యాచిలర్స్ ఆంథెమ్‌ను విడుదల చేశారు. వైజాగ్ ఆర్కే బీచ్ వెంబడి సందీప్ కిషన్, రావు రమేశ్ అండ్ గ్యాంగ్ పాడుకుంటున్న ఈ పాట యూత్‌ను ఆకట్టుకునే సాగుతూ ఇంప్రెస్ చేస్తోంది. సరస్వతి పుత్ర రామజోగయ్య శాస్త్రి రాసిన ఈ పాటను లియోన్ జేమ్స్ కంపోజిషన్‌లో ధనుంజయ్ సీపాన పాడాడు.

ఆర్కే బీచ్‌లో మందుకొడుతున్న ఇద్దరినీ స్టేషన్‌కు తీసుకొచ్చాం సార్.. హీరోహీరోయిన్లు స్టేషన్‌లో ఉన్న సీన్లతో మొదలైన టీజర్.. సినిమా ఫన్ ఎలిమెంట్స్‌తో సాగనున్నట్టు క్లారిటీ ఇచ్చేసింది. అక్కడ పోసుకున్నది బీరు కాదండి.. నా ఉసురు అని సందీప్ కిషన్ అంటుంటే.. నాకు తెలియక అడుగుతున్నాను బీర్ బెటరా..

విస్కీ బెటరా అని అడుగుతోంది రీతూవర్మ. దీనికి రకుల్ బెటరా.. రెజీనా బెటరా అంటే ఏం చెప్తానండీ రీతూ వర్మ డైలాగ్స్ సరికొత్తగా సాగుతున్నాయి.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,